ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ లో
మీకు నిజం రాసే ధైర్యం ఉందా?
అందుకు
వార్త సంధ్య మీ వేదిక!
రండి — ప్రజల గళంగా,
నిజం కోసం మాతో కలవండి.
ఇప్పుడే రిపోర్టర్ గా చేరండి
vaarthasandhya@gmail.com

RNI TGTEL/25/A5065

vaartha sandhya
# వార్త సంధ్య
తెలుగు దిన పత్రిక
నిజం నిర్భయంగా మీ ముందుకు



SEGGEM KIRAN KUMAR
EDITOR & MD
VAARTHA SANDHYA , CM NEWS TV

Published From : Rangareddy e - paper.vaarthasandhya.com సంపుటి : 01 సంచిక : 219 సోమవారం 27 - 07 - 2026 ఎడిటర్ : సెగ్గెం కిరణ్ కుమార్ పేజీలు : 08 వెల : 6/-

Published From : Rangareddy e - paper.vaarthasandhya.com VOLUME : 01 Issue : 219 Monday 27 -07 - 2026 Editor : Seggem Kiran Kumar Pages : 08 Price : 6/-

## ఇందిరమ్మ ఇళ్ల పేరుతో
# సైబర్ మోసాలు

- హైదరాబాద్ సీపీ సజ్జనర్‌హెచ్చరిక
- రూ.10 వేలు కడితే ఇందిరమ్మ ఇల్లు మీదే
- ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనర్ హెచ్చరిక
- డబ్బులు చెల్లిస్తే ఇల్లు ఇప్పిస్తామంటూ చెప్పేవాళ్ల మాటలు నమ్మొద్దు




**వార్త సంధ్య, హైదరాబాద్, జులై 26 :**
టెక్నాలజీ రోజురోజుకూ ఎంత వేగంగా అభివృద్ధి చెందుతుందో, అంతే వేగంగా సైబర్ నేరాలు కూడా పెరిగిపోతున్నాయి. ముఖ్యంగా ప్రభుత్వ పథకాల పేరిట ఆయా స్కీమ్‌ల లబ్ధిదారుల జాబితాల పేరు చెప్పి సైబర్ కేటుగాళ్లు అమాయక ప్రజలను బురిడీ కొట్టిస్తున్నారు. తాజాగా ఇందిరమ్మ ఇళ్ల పేరిట సైబర్ మోసాలకు పాల్పడుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హైదరాబాద్ సీపీ సజ్జనర్ హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా పలు కీలక సూచనలు చేశారు. ఇందిరమ్మ ఇళ్ల పేరుతో సైబర్ మోసాలు జరుగుతున్నాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హైదరాబాద్ సీపీ సజ్జనర్ సూచించారు. రూ.10,000 ఈఎండీ చెల్లింపుల పేరుతో నకిలీ కాల్స్, లింకుల - మిగతా 2 లో



### తెలంగాణ అభివృద్ధిలో గేమ్ చేంజర్ కాబోతున్న బుల్లెట్ ట్రైన్లు

- కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి
- దేశంలో ఏడు బుల్లెట్ ట్రైన్లలో మూడు తెలంగాణాకు రాబోతున్నాయి
- ట్రిపుల్ ఆర్‌కు సంబంధించి త్వరలోనే ప్రధాని మోదీ శుభవార్త

**వార్త సంధ్య, హైదరాబాద్, జులై 26 :**
దేశంలో ఏడు బుల్లెట్ ట్రైన్లలో మూడు తెలంగాణాకు రాబోతున్నాయని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి వెల్లడించారు. ఈ బుల్లెట్ ట్రైన్ల ద్వారా రూ.5 లక్షల కోట్లతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు. తెలంగాణ అభివృద్ధిలో ఈ మూడు - మిగతా 2 లో

## కదలని ఫైలు..
# వదలని భట్టి విక్రమార్కుడు..!




- ఆర్థిక శాఖలో ఏడాదిగా పెండింగ్‌లో రిటైర్డ్ అటవీ ఉద్యోగుల ఆర్థిక సాయం ఫైల్
- ఇప్పటికే 10 మంది మృతి.. 198 కుటుంబాల ఆశలు ఒక్క ఫైల్‌పైనే..
- రూ.45 కోట్ల వడ్డీతోనే పథకం అమలు.. ప్రభుత్వ ఖజానాపై అదనపు భారం లేదు

**హైదరాబాద్ డెస్క్, జూలై 26, వార్తసంధ్య:**
ఒక ఫైల్... ఒక సంతకం... ఒక ప్రభుత్వ నిర్ణయం...
ఈ మూడు కోసం దాదాపు 198 కుటుంబాలు ఏడాదికి పైగా ఎదురుచూస్తున్నాయి. జీవితం మొత్తం అడవుల అభివృద్ధికి, ప్రభుత్వ సంస్థ ఎదుగుదలకు అంకితం చేసిన ఉద్యోగులు... పదవీ విరమణ తర్వాత కనీస ఆర్థిక భరోసా కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడింది.


## కేంద్ర నూతన విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన ప్రహ్లాద్ జోషి



- విద్యార్థుల నిరసనల నేపథ్యంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా
- నూతన విద్యాశాఖ మంత్రిగా ప్రహ్లాద్ జోషికి అదనపు బాధ్యతలు
- విద్యార్థి సంఘాలతో కేంద్ర మంత్రుల చర్చలు సఫలం కావడంతో ఆందోళనల విరమణ
- తనపై నమ్మకం ఉంచిన ప్రధానికి కృతజ్ఞతలు తెలిపిన ప్రహ్లాద్ జోషి

**వార్త సంధ్య,ఢిల్లీ, జులై 26 :**
కేంద్ర విద్యాశాఖ నూతన మంత్రిగా సీనియర్ నేత ప్రహ్లాద్ జోషి ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. దేశవ్యాప్తంగా విద్యార్థుల ఆందోళనల నేపథ్యంలో ధర్మేంద్ర ప్రధాన్ శనివారం కేంద్ర విద్యాశాఖ మంత్రి పదవికి రాజీనామా చేయడం తెలిసిందే. ఈ క్రమంలో, కొత్త విద్యాశాఖ మంత్రిగా ప్రహ్లాద్ జోషికి అదనపు బాధ్యతలు అప్పగించారు. నీట్ పేపర్ లీక్ నేపథ్యంలో, 36 రోజులుగా ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద విద్యార్థుల నిరసనలతో ఉద్రిక్తతలు నెలకొన్నాయి. ఈ పరిస్థితుల దృష్ట్యా, తాను ప్రధాని నరేంద్ర మోదీకి రాజీనామా సమర్పించినట్లు ధర్మేంద్ర ప్రధాన్ 'ఎక్స్' వేదికగా నిన్న ప్రకటించారు. ఆయన రాజీనామా చేసిన కాసేపట్లోనే ప్రహ్లాద్ జోషికి ఈ కీలక శాఖను అప్పగించారు.నేడు బాధ్యతలు స్వీకరించిన అనంతరం ప్రహ్లాద్ జోషి - మిగతా 2 లో

## 'నౌల్' ప్రళయం
# చైనాలో రెడ్ అలర్ట్



- దక్షిణ చైనాను తాకిన నౌల్ టైఫూన్
- గ్వాంగ్‌డాంగ్ ప్రావిన్స్‌లో 7 లక్షల మందికి పైగా తరలింపు
- హాంకాంగ్‌లో వందల విమానాలు, రైలు సర్వీసులు రద్దు
- పలు ప్రావిన్సుల్లో వరదలపై చైనా అత్యవసర హెచ్చరిక
- ఈ ఏడాది చైనాను తాకిన అత్యంత శక్తివంతమైన టైఫూన్ గా నమోదు

**వార్త సంధ్య,ఢిల్లీ, జులై 26 :**
ఈ ఏడాది చైనాను తాకిన అత్యంత బలమైన టైఫూన్ 'నౌల్' దక్షిణ చైనాలో బీభత్సం సృష్టిస్తోంది. ఆదివారం తెల్లవారుజామున గ్వాంగ్‌డాంగ్ ప్రావిన్స్ తీరాన్ని తాకిన ఈ టైఫూన్ కారణంగా హాంకాంగ్‌తో సహా పలు ప్రాంతాలు అతలాకుతలమయ్యాయి. బలమైన గాలులు, భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు 7 లక్షల మందికి పైగా ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు.ఆదివారం ఉదయం 3:50 గంటల సమయంలో గ్వాంగ్‌డాంగ్‌లోని హుయిడాంగ్ కౌంటీ వద్ద నౌల్ తీరం దాటింది. ఆ సమయంలో గంటకు 110 కిలోమీటర్ల వేగంతో పెనుగాలులు వీచాయి. ముందు జాగ్రత్త చర్యగా ఒక్క గ్వాంగ్‌డాంగ్ - మిగతా 2 లో

## రక్షణ ఉత్పత్తులు, ఎగుమతుల్లో
# కొత్త శిఖరాలకు భారత్



- మన్ కీ బాత్‌లో ప్రధాని మోదీ
- రక్షణ ఎగుమతుల్లో భారత్ కొత్త శిఖరాలను చేరుకుంటోందన్న ప్రధాని మోదీ
- కార్గిల్ వార్‌లో దేశ సైనికులు వీరోచితంగా పోరాడారని కితాబు- మన్ కీ బాత్‌లో మోదీ ప్రసంగం

**వార్త సంధ్య,ఢిల్లీ, జులై 26 :**
భారత్ ఒక విశ్వసనీయమైన ప్రపంచ రక్షణ భాగస్వామిగా ఎదుగుతోందని నరేంద్ర మోదీ తెలిపారు. దేశం తన రక్షణ సామర్థ్యాలను బలోపేతం చేసుకుంటూనే ఉందన్నారు. అలాగే నేడు యావత్ దేశం 'కార్గిల్ విజయ్ దివస్' జరుపుకుంటున్న సందర్భంగా కార్గిల్ యుద్ధంలో శత్రువులతో వీరోచితంగా - మిగతా 2 లో


## చర్లపల్లి పీఎస్‌లో
# దివ్యాంగుడికి తీరని అవమానం




- ఫిర్యాదు కోసం వెళ్లినా కేసు నమోదు చేయని పోలీసులు..?

గంటల తరబడి నిరీక్షణ.. నాలుగు సార్లు ఫిర్యాదు రాయించినా ఫలితం శూన్యం

- "ఏ కేసు పెట్టాలో మీరే చెప్పండి"..? - పాత్రికేయుడికే ఎదురు ప్రశ్నించిన ఎస్ఐ
- "ఉమెన్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లండి" అంటూ పంపించిన సీఐ



## ఆసుపత్రి బెడ్‌పై వైఎస్ షర్మిల

- సర్జరీపై స్పష్టతనిచ్చిన ఏపీ కాంగ్రెస్ చీఫ్
- ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలకు శస్త్రచికిత్స
- పొత్తికడుపుకు ఆపరేషన్ జరిగిందని స్వయంగా వెల్లడి
- ప్రస్తుతం వేగంగా కోలుకుంటున్నానని 'ఎక్స్' వేదికగా పోస్ట్
- ఆందోళన చెందవద్దని పార్టీ కార్యకర్తలు, అభిమానులకు సూచన
- సర్జరీ కారణంగానే ఇటీవల రాజకీయ కార్యక్రమాలకు దూరం

**వార్త సంధ్య, అమరావతి, జులై 26 :**
ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (ఏపీసీసీ) అధ్యక్షురాలు వైఎస్ షర్మిల శస్త్రచికిత్స చేయించుకున్నారు. ఆసుపత్రి బెడ్‌పై చికిత్స పొందుతున్న ఆమె ఫొటో ఒకటి సోషల్ మీడియాలో వైరల్ కావడంతో ఆమె ఆరోగ్య పరిస్థితిపై పార్టీ శ్రేణుల్లో, ప్రజల్లో ఆందోళన వ్యక్తమైంది. ఈ ఊహాగానాలకు తెరదించుతూ, తన ఆరోగ్య పరిస్థితిపై షర్మిల స్వయంగా 'ఎక్స్' (ట్విట్టర్) - మిగతా 2 లో

## కూటమి పాలనకు రెండేళ్లు
# నేటి నుంచి టీడీపీ ఇంటింటి ప్రచారం

- నేతలతో చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్.
- రెండేళ్ల కూటమి పాలనపై రేపటి నుంచి 45 రోజుల పాటు డోర్ టు డోర్ ప్రచారం
- ప్రభుత్వ విజయాలను, హామీల అమలును ప్రజలకు వివరించాలని నేతలకు చంద్రబాబు ఆదేశం
- స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాలూ గెలవడమే లక్ష్యంగా పనిచేయాలని సూచన
- అనుచరులుగా కాదు, నాయకులుగా ఎదగాలని పార్టీ శ్రేణులకు పిలుపు
- గొడ్డలి పార్టీ విధ్వంసకర విధానాలను ప్రజల్లో ఎండగట్టాలని దిశానిర్దేశం



**వార్త సంధ్య, అమరావతి, జులై 26 :**
ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలనను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు తెలుగుదేశం పార్టీ భారీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. రేపటి నుంచి (సోమవారం) 45 రోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా 'డోర్ టు డోర్' కార్యక్రమాన్ని నిర్వహించనుంది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత చంద్రబాబు పార్టీ ముఖ్యనేతలు, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజాప్రతినిధులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ బృహత్ కార్యక్రమంలో అనుసరించాల్సిన వ్యూహాలపై ఆయన పార్టీ శ్రేణులకు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. మంత్రుల నుంచి బూత్ స్థాయి కన్వీనర్ల వరకు పార్టీ యంత్రాంగం మొత్తం ఈ అవుట్ రీచ్ కార్యక్రమంలో పాల్గొనాలని ఆయన ఆదేశించారు.ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, గత ఎన్నికల్లో ప్రజలు కూటమికి చారిత్రాత్మక విజయాన్ని కట్టబెట్టారని గుర్తుచేశారు. "94 శాతం స్ట్రైక్ రేట్, 57 శాతం ఓట్లతో మనం గెలిచాం. నాటి ప్రభుత్వ విధ్వంసం, ఘోర తప్పిదాల వల్లే 151 సీట్ల పార్టీ 11 సీట్లకు పడిపోయింది" అని ఆయన వ్యాఖ్యానించారు. కూటమి పార్టీల పోరాటాలు, ఎన్నికల వ్యూహాల వల్లే ఈ అద్భుత విజయం సాధ్యమైందని తెలిపారు. ఇప్పుడు అదే స్ఫూర్తితో ప్రజలకు మరింత - మిగతా 2 లో

# సంపాదకీయం

## సౌదీలో 'అణు'కుంపటి

అందరి సలహాలూ బేఖాతరు చేసి ఇరాన్‌పై యుద్ధ భేరి మోగించి పశ్చిమాసియాను అగ్నిగుండంగా మార్చిన అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్... ఇప్పుడు మరో ప్రమాదకర క్రీడకు సిద్ధపడ్డారు. సౌదీ అరేబియాతో తమకు 'శాంతియుత అణు సహకార ఒప్పందం' కుదిరిందంటూ అమెరికా ఇంధన శాఖ విడుదల చేసిన తాజా ప్రకటన ప్రకంపనలు రేపుతోంది. తన నిర్ణయం పర్యవసానాలూ, పరిణామాల గురించి పూర్తిగా తెలిసే ట్రంప్ ఇందుకు సిద్ధపడ్డారా అనే సందేహం అందరిలో తలెత్తుతోంది. ఇది పశ్చిమాసియా అమరికను సంపూర్ణంగా మార్చే... ఇప్పటికే సాగుతున్న ఆయుధ పోటీని మరింత పెంచే ప్రమాదకర నిర్ణయం. 30 యేళ్లపాటు కొనసాగే ఈ ఒప్పందం కింద యురేనియం శుద్ధికి అవసరమైన సామర్థ్యాన్ని సౌదీ సంతరించుకుంటుందని, అణ్వస్త్రవ్యాప్తి నిరోధక ప్రమాణాలను సాధించటంతోపాటు ప్రాంతీయ భద్రతకూ, అమెరికా భద్రతకూ కూడా తోడ్పడుతుందని అమెరికా అంటోంది.రాగలకాలంలో దేశానికి ఇది వందలకోట్ల వాణిజ్యాన్ని తీసుకొస్తుందనీ... దేశ ఆర్థిక, వ్యూహాత్మక లక్ష్యాలు నెరవేరటానికి దోహదపడుతుందనీ కూడా చెప్పుకుంటోంది. ఒకపక్క తన చర్యల ద్వారా అణ్వాయుధ తయారీకి దోహదపడుతూ అణ్వస్త్ర వ్యాప్తి నిరోధమే ధ్యేయమని చెప్పటం ఉత్త వంచన. ఈ అణు ఒప్పందం 2008లో మన్మోహన్ సింగ్ తొలి ఏలుబడిలో మన దేశంతో అమెరికా కుదుర్చుకున్న '123' ఒప్పందమే కదా అనిపిస్తుంది. అగ్రరాజ్యాలతోపాటు మనతోసహా పలు దేశాల దగ్గర అణ్వాయుధాలున్నాయి. అదనంగా సౌదీ దగ్గర ఉంటే నష్టమేమిటన్న సందేహాలు కూడా కలుగుతాయి. పైగా ఇది పౌర అణు ఒప్పందమే అనిపిస్తుంది. కానీ తరచిచూస్తే ఇందులో లొసుగులు బయటపడతాయి. సౌదీ అణువిద్యుత్ ప్రాజెక్టులు స్థాపించుకోవటానికే ఇది ఉపయోగపడుతుందని అమెరికా వాదన.ప్రకృతిలో లభించే యురేనియంలోని రెండు ఐసోటోపుల్లో ఒకటైన యూ-- 235 మాత్రమే అణు విచ్ఛేదనానికీ, గొలుసు చర్య జరిగి అపారమైన శక్తి విడుదలకూ తోడ్పడు తుంది. యురేనియంను 3 నుంచి 5 శాతంవరకూ శుద్ధి చేస్తే అణు విద్యుత్ ఉత్పాదన సాధ్యమవుతుంది. శుద్ధి 90 శాతానికి చేరితే అణుబాంబు తయారీకి ఉపయోగపడుతుంది. అయితే విద్యుదుత్పాదన తర్వాత వాడేసిన ఇంధనంతో ప్లూటోనియం తయారీ అవకాశం ఎప్పుడూ ఉంటుంది. దాన్ని నిరోధించేందుకే 'గోల్డ్ స్టాండర్డ్' పేరుతో అమెరికా కఠినమైన షరతు విధిస్తోంది. దాన్నుంచి సౌదీకి మినహాయింపు ఇవ్వటం పైనే అందరికీ ఆందోళన. ఆ షరతు ఉంటుందని తాజాగా అమెరికా ఇస్తున్న వివరణ నమ్మశక్యంగా లేదు.అణ్వస్త్ర వ్యాప్తి నిరోధక ఒప్పందం(ఎన్‌పీటీ)పై ఇరాన్ సంతకం చేసినా, అణుబాంబు తయారీకి వ్యతిరేకంగా అక్కడ ఫత్వా అమల్లో ఉన్నా ఆ దేశం అణు బాంబుకు సిద్ధపడుతోందన్న సంశయాలు అమెరికాకూ, ఇజ్రాయెల్‌కూ ఉన్నాయి. తరచు ఇరాన్‌పై అమెరికా విరుచుకుపడటానికి కారణం అదే. 'ఇరాన్ ఆ పని చేస్తే... మేం సైతం ఆ బాటలోనే వెళ్తాం' అని సౌదీ ప్రిన్స్ మహమ్మద్ బిన్ సల్మాన్ గత కొన్నేళ్లుగా పదే పదే చెబుతున్నారు. అలాంటి దేశానికి మినహాయింపు ఇవ్వటమంటే బాహాటంగా దాన్ని అణ్వస్త్ర దేశంగా మారడానికి ప్రోత్సహించటమే అవుతుంది. అమెరికా మిత్రులు ఏం చేసుకున్నా మినహాయింపునిస్తాం... శత్రుదేశాలను మాత్రం నిరుత్సాహపరుస్తాం' అనే నైజం అత్యంత ప్రమాదకరమైనది.'మనిషి అణుబాంబును కనిపెట్టాడు. కానీ ప్రపంచంలో ఏ ఎలుకా ఎలుకలబోను తయారుచేసుకోదు' అని ఐన్‌స్టీన్ చేసిన వ్యాఖ్య ఆంతర్యం స్పష్టమే. ఇది స్వీయ హననానికి దారితీసే తెలివిమాలిన చర్య. భవిష్యత్తులో అణుశక్తి దేశంగా మారాక సౌదీ, అమెరికా చెప్పుచేతల్లో ఉండదు. తాము చేస్తే తప్పేమిటని ఇరాన్ సైతం ఆ బాట పడుతుంది. చిన్న నిప్పురవ్వ కూడా ఆ ప్రాంతాన్ని ఇప్పుడే భగ్గున మండిస్తుంటే ఇక అణ్వాయుధాలుంటే చెప్పేదేముంది? ఇప్పటికే ఇజ్రాయెల్ స్వీయరక్షణకంటూ అమెరికా దానికి అణ్వాయుధాలు సరఫరా చేసింది. దాని రక్షణ పేరుచెప్పే తరచు ఇరాన్‌పై దాడులు చేస్తోంది. నిజానికి స్వతంత్ర పాలస్తీనా ఆవిర్భవిస్తే ఇజ్రాయెల్‌కు ఇలాంటి రక్షణల అవసరమే ఉండదు. దాన్ని సాకారం చేయకుండా ఈ ప్రాంతాన్ని అణ్వస్త్రాల మయం చేయటం క్షమించరాని నేరం.

# కూటమి పాలనకు రెండేళ్లు , నేటి నుంచి టీడీపీ ఇంటింటి ప్రచారం

**మొదటిపేజీ తరువాయి -** చేరువ కావాలని పిలుపునిచ్చారు. "ఎన్నికల సమయంలో ఓట్ల కోసం ఎలాగైతే ప్రతి ఇంటికీ వెళ్లారో, ఇప్పుడు కూడా అదే విధంగా వెళ్లి మనం ఇచ్చిన హామీలను ఎలా అమలు చేస్తున్నామో చెప్పాలి. ప్రజల సందేహాలను నివృత్తి చేయాలి" అని సూచించారు.పార్టీలో నాయకత్వ పటిమను పెంచుకోవాల్సిన ఆవశ్యకతను చంద్రబాబు నొక్కిచెప్పారు. "నాకు కావాల్సింది అనుచరులు కాదు, పార్టీకి నాయకులు కావాలి. సమస్యలకు పరిష్కారం చూపే నైపుణ్యాలను అలవర్చుకోవాలి. కష్టంతో కాకుండా ఇష్టంతో పనిచేస్తూ ప్రజలు, కార్యకర్తలతో సన్నిహితంగా మెలగాలి" అని ఆయన హితవు పలికారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాల్లోనూ కూటమి అభ్యర్థుల గెలుపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆదేశించారు.గొడ్డలి పార్టీవిధానాలపై ప్రజలను చైతన్యవంతం చేయాలని చంద్రబాబు కోరారు. "ఘోర ఓటమి చవిచూసినా ఆ పార్టీ ఇప్పటికీ సమాజంలో చిచ్చు పెట్టే ప్రయత్నం చేస్తోంది. వారి విధ్వంసకర విధానాలను ప్రజలకు అర్థమయ్యేలా వివరించాలి. యువతను వారు ఏ విధంగా నిర్వీర్యం చేశారో, యువత భవిత కోసం కూటమి ప్రభుత్వం ఏం చేస్తుందో ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలి" అని ఆయన అన్నారు. ప్రజలతో నిరంతరం మమేకమైతేనే ప్రతిపక్ష కుట్రలను ఎండగట్టగలమని స్పష్టం చేశారు."మళ్లీ కూటమి అధికారంలోకి రావడం ఖాయం, కానీ ఏమరుపాటు వద్దు. రాష్ట్రం కోసం కూటమి ప్రభుత్వం కొనసాగాల్సిన ఆవశ్యకతను ప్రతి ఒక్కరికీ వివరించాలి" అని ఉద్ఘాటించారు. ప్రజల్లో ఉండటాన్ని ప్రతి నాయకుడు బాధ్యతగా స్వీకరించాలని కర్తవ్య బోధ చేశారు.

# వైఎస్ షర్మిల ఆరోగ్య పరిస్థితిపై మంత్రి నారా లోకేశ్ స్పందన

**మొదటిపేజీ తరువాయి -** ఉందని ఆయన పేర్కొన్నారు."షర్మిల గారూ, మీరు త్వరగా కోలుకుంటున్నారని తెలిసి సంతోషంగా ఉంది. మీరు సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలని కోరుకుంటున్నాను. జాగ్రత్తలు తీసుకోండి" అని లోకేశ్ తన పోస్టులో పేర్కొన్నారు. ఈ మేరకు షర్మిల చేసిన ట్వీట్‌ను ఆయన రీపోస్ట్ చేశారు.ఇటీవల వైఎస్ షర్మిల పొత్తికడుపు సంబంధిత సమస్యతో శస్త్రచికిత్స చేయించుకున్నారు. ఈ విషయాన్ని ఆమె స్వయంగా వెల్లడించారు. "అవసరమైన ఉదర శస్త్రచికిత్స నుంచి నేను బాగా కోలుకుంటున్నానని తెలియజేయడానికి సంతోషిస్తున్నాను. మీ అందరి ప్రార్థనలకు, మద్దతుకు నా హృదయపూర్వక ధన్యవాదాలు" అని ఆమె సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఈ పోస్ట్‌పైనే నారా లోకేశ్ స్పందించి, ఆమెకు ఆరోగ్య పరామర్శ తెలియజేశారు.

# కేంద్ర నూతన విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన ప్రహ్లాద్ జోషి



**మొదటిపేజీ తరువాయి -** సోషల్ మీడియాలో స్పందించారు. "కేంద్ర విద్యాశాఖ మంత్రిగా ఈరోజు బాధ్యతలు స్వీకరించాను. నాపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన ప్రధాని నరేంద్ర మోదీకి కృతజ్ఞతలు. వినయంతో, కర్తవ్య నిష్టతో ఈ బాధ్యతను స్వీకరిస్తున్నాను" అని పేర్కొన్నారు.కర్ణాటకకు చెందిన ప్రహ్లాద్ జోషి, ధార్వాడ్ లోక్‌సభ స్థానం నుంచి ఐదుసార్లు ఎంపీగా గెలుపొందారు. గతంలో పార్లమెంటరీ వ్యవహారాలు, బొగ్గు, గనుల శాఖల మంత్రిగా పనిచేశారు. 2024 ఎన్నికల అనంతరం వినియోగదారుల వ్యవహారాలు, పునరుత్పాదక ఇంధన శాఖలను నిర్వహించారు.

# ఆసుపత్రి బెడ్‌పై వైఎస్ షర్మిల

**మొదటిపేజీ తరువాయి -** వేదికగా స్పష్టత ఇచ్చారు. తనకు పొత్తికడుపుకు సంబంధించిన ఒక సాధారణ ఆపరేషన్ జరిగిందని, ప్రస్తుతం వేగంగా కోలుకుంటున్నానని తెలిపారు.ఈ మేరకు ఆమె ఒక పోస్ట్ చేస్తూ.. "ఇటీవల నాకు పొత్తికడుపు ఆపరేషన్ జరిగింది. ప్రస్తుతం నేను బాగున్నాను, చాలా వేగంగా కోలుకుంటున్నాను. ఈ విషయాన్ని మీ అందరితో పంచుకోవడం ఎంతో సంతోషంగా ఉంది. ఈ సమయంలో నా కోసం ప్రార్థనలు చేసిన వారికి, ధైర్యం చెప్పిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు. మీ ప్రేమ, ఆదరణ, ఆశీస్సులు నాకు ఎంతో బలాన్నిచ్చాయి" అని పేర్కొన్నారు. ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆమె భరోసా ఇచ్చారు.ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి షర్మిల రాష్ట్ర రాజకీయాల్లో చాలా చురుగ్గా ఉంటున్నారు. అధికార, ప్రతిపక్ష పార్టీలపై విమర్శలు చేస్తూ తరచూ వార్తల్లో నిలుస్తున్నారు. అయితే, గత కొంతకాలంగా ఆమె ప్రత్యక్ష రాజకీయ కార్యక్రమాల్లో కనిపించకపోవడం చర్చనీయాంశమైంది. ముఖ్యంగా దేశవ్యాప్తంగా 'నీట్' పేపర్ లీక్ వ్యవహారంపై నిరసనలు జరుగుతున్న సమయంలో ఆమె గైర్హాజరుపై పలువురు ప్రశ్నించారు. అయితే, ఆ సమయంలో ఆమె ట్విట్టర్ ద్వారా స్పందిస్తూనే ఉన్నారు. తాజాగా ఆమెకు సర్జరీ జరగడమే ఈ విరామానికి కారణమని స్పష్టమైంది.షర్మిల ఏపీ కాంగ్రెస్ పగ్గాలు చేపట్టిన తర్వాత పార్టీకి కొత్త ఉత్సాహం వచ్చిందని, కార్యకర్తల్లో జోష్ పెరిగిందని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ప్రస్తుతం ఆమె కోలుకుంటున్నారని, త్వరలోనే పూర్తి ఆరోగ్యంతో తిరిగి ప్రజాక్షేత్రంలోకి, రాజకీయ కార్యక్రమాల్లోకి వస్తారని పార్టీ వర్గాలు, అభిమానులు ఆశిస్తున్నారు.



# రక్షణ ఉత్పత్తులు, ఎగుమతుల్లో కొత్త శిఖరాలకు భారత్

**మొదటిపేజీ తరువాయి -** పోరాడిన భారత సైనికులకు ఘన నివాళులు అర్పించారు. 1999లో పాకిస్థాన్‌తో జరిగిన సంఘర్షణలో కఠిన వాతావరణ పరిస్థితులు, శత్రువు నుంచి సవాళ్లు ఎదురైనప్పటికీ దేశ సైనికులు అసాధారణ ధైర్యాన్ని ప్రదర్శించారని కొనియాడారు. కార్గిల్ విజయ్ దివస్ దేశానికే గర్వకారణమని పేర్కొన్నారు. అత్యంత క్లిష్ట పరిస్థితుల్లోనూ సాయుధ దళాలు ప్రదర్శించిన అసాధారణ ధైర్యసాహసాలను కార్గిల్ విజయ్ దివస్ అందరికీ గుర్తుచేస్తుందని అన్నారు. ఆదివారం ప్రసారమైన 136వ 'మన్ కీ బాత్' ఎపిసోడ్‌లో మోదీ ఈ మేరకు వ్యాఖ్యానించారు."నేడు రక్షణ ఉత్పత్తులు, ఎగుమతులు, మిత్ర దేశాలతో రాజకీయ సహకారం ఇలా ఏ రంగంలోనైనా భారత్ నిరంతరం కొత్త శిఖరాలను చేరుకుంటోంది. జులై ప్రారంభంలో నేను ఇండోనేసియాలో పర్యటించాను. అప్పుడు బ్రహ్మోస్, ఆస్ట్రా క్షిపణుల కోసం ఇండోనేసియాతో ఒక కీలక ఒప్పందం కుదిరింది. భారత్ బ్రహ్మోస్, ఆస్ట్రా క్షిపణులను ఇండోనేసియాకు భారత్ సరఫరా చేస్తుంది. దేశ రక్షణ పరికరాలు, సాంకేతికతపై ప్రపంచానికి విశ్వాసం పెరుగుతోంది. "ఈ నెల (జులై)లో డీఆర్‌డీఓ పినాకా దీర్ఘశ్రేణి గైడెడ్ రాకెట్‌ను విజయవంతంగా పరీక్షించిందని ప్రధాని మోదీ గుర్తు చేశారు. ఈ విజయం వెనుక భారత శాస్త్రవేత్తలు, ఇంజనీర్ల సమష్టి కృషి ఉందని అభిప్రాయపడ్డారు. కేవలం రెండు- మూడు రోజుల క్రితమే డీఆర్‌డీఓ కుశ క్షిపణిని కూడా సక్సెస్‌ఫుల్‌గా పరీక్షించిందని తెలిపారు. కొన్ని రోజుల క్రితం ఐఎన్ఎస్ మహేంద్రగిరిని భారత నౌకాదళంలోకి ప్రవేశపెట్టారని హర్షం వ్యక్తం చేశారు. ఈ ఆధునిక యుద్ధనౌకను దేశంలోనే రూపకల్పన చేసి నిర్మించారని పేర్కొన్నారు. ఈ యుద్ధనౌక తయారీలో 75 శాతానికి పైగా స్వదేశీ పరికరాలను ఉపయోగించారని, ఇది పెరుగుతున్న 'ఆత్మనిర్భర్ భారత్' బలానికి ప్రతీక అని అభివర్ణించారు."జులై 18న దేశ తొలి ప్రైవేట్ ఆర్బిటల్ రాకెట్ 'విక్రమ్-1'ను శ్రీహరికోటలో విజయవంతంగా ప్రయోగించడంతో భారత్‌లోని ప్రతి పౌరుడు గర్వంతో ఉప్పొంగిపోయాడు. దేశ అంతరిక్ష రంగంలోని ఈ చరిత్రాత్మక ఘట్టానికి ప్రతి ఒక్కరూ సాక్షులుగా నిలిచారు. ప్రైవేట్ సంస్థ అభివృద్ధి చేసిన భారతదేశపు మొట్టమొదటి రాకెట్ ఇది. ఒకప్పుడు ఊహకు కూడా అందని దానిని మన యువ ఆవిష్కర్తలు నిజం చేసి చూపించారు. యువ ఆవిష్కర్తలు అద్భుతమైన నైపుణ్యం, ఫ్యాషన్‌ను కనబర్చారు" అని నరేంద్ర మోదీ పేర్కొన్నారు.ఈ ఏడాది జులై 4న ప్రారంభించిన దేశవ్యాప్త 'క్యాచ్ ది రెయిన్' ప్రచారం గ్రామీణ, పట్టణ ప్రాంతాల ప్రజల ఉత్సాహభరితమైన భాగస్వామ్యంతో వర్షపు నీటి సేకరణ, భూగర్భ జలాల పునరుజ్జీవనం, సంప్రదాయ జలాశయాల పునరుద్ధరణ, పెద్ద ఎత్తున మొక్కల పెంపకాన్ని ప్రోత్సహిస్తోందని ప్రధాని మోదీ అన్నారు. అలాగే గ్లాస్గోలో జరుగుతున్న కామన్వెల్త్ గేమ్స్‌లో భారత అథ్లెట్స్ అద్భుతమైన ప్రదర్శన చేసి మెడల్స్ సాధించాలని ఆకాంక్షించారు. క్రీడాకారులు పతకాలు గెలిచి దేశానికి గర్వకారణంగా నిలవాలని కోరారు.జపాన్ ఓపెన్ బ్యాడ్మింటన్ టైటిల్ గెలిచిన తొలి భారతీయురాలిగా నిలిచిన పీవీ సింధును మోదీ అభినందించారు. లండన్‌లోని లార్డ్స్‌లో చారిత్రక తొలి టెస్ట్ విజయాన్ని నమోదు చేసిన టీమ్ఇండియా మహిళల క్రికెట్ జట్టునూ ప్రశంసించారు. స్థానికంగా లభించే సహజ మట్టితో చేసిన విగ్రహాలను పూజించి గణేశ్ చతుర్థిని ఆనందంగా జరుపుకోవాలని దేశ పౌరులకు మోదీ పిలుపునిచ్చారు. ఆగస్టు 7న జాతీయ చేనేత దినోత్సవమని, ఈ సందర్భంగా నేత కార్మికులకు ప్రజలు అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఈ ఏడాది ఆగస్టు 15న ప్రతి ఇంటిలో జాతీయ జెండాను సగర్వంగా ఎగరవేయడం ద్వారా 'హర్ ఘర్ ' ప్రచారంలో పాల్గొనాలని కోరారు.

# 'నౌల్' ప్రళయం... చైనాలో రెడ్ అలర్ట్



**మొదటిపేజీ తరువాయి -** ప్రావిన్స్‌లోనే 7,15,000 మంది ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. 'నౌల్' ఈ ఏడాది చైనాను తాకిన 12వ ఉష్ణమండల తుపాను కాగా, ఈ నెలలో ఇది మూడోది.టైఫూన్ ప్రభావం హాంకాంగ్‌పై తీవ్రంగా పడింది. ఆదివారం ఒక్కరోజే హాంకాంగ్ అంతర్జాతీయ విమానాశ్రయంలో సుమారు 350 విమాన సర్వీసులను రద్దు చేశారు. దీంతో దాదాపు 2,000 మంది ప్రయాణికులు ఎయిర్‌పోర్టులోనే చిక్కుకుపోయారు. గ్వాంగ్‌డాంగ్‌లో రైలు సర్వీసులను కూడా పూర్తిగా నిలిపివేశారు. హాంకాంగ్‌లో ఈదురుగాలులకు పలుచోట్ల చెట్లు కూలిపోయాయి. ఒక ఎత్తైన భవనానికి ఉన్న పరంజా (స్కాఫోల్డింగ్) కూలిపోగా, దాదాపు 9 మంది గాయపడినట్లు ప్రాథమిక సమాచారం.ప్రస్తుతం ఈ టైఫూన్ తీరం దాటి భూభాగంలోకి ప్రవేశించి క్రమంగా బలహీనపడిందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. అయినప్పటికీ, దీని ప్రభావంతో ఫుజియాన్, జియాంగ్సీ, హునాన్ వంటి దక్షిణ చైనాలోని పలు ప్రావిన్సులలో మంగళవారం వరకు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో చైనా ప్రభుత్వం ఆకస్మిక వరదలపై అత్యున్నత స్థాయి హెచ్చరికలు (రెడ్ అలర్ట్) జారీ చేసింది. పర్వత ప్రాంతాలు, నదులు, లోయల వద్ద ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. కొరియన్ భాషలో 'నౌల్' అంటే 'సూర్యోదయం లేదా సూర్యాస్తమయం వెలుగు' అని అర్థం.

# ఇందిరమ్మ ఇళ్ల పేరుతో సైబర్ మోసాలు

**మొదటిపేజీ తరువాయి -** ద్వారా మోసాలకు పాల్పడే అవకాశం ఉందని ఆయన హెచ్చరించారు. డబ్బులు చెల్లిస్తే ఇళ్లు ఇప్పిస్తామని మాయగాళ్లు చెప్పే మాటలు నమ్మవద్దని ఆయన హితవు పలికారు.ఈరోజే చివరి తేదీ అని భయపెట్టి డబ్బులు కాజేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని, ప్రజలు అలాంటి వాటిని నమ్మవద్దని సజ్జనర్ సూచించారు. వాట్సాప్, ఎస్ఎంఎస్‌లలో వచ్చే అపరిచిత లింకులు, ఏపీకే ఫైళ్లను డౌన్‌లోడ్ చేయవద్దని ఆయన కోరారు. ఎనీ డెస్క్, టీమ్ వ్యూయర్ వంటి స్క్రీన్ షేరింగ్ యాప్‌లను ఇన్‌స్టాల్ చేయొద్దని సజ్జనర్ విజ్ఞప్తి చేశారు. రీఫండ్ కోసం యూపీఐ పిన్ అవసరం లేదని, ఎట్టి పరిస్థితుల్లోనూ ఎవరికీ ఆ వివరాలు చెప్పొద్దన్నారు. ఆధార్, బ్యాంక్ ఖాతాలకు సంబంధించిన వివరాలు, ఓటీపీ లాంటివి అపరిచితులతో పంచుకోవద్దని సజ్జనర్ హెచ్చరించారు. ఇళ్ల కేటాయింపు ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా జరుగుతుందని, దళారులకు ఎలాంటి అవకాశం లేదని ఆయన వివరించారు. ఇళ్లను కేటాయించకపోతే ఈఎండీ మొత్తాన్ని ప్రభుత్వమే దరఖాస్తుదారుడి బ్యాంకు ఖాతాలోకి తిరిగి జమ చేస్తుందన్నారు. సైబర్ మోసానికి గురైనట్లయితే 1930కు కాల్ చేయాలని లేదా జఎవతీఎతీఱఎవ.స్రశీజ.ఱఅలో ఫిర్యాదు చేయాలని విజ్ఞప్తి చేశారు.నగరంలో ఔటర్ రింగ్ రోడ్డు వరకు ఉన్న కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ(క్యూర్) పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పథకానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. పథకం విధి విధానాలు, అర్హతలు, దరఖాస్తుల ప్రక్రియపై ఇప్పటికే సంబంధిత మంత్రులు ప్రకటన చేశారు. జీహెచ్ఎంసీ, సైబరాబాద్, మల్కాజిగిరిలో లక్ష ఫ్లాట్లు నిర్మించాలని ప్రభుత్వం యోచిస్తోంది.క్యూర్ పరిధిలో ఇల్లు, స్థలం లేని అల్పాదాయ వర్గాల కోసం ఈ స్కీమ్‌ను తీసుకువస్తున్నారు. హైదరాబాద్ కోర్ అర్బన్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల కోసం అల్పాదాయ వర్గాల ఇప్పటికే దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. ఆగస్టు 10 వరకు దరఖాస్తులు స్వీకరణ ప్రక్రియ ఉంటుంది. మీ సేవ కేంద్రాలు, మీ సేవ వెబ్‌సైట్, వాట్సాప్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని హౌసింగ్ బోర్డు తెలిపింది. రూ.100 దరఖాస్తు రుసుముతో పాటు రూ.10 వేల డిపాజిట్ చెల్లించాల్సి ఉంటుంది. ఫ్లాట్ రాకపోతే రూ.10 వేలు తిరిగి ఇస్తామని, వస్తే లబ్ధిదారుల వాటాలో తగ్గిస్తామని ప్రభుత్వం వెల్లడించింది. ప్రభుత్వ భూముల్లో హౌసింగ్ బోర్డు టవర్లను సర్కారు నిర్మించనుంది.లబ్ధిదారులకు ఉచితంగా స్థలం, రూ.5 లక్షల సబ్సిడీని ప్రభుత్వం ఇవ్వనుంది. లబ్ధిదారుల వాటా సుమారు రూ.6 లక్షలుగా హౌసింగ్ బోర్డు నిర్ణయించింది. ఎల్ఐజీ ఫ్లాట్ల దరఖాస్తు ఫీజు రూ.100, ఈఎండీ రూ.10 వేలుగా అధికారులు నిర్ణయించారు. ఫ్లాట్లు రాని వారికి ఈఎండీ రూ.10 వేలు తిరిగి ఇవ్వనున్నారు.

# కదలని ఫైలు.. వదలని భట్టి విక్రమార్కుడు..!

**మొదటిపేజీ తరువాయి -**

తెలంగాణ ఫారెస్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లో 30 నుంచి 35 సంవత్సరాల పాటు సేవలందించిన ఉద్యోగులు ఇప్పుడు 70 నుంచి 80 సంవత్సరాల వయస్సులో జీవన పోరాటం చేస్తున్నారు. నెలకు ఈపీఎఫ్ ద్వారా వస్తున్న రూ.1,000 నుంచి రూ.2,000 పెన్షన్‌తో మందులు కొనాలా... ఇంటి అద్దె చెల్లించాలా... లేక కుటుంబాన్ని పోషించాలా అనే దుస్థితిలో ఉన్నామని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అత్యంత ఆందోళనకర విషయం ఏమిటంటే... ప్రభుత్వ నిర్ణయం కోసం ఎదురుచూస్తున్న సమయంలోనే ఇప్పటికే 10 మంది రిటైర్డ్ ఉద్యోగులు కన్నుమూశారు. ఇప్పుడు మిగిలిన వృద్ధ ఉద్యోగుల్లోనూ ఇదే భయం నెలకొంది. "ఫైల్ కదిలేలోపు ఇంకెంత మంది బతుకులు ముగియాలి?" అని వారు ప్రశ్నిస్తున్నారు.

### ఏడాదిగా కదలని ఫైలు... ఎందుకీ జాప్యం?

రిటైర్డ్ ఉద్యోగులకు ఆర్థిక సహాయం అందించేందుకు తెలంగాణ ఫారెస్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ బోర్డు ఇప్పటికే ప్రతిపాదన ఆమోదించి ప్రభుత్వానికి పంపింది. కానీ ఆ ఫైలు ఆర్థిక శాఖలో దాదాపు 12 నెలలుగా పెండింగ్‌లో ఉంది.డిప్యూటీ ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి, అటవీ శాఖ ఉన్నతాధికారులను పలుమార్లు కలిసి వినతిపత్రాలు సమర్పించినా ఇప్పటివరకు తుది నిర్ణయం వెలువడలేదు.ప్రభుత్వం పరిశీలనలో ఉందా...? అదనపు వివరాలు కోరిందా...? లేక పరిపాలనా జాప్యమా...? అనే ప్రశ్నలకు కూడా స్పష్టత లేకపోవడం ఉద్యోగులను మరింత ఆందోళనకు గురిచేస్తోంది.

### ప్రభుత్వానికి భారం కాదు... అయినా ఎందుకు ఆలస్యం?

ఈ పథకంలో అత్యంత కీలక అంశం... ప్రభుత్వ ఖజానా నుంచి ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయాల్సిన అవసరం లేకపోవడం. కార్పొరేషన్ వద్ద ఉన్న రూ.45 కోట్ల బెనివోలెంట్ ఫండ్ను ఫిక్స్‌డ్ డిపాజిట్‌గా ఉంచి, దానిపై వచ్చే వడ్డీతో మాత్రమే రిటైర్డ్ ఉద్యోగులకు ఆర్థిక సహాయం అందించాలని ప్రతిపాదించారు. అంటే మూలధనం కార్పొరేషన్ వద్దే ఉంటుంది. ప్రభుత్వంపై ఎలాంటి అదనపు ఆర్థిక భారం పడదు. అయినప్పటికీ ఫైలు ముందుకు కదలకపోవడం ఉద్యోగుల్లో అనేక సందేహాలకు తావిస్తోంది.

### 198 కుటుంబాల భవిష్యత్తు... ఒక ఫైల్‌పై ఆధారపడి ఉంది

ప్రస్తుతం తెలంగాణలో 139 మంది రిటైర్డ్ ఉద్యోగులు, 59 మంది వితంతువులు కలిపి సుమారు 198 కుటుంబాలు ఈ పథకం కోసం ఎదురుచూస్తున్నాయి.ఈ కుటుంబాల్లో చాలామంది



వృద్ధులు దీర్ఘకాలిక అనారోగ్యాలతో బాధపడుతున్నారు. మందులు, వైద్య పరీక్షలు, చికిత్సలు, రోజువారీ ఖర్చులు భరించలేని పరిస్థితి నెలకొంది. కొందరు అప్పులు చేసి జీవనం సాగిస్తుండగా, మరికొందరు పిల్లలపై ఆధారపడాల్సి వస్తోందని సంఘం పేర్కొంటోంది.

### ఏపీలో సాధ్యమైతే... తెలంగాణలో ఎందుకు కాదు?

ఆంధ్రప్రదేశ్ ఫారెస్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఇప్పటికే రూ.80 కోట్ల బెనివోలెంట్ ఫండ్ ఏర్పాటు చేసి రిటైర్డ్ ఉద్యోగులకు ఆర్థిక సహాయం అందిస్తోంది. అదే తరహా విధానాన్ని తెలంగాణలో అమలు చేయాలని ఉద్యోగులు కోరుతున్నారు. ఒకే మూల సంస్థ నుంచి విడిపోయిన రెండు రాష్ట్రాల్లో ఒక రాష్ట్రం అమలు చేస్తుంటే... మరో రాష్ట్రంలో ఏడాదిగా ఫైల్ పెండింగ్‌లో ఉండటానికి కారణమేంటన్న ప్రశ్న సహజంగానే తలెత్తుతోంది.

### లాభాల్లో దూసుకెళ్తున్న సంస్థ... అయినా ఉద్యోగుల ఆవేదన

తెలంగాణ ఫారెస్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ గత నాలుగేళ్లుగా వందల కోట్ల రూపాయల లాభాలు నమోదు చేసింది.

2021-22 -- రూ.40.14 కోట్లు
2022-23 -- రూ.71.62 కోట్లు
2023-24 -- రూ.173.64 కోట్లు
2024-25 -- రూ.225.45 కోట్లు

ఈ లాభాల వెనుక రిటైర్డ్ ఉద్యోగుల కృషి కూడా ఉందని సంఘం గుర్తు చేస్తోంది. సంస్థను నిలబెట్టిన ఉద్యోగులకే పదవీ విరమణ తర్వాత కనీస భరోసా కల్పించకపోవడం బాధాకరమని పేర్కొంటోంది.

### పాలన అంటే పథకాలే కాదు... స్పందన కూడా కావాలి

ప్రభుత్వాలు ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తుంటాయి. కొత్త పథకాలకు వందల, వేల కోట్లు కేటాయిస్తుంటాయి. అయితే ఇప్పటికే ఉన్న నిధులపై వచ్చే వడ్డీతో అమలయ్యే ఈ ప్రతిపాదన మాత్రం ఏడాదిగా ఆమోదం కోసం ఎదురుచూడటం ఉద్యోగులను కలవరపెడుతోంది. ఇది కేవలం ఒక ఫైల్ కాదు... ప్రభుత్వ సేవలో జీవితాన్ని గడిపిన వృద్ధ ఉద్యోగుల ఆత్మగౌరవానికి సంబంధించిన అంశమని వారు చెబుతున్నారు.

### "మాకు దానం కాదు... మేము సంపాదించిన హక్కు"

మాజీ ఉద్యోగి ఎం. లక్ష్మణస్వామి మాట్లాడుతూ, "మేము ప్రభుత్వాన్ని కొత్త నిధులు అడగడం లేదు. కార్పొరేషన్ వద్ద ఉన్న రూ.45 కోట్ల సంక్షేమ నిధిపై వచ్చే వడ్డీతోనే ఆర్థిక సహాయం ఇవ్వాలని కోరుతున్నాం. ఇది మా జీవితకాల సేవలకు గుర్తింపుగా ఇవ్వాల్సిన కనీస భరోసా. ఏడాది ఆలస్యం వల్ల ఇప్పటికే 10 మంది సహోద్యోగులను కోల్పోయాం. మిగిలిన వారైనా బతికుండగానే ప్రభుత్వం స్పందించాలి." అని విజ్ఞప్తి చేశారు.

### ప్రభుత్వం స్పందిస్తుందా...?

పరిపాలనలో కొన్ని నిర్ణయాలు కేవలం ఫైళ్లను కదిలించడమే కాదు... వందలాది కుటుంబాల్లో ఆశను నిలబెడతాయి. తెలంగాణ ఫారెస్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ రిటైర్డ్ ఉద్యోగుల ఆర్థిక సాయం ఫైల్ కూడా అలాంటి నిర్ణయాల్లో ఒకటి. ప్రభుత్వంపై అదనపు భారం లేదని, నిధులు ఇప్పటికే సిద్ధంగా ఉన్నాయని ఉద్యోగులు చెబుతున్న నేపథ్యంలో, ఈ ఫైల్‌కు ఎప్పుడు ఆమోదం లభిస్తుందనే ప్రశ్న ఇప్పుడు 198 కుటుంబాలనే కాదు, ప్రభుత్వ పాలనా స్పందనను గమనిస్తున్న వారిలోనూ చర్చనీయాంశంగా మారింది.

RNI TGTEL/25/A5065
వార్త సంధ్య



# ఫైనాన్స్ సంస్థల వేధింపులు సహించబోము...

## ఆటో డ్రైవర్లకు కాకి చొక్కాల పంపిణీ
## అర్హులైన డ్రైవర్లకు ఇళ్ల స్థలాలు
## వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్



**భద్రాద్రి జిల్లా బ్యూరో, జూలై 26 (వార్త సంధ్య) :** వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ఆటో కార్మికుల పట్ల తన అభిమానాన్ని చాటుతూ ఆదివారం కొత్తగూడెంలోని తన స్వగృహంలో 300 మంది ఆటో డ్రైవర్లకు కాకి చొక్కాలను పంపిణీ చేశారు. ఇటీవల తన జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించిన ఆటో డ్రైవర్లకు కృతజ్ఞతగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో హాజరైన ఆటో డ్రైవర్లు, యూనియన్ నాయకులు, వాహన యజమానులు ఎమ్మెల్యేకు శాలువా కప్పి, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ, ఆటో డ్రైవర్లు అనేక సమస్యలు, ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని తనకు తెలుసని, వారి సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ప్రభుత్వం ఆటో కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు కట్టుబడి ఉందని తెలిపారు. అర్హులైన ప్రతి ఆటో డ్రైవర్‌కు ఇళ్ల స్థలాలు అందేలా చర్యలు తీసుకుంటామని, ఆటో కార్మికుల జీవన భద్రత, సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. రుణాల పేరుతో ఫైనాన్స్ సంస్థలు ఆటో డ్రైవర్లను వేధిస్తే అలాంటి చర్యలను ఏమాత్రం సహించబోమని హెచ్చరించారు. ఎమ్మెల్యే ఆటో కార్మికుల సంక్షేమంపై సానుకూలంగా స్పందిస్తూ కాకి చొక్కాలను పంపిణీ చేయడాన్ని డ్రైవర్లు హర్షం వ్యక్తం చేశారు. తమ సమస్యలను గుర్తించి స్పష్టమైన హామీలు ఇచ్చిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షుడు కనకం సూరిబాబు, జిల్లా ఉపాధ్యక్షుడు చల్లంగి శ్రీనివాస్, నాయకులు శోభన్, గంగులు, గట్టయ్య, ప్రేమ్, నూర్, భాషా, రాజు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు. అలాగే కొత్తగూడెం పట్టణంలోని వివిధ ప్రాంతాలకు చెందిన ఆటో యూనియన్ బాధ్యులు, ఆటో డ్రైవర్లు, వాహన యజమానులు భారీ సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మార్షల్ ఆర్ట్స్ అభివృద్ధి కోసం సహకరించాలి
## డాక్టర్ ప్రముఖ హీరో తల్వార్ సుమన్ అన్నారు



**హైదరాబాద్ సిటీ ప్రతినిధి (వార్త సంధ్య) జూలై 26 :** ఆదివారంనాడు సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ క్రీడాకారులకు ప్రభుత్వం ఆడిటోరియాలను తక్కువ ధర కు ఇప్పించాలని ఆయన కోరారు . క్రీడారంగంలో ఈ మధ్యకాలంలోనే అభివృద్ధి చెందుతున్న మార్షల్ ఆర్ట్స్ శిక్షకులకు, క్రీడాకారులకు ప్రోత్సాహం కల్పించేందుకు ప్రభుత్వం తగిన చర్యలు చేపట్టి ముందుకు సాగాలని సినీ యాక్టర్ మార్షల్ ఆర్ట్స్ లెజెండ్ డాక్టర్ సుమన్ కోరారు ఫిలిం ఛాంబర్ చైర్మన్ ప్రధాని శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఆదివారం ప్రెస్ క్లబ్ లో రెండవ ఇంటర్నేషనల్ మార్షల్ ఆర్ట్స్ చాంపియన్షిప్ 2017 ఆర్గనైజర్ మద్ది కన్నన్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గవర్నమెంట్ కి సంబంధించి ఛాంపియన్ ట్రోఫీని వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మార్షల్ ఆర్ట్స్ విద్యను ప్రోత్సహిస్తూ మాస్టర్ లందరూ ఈ మధ్యకాలంలో టోర్నమెంట్లను నిర్వహిస్తున్నారని, ఒక్కసారిగా రాష్ట్రంలో ఉన్న స్టేడియంల కిరాయి పెంచడం తో నిర్వాహకులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, రాష్ట్ర ప్రభుత్వం స్పందించి క్రీడలను ప్రోత్సహించేలా స్టేడియం నిర్వహణ ధరలను తగ్గించాలని ఆయన కోరారు. ఫిలిం ఛాంబర్ చైర్మన్ రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ మార్షల్ ఆర్ట్స్ కు స్పాన్స్ చేయడానికి కృషి చేస్తానని చెప్పారు కార్యక్రమంలో తెలంగాణ ఫైట్ మాస్టర్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ రవి, సీనియర్ మాస్టర్లు కృష్ణ, శ్రీధర్, గ్రాండ్ మాస్టర్ పోచయ్య, మల్లేష్, విక్కీ, శ్రీకాంత్, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ ఆదివాసీ దినోత్సవం ను విజయవంతం చేయండి
## ఛలో కొత్తగూడెం కార్యక్రమం నిర్వహిస్తున్నాం..
## తుడుందెబ్బ జిల్లా అధ్యక్షులు సనప కోటేశ్వర రావు



**భద్రాద్రి జిల్లా బ్యూరో, జూలై 26 (వార్త సంధ్య) :** ఆదివారం లక్ష్మీదేవిపల్లి మండల కేంద్రం లో జరిగిన ముఖ్య నాయకుల సమావేశం తుడుందెబ్బ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు సనప కోటేశ్వర రావు పాల్గొని మాట్లాడుతూ జిల్లా కేంద్రం లో ప్రపంచ ఆదివాసీ దినోత్సవం ను ఘనంగా నిర్వహించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఆదివాసీ వారి వారి గ్రామంలో ఆదివాసీ జెండా ఎగురవేసి అంతరం జిల్లా కేంద్రానికి చేరుకోవాలని తెలియజేశారు. ఆగస్టు 9 ను ఐక్యరాజ్య సమితి గుర్తించినప్పటికీ ఆదివాసీ దినోత్సవం ను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహించక పోవటం బాధాకరం అని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలనీ డిమాండ్ చేశారు. వచ్చే నెల 9 న జరిగే ఛలో కొత్తగూడెం ను ఆదివాసీ నాయకులూ , కార్యకర్తలు, మేధావులు, విద్యార్థులు, ఉద్యోగులు మహిళలు,అందరూ అధిక సంఖ్యలో లో పాల్గొని విజయవంతం చేసి కొత్తగూడెం నడి బొడ్డున ఆదివాసీ ల సత్తా ను చూపించాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా ఆదివాసీ ప్రజలకు, సమాజానికి తెలియజేశారు. ఈ కార్యక్రమం లో కొత్తగూడెం డివిజన్ అధ్యకులు పాయం లక్ష్మీనర్సు, జోగ శ్రీను( జిల్లా నాయకులు ) కోర్స శరత్ (ఆదివాసీ విద్యార్థి సంఘం జిల్లా కార్యదర్శి), గొప్ప రమేష్ లక్ష్మీదేవిపల్లి మండల కార్యదర్శి, కురసశీ కుమార్ మండలనాయకులు.తదితరులు పాల్గొన్నారు..

# జిల్లా టేబుల్ టెన్నిస్ పోటీల్లో జెసింతకు ప్రథమ స్థానం
## రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన డీఏవీ విద్యార్థిని



**భద్రాద్రి జిల్లా బ్యూరో, జూలై 26 (వార్త సంధ్య) :** పాల్వంచలోని డీఏవీ పాఠశాలకు చెందిన విద్యార్థిని యండపల్లి జెసింత జిల్లా స్థాయి టేబుల్ టెన్నిస్ పోటీల్లో అద్భుత ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానం సాధించింది. ఈ విజయంతో ఆమె రాష్ట్ర స్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలకు ఎంపికైంది. జెసింత సాధించిన విజయంపై ఆమె తల్లిదండ్రులు విజయ్ పాల్ దినకర్ మరియు కృష్ణ చైతన్య ఆనందం వ్యక్తం చేస్తూ కుమార్తెను అభినందించారు. ఈ సందర్భంగా డీఏవీ పాఠశాల ప్రిన్సిపాల్ నైస్ షాజీ జెసింతను ప్రత్యేకంగా అభినందించి, రాష్ట్ర స్థాయి పోటీల్లోనూ అత్యుత్తమ ప్రతిభ కనబర్చి విజేతగా నిలవాలని ఆకాంక్షించారు. పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు జెసింతకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, రాష్ట్ర స్థాయిలోనూ విజయాన్ని సాధించి పాఠశాలకు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

# 28 నుంచి పీఎన్ఎం రాష్ట్రస్థాయి సాంస్కృతిక శిక్షణ తరగతులు
## మూడు రోజుల కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపు



**గార్ల, జూలై 26 (వార్త సంధ్య):** ఈనెల 28 నుంచి 30వ తేదీ వరకు గార్ల మండల కేంద్రంలో నిర్వహించనున్న ప్రజానాట్యమండలి (పీఎన్ఎం) రాష్ట్రస్థాయి సాంస్కృతిక పాటల శిక్షణ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు అలవాల రామకృష్ణ పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలో చింత ఎల్లయ్య అధ్యక్షతన జరిగిన ప్రజానాట్యమండలి మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, పాలకవర్గాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై కళాకారులు తమ ఆట, పాటల ద్వారా ప్రజల్లో చైతన్యం తీసుకురావడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. ఉద్యమాలకు పోరుబిడ్డగా పేరొందిన గార్లలో మూడు రోజుల పాటు జరిగే ఈ సాంస్కృతిక శిక్షణ కార్యక్రమాలు కళాకారులను ఆకట్టుకుంటాయని తెలిపారు. రాష్ట్రంలోని నలుమూలల నుంచి సుమారు 250 మంది కళాకారులు ఈ శిక్షణ తరగతుల్లో పాల్గొంటారని వెల్లడించారు. ఈ సమావేశంలో ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి నక్క సైదులు, నాయకులు సంగు నాగేంద్ర, పవన్ కుమార్, వంగూరి వీరభద్రం, రమేష్, వీ. కొండయ్య, సంగు ఉమావతి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ పెన్షనర్స్ అసోసియేషన్'ను నూతనంగా ఏర్పాటుచేయడం జరిగింది.



**హైదరాబాద్ సిటీ ప్రతినిధి (వార్త సంధ్య) జూలై 26. :** సమాచార భవన్'లో జరిగిన సర్వసభ్య సమావేశం'లో కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులు'గా ఎ.ఎల్. కిస్మత్ కుమార్, ప్రధాన కార్యదర్శి'గా ఎం.వి.భాస్కర్ రెడ్డి, ఆర్గనైసింగ్ సెక్రటరీ'గా ఏర్వ వెంకటేశం, కోశా ధికారి'గా శ్రీమతి ఎం. రమాదేవి, ఉపాధ్యక్షులు'గా కె. మనోహరాచారి, బి.రషీద్, సహాయ కార్య దర్శు లుగా ఎం.గోవింద్, పి.భాస్కర్. ఎగ్జిక్యూటివ్ మెంబెర్స్'గా: బి.మోహన్, రెహమాన్, పి.సి. వెంకటేష్, ఎ.సైదులు, బి.అరుణ, సి.హెచ్.అనంతం, వి.కె.ఎస్. కుమార్, డి.వెంకటాచారి, కె.సత్య నారాయణ, ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

# మహిళా సర్పంచ్ మృతి పై ఇంకా వీడని మిస్టరీ

## జిల్లాను కుదిపేసిన ఎంఐఎంఎస్ ఘటన..
## నిరసనలు, ధర్నాలు జరిగాయి..
## కానీ విచారణ ఎక్కడ వరకు వచ్చింది?




**భద్రాద్రి జిల్లా బ్యూరో, జూలై 26 (వార్త సంధ్య) ప్రత్యేక కథనం :** పాల్వంచ మండలం దంతలబోరు ఎస్సీ కాలనీ మహిళా సర్పంచ్ సోడే వెంకటరమణ మృతి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో తీవ్ర సంచలనానికి దారితీసింది. చికిత్స కోసం ప్రైవేట్ ఆస్పత్రికి వెళ్లిన ఆమె కొద్ది సమయంలోనే మృతి చెందడంతో కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తీవ్ర ఆవేదనకు గురయ్యారు. ఈ ఘటన అనంతరం ఆస్పత్రి ఎదుట పెద్ద ఎత్తున ఆందోళనలు, నిరసనలు చోటుచేసుకున్నాయి. బాధిత కుటుంబ సభ్యులు వైద్య చికిత్సలో లోపాలు జరిగాయని ఆరోపిస్తూ న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ ఘటన జరిగిన వెంటనే ఆస్పత్రి వద్ద ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. పోలీసులు భారీ బందోబస్తుతో పరిస్థితిని అదుపులోకి తీసుకురావాల్సి వచ్చింది. పలువురు రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు బాధిత కుటుంబాన్ని పరామర్శించి, పూర్తి స్థాయి విచారణ జరిపి వాస్తవాలను బయటపెట్టాలని ప్రభుత్వాన్ని కోరాయి. కుటుంబ సభ్యులు, గ్రామస్తులు వైద్య సేవలపై అనుమానాలు వ్యక్తం చేస్తూ అధికారులకు ఫిర్యాదులు అందజేశారు. అయితే, ఈ ఆరోపణలపై అధికారిక విచారణ పూర్తయిందా? బాధ్యులపై ఏవైనా చర్యలు తీసుకున్నారా? అనే ప్రశ్నలకు ఇప్పటికీ స్పష్టమైన సమాధానం లేదని స్థానికులు చెబుతున్నారు.

ఈ ఘటనతో జిల్లాలోని ప్రైవేట్ ఆస్పత్రుల్లో రోగుల భద్రత, అత్యవసర వైద్య సేవల నాణ్యతపై చర్చ మొదలైంది. అత్యవసర పరిస్థితుల్లో అనుసరించాల్సిన వైద్య విధానాలు సక్రమంగా అమలవుతున్నాయా అనే అంశంపై కూడా ప్రజలు ప్రశ్నిస్తున్నారు. బాధిత కుటుంబం నిష్పాక్షిక విచారణ జరిపి నిజానిజాలు వెలుగులోకి తేవాలని, తప్పులు జరిగి ఉంటే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తోంది. అదే సమయంలో, ఆరోపణలు నిరాధారమైతే ఆ విషయాన్ని కూడా అధికారికంగా వెల్లడించాలని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఒక ప్రజాప్రతినిధి మృతి చెందిన ఘటనపై ప్రజల్లో తలెత్తిన సందేహాలకు సమాధానం ఇవ్వడం, విచారణను పారదర్శకంగా నిర్వహించడం, నివేదికను ప్రజలకు వెల్లడించడం ద్వారా మాత్రమే ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవచ్చని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

# కోయ ఆదివాసులకు న్యాయం చేయాలి

## ఫారెస్ట్ అధికారులపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలి
## మనుబోతులపాడు ఘటనపై హెచ్ఆర్ఎఫ్ ఆందోళన





**భద్రాద్రి జిల్లా బ్యూరో, జూలై 26 (వార్త సంధ్య) :** అశ్వాపురం మండలం మనుబోతులపాడు గ్రామ పంచాయతీ పరిధిలోని కోయ ఆదివాసి మహిళలపై దాడికి పాల్పడిన అటవీ శాఖ అధికారులపై ఎస్సీ, ఎస్టీ (అత్యాచారాల నిరోధక) చట్టం కింద కేసులు నమోదు చేయాలని మానవ హక్కుల వేదిక డిమాండ్ చేసింది. ఈ నెల 17న జరిగిన ఘటనపై ఆదివారం మానవ హక్కుల వేదిక ఐదుగురు సభ్యులతో కూడిన నిజ నిర్ధారణ బృందం బాధితులను కలిసి వివరాలు సేకరించింది. బృందం తెలిపిన వివరాల ప్రకారం, మనుబోతులపాడు జీపీ పరిధిలోని పొడియం నాగేశ్వరరావు గుంపు హ్యాంలెట్‌లో 23 కోయ ఆదివాసి కుటుంబాలు దశాబ్దాలుగా నివసిస్తూ పోడు భూముల్లో వ్యవసాయం చేసుకుంటున్నాయి. అయితే, వారికి రెవెన్యూ పట్టాలు లేదా అటవీ హక్కుల చట్టం కింద హక్కు పత్రాలు ఇప్పటికీ ఇవ్వలేదని పేర్కొంది. ఇటీవల అటవీ శాఖ ప్లాంటేషన్ పనుల పేరుతో సిబ్బంది జేసీబీలు, లారీలతో గ్రామానికి చేరుకుని వ్యవసాయ భూముల్లో మొక్కలు నాటే ప్రయత్నం చేశారని, దీనిని అడ్డుకున్న ఆదివాసి మహిళలపై దాడి జరిగిందని బాధితులు ఆరోపించారని బృందం వెల్లడించింది. ఈ ఘటనలో పలువురు మహిళలు గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందినట్లు తెలిపింది. దాడిపై ఫిర్యాదు చేసేందుకు బాధితులు అశ్వాపురం పోలీస్ స్టేషన్‌కు వెళ్లినా, ఫిర్యాదు స్వీకరించలేదని, రిసీవ్డ్ కాపీ కూడా ఇవ్వలేదని వారు వాపోయినట్లు మానవ హక్కుల వేదిక పేర్కొంది. అలాగే, ఐటీడీఏ అధికారులను ఆశ్రయించినప్పుడు కూడా తమకు ఆశించిన న్యాయం జరగలేదని బాధితులు తెలిపినట్లు వెల్లడించింది.

**మానవ హక్కుల వేదిక డిమాండ్లు**

దాడికి పాల్పడిన అటవీ శాఖ సిబ్బందిపై ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం కింద క్రిమినల్ కేసులు నమోదు చేయాలి. 2006 అటవీ హక్కుల చట్టం ప్రకారం పోడు సాగు చేస్తున్న అర్హులైన ఆదివాసులకు శాశ్వత భూ హక్కు పట్టాలు మంజూరు చేయాలి. బాధితుల ఫిర్యాదు స్వీకరించేందుకు నిరాకరించిన పోలీసు అధికారిపై తక్షణ చర్యలు తీసుకోవాలి. ఈ నిజ నిర్ధారణ బృందంలో మానవ హక్కుల వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. ఎస్. తిరుపతయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షుడు బదావత్ రాజు, ఖమ్మం జిల్లా కన్వీనర్ ఆదినారాయణ, వి. దిలీప్, సదానందం పాల్గొన్నారు.

# అక్రమ మైనింగ్‌పై చర్యలు తీసుకోవాలి
## జూలై 27 కలెక్టరేట్ ముట్టడికి భారతీయ గోర్ బంజారా పోరాట సమితి మద్దతు



**భద్రాద్రి జిల్లా బ్యూరో, జూలై 26 (వార్త సంధ్య) :** తోగూడెం గ్రామపంచాయతీ పరిధిలో జరుగుతున్న అక్రమ మైనింగ్‌పై ప్రభుత్వం, సంబంధిత అధికారులు కఠిన చర్యలు తీసు కోవాలని భారతీయ గోర్ బంజారా పోరాట సమితి వైరా ఇంచార్జ్ గణేష్ నాయక్ డిమాండ్ చేశారు. జూలూరుపాడు మండల కేంద్రంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. అక్రమ మైనింగ్ వల్ల ప్రభుత్వానికి ఆదాయ నష్టం వాటిల్లడంతో పాటు ప్రకృతి సంపద, అడవులు, నీటి వనరులు దెబ్బతింటున్నాయని ఆయన అన్నారు. ప్రజలు పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ అధికారులు ఆశించిన స్థాయిలో స్పందించడం లేదని విమర్శించారు. అక్రమ మైనింగ్‌పై స్వతంత్ర విచారణ జరిపి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. సేవాలాల్ సేన ఆధ్వర్యంలో ఈ నెల 27న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్ (ఐడీఓసీ) వద్ద నిర్వహించే కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమానికి భారతీయ గోర్ బంజారా పోరాట సమితి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు గణేష్ నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొంటారని చెప్పారు. ఈ సమావేశంలో నరసింహారావు నాయక్, నాగరాజు నాయక్, జగ్గయ్య నాయక్, బానోత్ రవి, బాదావత్ వీరు నాయక్, తేజావత్ నరసింహ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# టీబీజీకేఎస్‌లో చేరిన పీవీకే-5 సూపర్‌వైజర్లు
## కండువా కప్పి ఆహ్వానించిన ఎంపీ వద్దిరాజు రవిచంద్ర




**భద్రాద్రి కొత్తగూడెం, జూలై 26 (వార్త సంధ్య) :** సింగరేణి కొత్తగూడెం ఏరియా పీవీకే-5కు చెందిన పలువురు సూపర్‌వైజర్లు (ఓవర్‌మెన్స్) ఆదివారం తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీబీజీకేఎస్)లో చేరారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీ వద్దిరాజు రవిచంద్ర వారికి పార్టీ కండువాలు కప్పి సంఘంలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నూతనంగా చేరిన సూపర్‌వైజర్లు మాట్లాడుతూ, సింగరేణి కార్మికుల సంక్షేమం, హక్కుల పరిరక్షణలో టీబీజీకేఎస్ కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సంఘం ఆధ్వర్యంలో చురుకుగా పనిచేస్తామని తెలిపారు. అలాగే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో సింగరేణి కార్మికుల సంక్షేమానికి అనేక చర్యలు చేపట్టారని గుర్తు చేశారు. టీబీజీకేఎస్‌లో చేరిన వారిలో గోల్కొండ నవీన్, ఎస్.కే. అలీమ్, సబ్బని వినీత్, వసీమ్, అజీజ్ ఉన్నారు. కార్యక్రమంలో టీబీజీకేఎస్ ముఖ్య ప్రధాన కార్యదర్శి కాపు కృష్ణ, వైస్ ప్రెసిడెంట్ గడప రాజయ్య, సంయుక్త కార్యదర్శి వసికర్ల కిరణ్, సెంట్రల్ కమిటీ సభ్యులు బోరింగ్ శంకర్, ఈశ్వర్, వెంకటేష్, సూరజ్, అశోక్, రాములు, అన్వర్, వల్లల రాయలింగు, కోటేశ్వరరావు, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# రైతు వేదికల్లో విత్తన మేళా
## - రైతు ముంగిట నాణ్యమైన విత్తనాలు



**హైదరాబాద్ సిటీ ప్రతినిధి (వార్త సంధ్య) జూలై 26. :** వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల జూలై 27 నుంచి 29 వరకు తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాల ప్రతి మండల కేంద్రంలోని రైతు వేదికల్లో విత్తన మేళా నిర్వహించనున్నారు. ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకొని తక్కువ నీటితో సాగుకు అనువైన ప్రత్యామ్నాయ పంటల సాగును ప్రోత్సహించేందుకు ప్రతి రైతు వేదికలో 4 నుంచి 5 ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేసి, నాణ్యమైన విత్తనాలను రైతులకు అందుబాటులో ఉంచనున్నారు. ఈ విత్తన మేళాలో ప్రొఫెసర్ జయ శంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మిల్లెట్స్ రీసెర్చ్ ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆయిల్‌సీడ్స్ రీసెర్చ్ కృషి విజ్ఞాన కేంద్రాల శాస్త్రవేత్తలు పాల్గొని రైతులకు పంటల ఎంపిక, సాగు విధానాలు, వాతావరణ పరిస్థితులకు అనుగుణ మైన వ్యవసాయ పద్ధతులపై శాస్త్రీయ సలహాలు, సూచనలు అందిస్తారు. ఆయా విశ్వవిద్యాలయాలు, పరి శోధనా సంస్థలు సిఫారసు చేసిన నాణ్యమైన విత్తనాలు కూడా ప్రత్యేక కౌంటర్లలో అందుబాటులో ఉంటాయి. అదేవిధంగా వ్యవసాయ విస్తరణ అధికారులు మండల వ్యవసాయ అధికారులు సహాయ వ్యవసాయ సంచాలకులు , జిల్లా వ్యవసాయ అధికారులు లు, ఉద్యాన శాఖ అధికారులు రైతులకు పంటల ఎంపిక, విత్తనాల ఎంపిక, సాగు విధానాలు, నీటి యాజమాన్యంపై అవసరమైన మార్గదర్శకత్వాన్ని అందిస్తారు. రాష్ట్రంలోని రైతులందరూ తమ సమీప రైతు వేదికలో నిర్వహించే విత్తన మేళాలో అధిక సంఖ్యలో పాల్గొని, శాస్త్రవేత్తలు మరియు వ్యవసాయ అధికారుల సూచనల మేరకు తమ ప్రాంతానికి అనువైన పంటలను ఎంపిక చేసుకొని, నాణ్యమైన విత్తనాలను కొనుగోలు చేసి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ సంచాలకులు తెలిపారు

డాక్టర్ బి. గోపి, ఐఏఎస్ వ్యవసాయ సంచాలకులు వ్యవసాయ శాఖ, తెలంగాణ రాష్ట్రం

# పాల్వంచలో ఘనంగా బోనాల మహోత్సవాలు
## ప్రత్యేక పూజల్లో పాల్గొన్న కొత్వాల శ్రీనివాసరావు, కార్పొరేటర్ విమలాదేవి దంపతులు



**భద్రాద్రి జిల్లా బ్యూరో, జూలై 26 (వార్త సంధ్య) :** పాత పాల్వంచలోని 46వ డివిజన్ పరిధిలో రజక బజారులో ఉన్న శ్రీ విజయ శాంభవి అమ్మవారి దేవాలయంలో ఆదివారం ఆషాఢ మాస బోనాల మహోత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు, బోనాల సమర్పణ, శోభాయాత్రలు నిర్వహించగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీసీఎంఎస్ మాజీ చైర్మన్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్, పాల్వంచ సొసైటీ అధ్యక్షుడు కొత్వాల శ్రీనివాసరావు, ఆయన సతీమణి, 46వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి దంపతులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి బోనం సమర్పించారు. అనంతరం భక్తులతో కలిసి బోనాల ఊరేగింపులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్వాల శ్రీనివాసరావు మాట్లాడుతూ, జగన్మాత శ్రీ విజయశాంభవి అమ్మవారి ఆశీస్సులు సకల జనావళిపై ఉండాలని, రాష్ట్ర ప్రజలు సుఖశాంతులు, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. భక్తి, విశ్వాసంతో అమ్మవారిని కొలిస్తే ఆమె అనుగ్రహం అందరికీ లభిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో బోనాల ఉత్సవాల నిర్వాహకులు, ఆలయ కమిటీ సభ్యులు, మహిళలు, యువకులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేశారు.

# గూడెంలో ఘనంగా కాంగ్రెస్ ఎస్సీ సెల్ నూతన కమిటీల పదవీ స్వీకారం





**భద్రాద్రి జిల్లా బ్యూరో, జూలై 26 (వార్త సంధ్య) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ నూతన కార్యవర్గ కమిటీల పదవీ స్వీకార మహోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, ఎస్సీ సెల్ రాష్ట్ర చైర్మన్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, డీసీసీ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్నతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి చేర్చే బాధ్యత నూతన కమిటీలపై ఉందని అన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి క్షేత్రస్థాయిలో చురుకుగా పనిచేస్తూ పార్టీని మరింత బలోపేతం చేయాలని సూచించారు. జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు గద్దల రమేష్ మాట్లాడుతూ, పార్టీ బలోపేతంతో పాటు ఎస్సీ వర్గాల అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తామని తెలిపారు. కార్యక్రమంలో నూతనంగా నియమితులైన కమిటీ సభ్యులు పదవీ బాధ్యతలు స్వీకరించగా, వారికి నాయకులు అభినందనలు తెలియజేశారు.

# వెంకటాయి తండాలో ఘనంగా తీజ్ వేడుకలు.. పాల్గొన్న ఎమ్మెల్యే జారే ఆదినారాయణ





**చంద్రుగొండ, ప్రతినిధి జూలై 26 (వార్త సంధ్య) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం వెంకటాయి తండాలో బంజారా సంప్రదాయమైన తీజ్ పండుగను అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ పాల్గొని ఘనంగా నిర్వహించారు. గోధుమ మొలకల (తీజ్) బుట్టలకు ప్రత్యేక పూజలు చేసి, ఊరేగింపు అనంతరం నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్నారు. బంజారా మహిళలతో కలిసి సంప్రదాయ లేంగీ నృత్యాలు చేస్తూ వేడుకల్లో సందడి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, బంజారా సంస్కృతి, సంప్రదాయాలు సమాజానికి ఆదర్శమని, వాటిని భావితరాలకు అందించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. తీజ్ పండుగ అందరి జీవితాల్లో సుఖసంతోషాలు నింపాలని, సమృద్ధిగా వర్షాలు కురిసి రైతులకు మంచి పంటలు పండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో తండా పెద్దలు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక అధికారులు, తండా ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా విద్యార్థుల విజయం

**మాజీ విద్యార్థి సంఘ నేత లింగాల రవికుమార్**

**కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా విద్యార్థుల చారిత్రాత్మక పోరాట విజయం అని బిఆర్ అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు మాజీ విద్యార్థి సంఘ నేత లింగాల రవికుమార్ అన్నారు**




**హైదరాబాద్ సిటీ ప్రతినిధి(వార్త సంధ్య) జూలై 26.:** నీట్ పేపర్ లీకేజీ తో విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్న లోపభూయిష్ట విధానాలకు వ్యతిరేకంగా లక్షలాది మంది విద్యార్థులు వీరోచితంగా పోరాడారని ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆమరణ నిరాహార దీక్ష చేపట్టిన సోనం వాంగ్ చుక్ కాక్రోచ్ జనతా పార్టీ నాయకుడు అభిజిత్ దీప్కే విద్యార్థి సంఘాలు పలు రాజకీయ పార్టీల నేతలు విద్యా ఉద్యోగ ప్రజా సంఘాల నాయకులు వివిధ వర్గాల ప్రముఖులు ఈ ఉద్యమంలో భాగ స్వాములై ప్రజాస్వామ్యాన్ని గెలిపించేందుకు ఉద్యమించారని లింగాల అన్నారు ప్రభుత్వాధినేతలు జవాబుదారీతనం నిబద్ధత కోల్పోతే ప్రజాగ్రహానికి గురికాక తప్ప దని ఈ ఉద్యమం నిరూపించిందని రవికుమార్ అన్నారు ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా విద్యా వ్యవస్థ పారదర్శకత ప్రక్షాళనకు దోహద పడుతుందని లింగాల అభిప్రాయపడ్డారు విద్యార్థులపై అమానుషంగా లాఠీ ఛార్జ్ చేసిన బాధ్యులపై చర్యలు తీసుకోవాలని విద్యార్థులపై కేసులు ఎత్తివేసి నష్టపరిహారం ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని రవికుమార్ డిమాండ్ చేశారు

# వైభవంగా శ్రీ కైత్లాపూర్ ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహోత్సవం బోనాలు



**వార్తా సంధ్య కూకట్‌పల్లి :**ఆషాఢ మాస బోనాల సందర్భంగా శ్రీ శ్రీ శ్రీ కైలాపూర్ ఎల్లమ్మ తల్లి అమ్మవారి 6వ కళ్యాణ మహోత్సవం మరియు శ్రీ పెద్దమ్మ తల్లి బోనాల మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపకులు సంతోష్ కుమార్ ఆహ్వానం మేరకు రాష్ట్ర బీజేపీ సీనియర్ నాయకులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ఈ పవిత్ర కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులతో కలిసి అమ్మవారి కృపాకటాక్షాలు పొందారు. అనంతరం వడ్డేపల్లి రాజేశ్వరరావు ఆలయ నిర్వాహకులను అభినందిస్తూ, ఆషాఢ మాస బోనాలు మన తెలంగాణ సంస్కృతి, సంప్రదాయా లకు ప్రతీక అని పేర్కొన్నారు. అమ్మవారి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరూ సుఖశాంతులు, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావును ఘనంగా సన్మానించారు. ఈ వేడుకల్లో ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక ప్రముఖులు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

# రక్తదానం చేసిన ప్రతి హృదయం.. ఓ ప్రాణానికి జీవనాధారం.. జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే..






**హైదరాబాద్ సిటీ ప్రతినిధి (వార్త సంధ్య) జూలై 26. :** తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారులకు అండగా నిలిచేందుకు ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా నేడు జూబ్లీహిల్స్ నియోజకవర్గం లోని రహ్మత్‌నగర్ మస్జిద్ గడ్డలోని జమా మజీద్ మహమ్మదీయ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం రక్తదాన శిబిరం ఘనంగా నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వి. నవీన్ యాదవ్ హాజరై శిబిరాన్ని ప్రారంభించారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రక్తదానం మహాదానం అని, ఒక్క యూనిట్ రక్తం ఒక ప్రాణాన్ని కాపాడగలదని అన్నారు..

ముఖ్యంగా తలసేమియా బాధిత చిన్నారులకు తరచూ రక్తం అవసరమవుతుందని, ప్రతి ఆరోగ్యవంతుడు స్వచ్ఛందంగా రక్తదానం చేసి మానవతా సేవలో భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు.. ఈ రక్తదాన శిబిరంలో పలువురు యువకులు, స్వచ్ఛంద సేవకులు పాల్గొని రక్తదానం చేశారు.. వారికి ఎమ్మెల్యే సర్టిఫికెట్లను అందజేసి అభినందనలు తెలిపారు.. కార్యక్రమ నిర్వాహకులు ఎమ్మెల్యే వి. నవీన్ యాదవ్ కి కృతజ్ఞతలు తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు మనోజ్ , మజీద్ ప్రధాన నిర్వాహకులు ఎం.ఏ. మన్నాన్ ఖాద్రి చిష్టీ గారు, అబ్దుల్ ఆదిల్.. అంజద్ భాయ్.. హర్షద్ భాయ్, నజర్ భాయ్, యూత్ అసోసియేషన్ సభ్యులు, స్థానికులు,యువత పాల్గొన్నారు..

# ఉత్తర తెలంగాణకు గేమ్‌చేంజర్.. రూ.2,278.14 కోట్లతో ఆదిలాబాద్ జాయింట్ యూజర్ ఎయిర్‌ఫీల్డ్‌కు గ్రీన్ సిగ్నల్ - మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి

**2,009.23 ఎకరాల్లో ఎయిర్‌ఫీల్డ్, సివిల్ ఏవియేషన్, కార్గో, ఎంఆర్‌ఓ సదుపాయాల ఏర్పాటు**

**ఉత్తర తెలంగాణలో పారిశ్రామిక, పర్యాటక, కార్గో, రక్షణ రంగాలకు భారీ ఊతం**

**వేలాది మంది యువతకు ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి అవకాశాలు**

**2026 డిసెంబర్ 31 నాటికి భూసేకరణ, మౌలిక వసతుల మార్పిడి పనులు పూర్తి చేయాలని ఆదేశాలు**

**సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో ఉత్తర తెలంగాణ అభివృద్ధిలో మరో చారిత్రక అడుగు: ఆర్ అండ్ బి శాఖమంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి**



**హైదరాబాద్ సిటీ ప్రతినిధి (వార్త సంధ్య) జూలై 26 :** ఉత్తర తెలంగాణ అభివృద్ధికి మరో కీలక అడుగు పడిందని రాష్ట్ర రోడ్లు భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ఆదిలాబాద్‌లో ప్రతిష్ఠాత్మక జాయింట్ యూజర్ ఎయిర్‌ఫీల్డ్ ఏర్పాటుకు రూ. 2,278.14 కోట్ల పరిపాలనా అనుమతి మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. ఈ ప్రాజెక్టు కోసం మొత్తం 2,009.23 ఎకరాల భూమిని సేకరించనున్నట్లు మంత్రి వెల్లడించారు. ఇందులో 1,609.23 ఎకరాలు భారత వైమానిక దళం లి అవసరాల కోసం, లి400 ఎకరాలు సివిల్ ఏవియేషన్ ఎన్‌క్లేవ్, ఎంఆర్‌ఓ , కార్గో టెర్మినల్, హ్యాంగర్లు, భవిష్యత్ విస్తరణ అవసరాల కోసం కేటాయించనున్నట్లు తెలిపారు. భూసేకరణతో పాటు ఇప్పటికే ఉన్న రహదారుల మళ్లింపు, 765 కేవీ హైటెన్షన్ విద్యుత్ లైన్ల తరలింపు, వాగుల మళ్లింపు, మిషన్ భగీరథ తాగునీటి పైప్‌లైన్ల మార్పు, విద్యుత్ స్తంభాల తొలగింపు వంటి అన్ని అనుబంధ పనులకు అవసరమైన నిధులను కూడా ఈ పరిపాలనా అనుమతిలో భాగంగా కేటాయించినట్లు మంత్రి వివరించారు. ఆదిలాబాద్ జాయింట్ యూజర్ ఎయిర్‌ఫీల్డ్ రాష్ట్రానికి వ్యూహాత్మకంగా అత్యంత కీలకమైన ప్రాజెక్టు అని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. భారత వైమానిక దళం, ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా సంయుక్తంగా అభివృద్ధి చేయనున్న ఈ ఎయిర్‌ఫీల్డ్ వల్ల ఉత్తర తెలంగాణలో పారిశ్రామికా భివృద్ధి, పెట్టుబడులు, కార్గో రవాణా, పర్యాటకం, రక్షణ రంగా లకు విశేష ఊతం లభించడంతో పాటు వేలాది మంది యువతకు ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి అవకాశాలు ఏర్పడతాయని అన్నారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో కేంద్ర రక్షణ మంత్రిత్వ శాఖ, పౌర విమానయాన మంత్రిత్వ శాఖ, ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియాతో నిరంతర సమన్వయం ఫలితంగానే ఈ ప్రాజెక్టు వేగంగా ముందుకు సాగుతోందని మంత్రి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం భూసేకరణ వ్యయంతో పాటు అన్ని అడ్డంకుల తొలగింపు ఖర్చును కూడా భరిస్తోందని చెప్పారు.ప్రభుత్వ ఆదేశాల మేరకు భూసేకరణతో పాటు రహదారులు, విద్యుత్ లైన్లు, ఇతర మౌలిక వసతుల మార్పిడి పనులను 2026 డిసెంబర్ 31 నాటికి పూర్తి చేయాలని జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించినట్లు మంత్రి వెల్లడించారు. ప్రాంతీయ సమతుల అభివృద్ధే సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వ లక్ష్యమని, ఆదిలాబాద్ జాయింట్ యూజర్ ఎయిర్‌ఫీల్డ్ ఉత్తర తెలంగాణ అభివృద్ధికి గేమ్‌చేంజర్‌గా నిలుస్తుందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు.

# చర్లపల్లి పీఎస్‌లో దివ్యాంగుడికి తీరని అవమానం

## వార్త సంధ్య ప్రత్యేక కథనం

**హైదరాబాద్/చర్లపల్లి, వార్త సంధ్య:** రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు చేరువగా ఉండే "ఫ్రెండ్లీ పోలీసింగ్" విధానాన్ని అమలు చేస్తున్నామని చెబుతోంది. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారుడిని గౌరవంగా చూసి, సత్వర న్యాయం అందించాలని ఉన్నతాధికారులు తరచూ ఆదేశాలు జారీ చేస్తున్నారు. ముఖ్యంగా మహిళలు, వృద్ధులు, దివ్యాంగులు వంటి బలహీన వర్గాలకు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వాలని పోలీసు శాఖ చెబుతోంది. అయితే క్షేత్రస్థాయిలో మాత్రం పరిస్థితి అందుకు భిన్నంగా ఉందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. తాజాగా చర్లపల్లి పోలీస్ స్టేషన్‌లో చెవిటి, మూగ దివ్యాంగుడికి ఎదురైన అనుభవం పోలీసు వ్యవస్థలోని మానవీయ కోణంపై ప్రశ్నలు లేవనెత్తుతోంది.

### న్యాయం కోసం పోలీస్ స్టేషన్‌కు...


హనుమకొండ జిల్లా విద్యామారుతి నగర్‌కు చెందిన, ప్రస్తుతం చర్లపల్లిలో నివసిస్తున్న కందుకూరి నరేష్ చెవిటి, మూగ దివ్యాంగుడు. 2018లో వరంగల్ జిల్లా కాశిబుగ్గ ప్రాంతానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు మోత్కూరి వెంకటేశ్వర్లు కుమార్తెను వివాహం చేసుకున్నాడు. ఇద్దరూ చెవిటి, మూగ దివ్యాంగులే కావడంతో అన్యోన్యంగా జీవిస్తున్నారు. వీరికి రెండేళ్ల కుమారుడు కూడా ఉన్నాడు. ఇటీవల కుటుంబ విభేదాలు తలెత్తడంతో నరేష్ భార్యను ఆమె తల్లిదండ్రులు తమ ఇంటికి తీసుకెళ్లినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. నాలుగు రోజుల్లో తిరిగి పంపిస్తామని చెప్పినా, వారం రోజులైనా పంపించలేదని, ఫోన్‌లో సంప్రదించగా దుర్భాషలాడుతూ బెదిరించారని ఆరోపించారు. దీంతో తన భార్య, కుమారుడిని తిరిగి తన వద్దకు చేర్చాలని, చట్టపరమైన రక్షణ కల్పించాలని కోరుతూ నరేష్ శనివారం ఉదయం చర్లపల్లి పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించాడు.


### నాలుగు సార్లు ఫిర్యాదు రాయించినా కేసు నమోదు కాలేదా..?

బాధిత కుటుంబ సభ్యుల కథనం ప్రకారం, నరేష్ ఇచ్చిన ఫిర్యాదును ఎస్ఐ పరిశీలించి "ఇలా కాదు... మళ్లీ రాయండి" అంటూ తిరిగి ఇచ్చారని తెలిపారు. దివ్యాంగుడైన నరేష్ మరోసారి ఫిర్యాదు రాసి సమర్పించినా మళ్లీ సవరణలు చేయాలని చెప్పారని, ఇలా మొత్తం నాలుగు సార్లు ఫిర్యాదు రాయించినప్పటికీ చివరకు కేసు నమోదు చేయలేదని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. చెవిటి, మూగ దివ్యాంగుడికి తన బాధను వివరించుకోవడమే కష్టంగా ఉండే పరిస్థితుల్లో, సహాయం చేయాల్సిన అధికారులు మరింత ఇబ్బందులకు గురిచేయడం బాధాకరమని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

### ఉదయం నుంచి సాయంత్రం వరకు పోలీస్ స్టేషన్‌లోనే...

ఉదయం సుమారు 10 గంటలకు పోలీస్ స్టేషన్‌కు వచ్చిన నరేష్ సాయంత్రం 4 గంటల వరకు అక్కడే నిరీక్షించాల్సి వచ్చిందని కుటుంబ సభ్యులు తెలిపారు. మొదట సంబంధిత అధికారి లేరని, తర్వాత మరో అధికారికి ఫిర్యాదు అప్పగించినా ఎలాంటి నిర్ణయం


Date:- 25/07/26
to
The station House obficer
Charlapally Police station,
Telangana
Respected sir,
sub:- complaint against my Fathe-in-law (mr. mothukuri venkateswarlu),
Regarding:- Mental Harassment Illegel Interference In my marital Life, and preventintion From meeting my wife and minor son
I Am kandukuri Naresh (Deaf and Dumb)
s/o kandukari satyanarayana occupatpation: private Employee at ECIL, Hyderabad,
* my wibe and I were married in April 2018 and Lived Happily together for Nearly seven years,
* in 2024, we were blessed with a baby boy.


Date: 25/07/2026,
Charlapally.
To,
The Station House Officer,
Charlapally Police Station,
Malkajgiri Police Commissionerate,
Telangana.
Respected Sir,
Sub: Complaint against my Father-in-law (Mr. Mothukuri Venkateswarlu), mother-in-law (Mrs. Laxmi) and Sister-in-law(Ms. Vaishnavi), Regarding Physical Assault, Mental Harassment, Illegal Interference in my Marital Life, and Prevention from Meeting My Wife and Minor Son
I, the undersigned bring the following few lines for your kind consideration and necessary action.
I, **Kandukuri Naresh (deaf and Dumb)** S/o Kandukuri Satyanarayana, Permanent Address: H. No. 2-75/14, Jammikunta, Karimnagar, Pin code 505122. Current Address: H. No. 2-3-75/262, Vidya Maruthi Nagar, China Cherlapally Mobile: 9848767453 / 8121279717 (ONLY SMS/WHATSAPP),Occupation: Private Employee at ECIL, Hyderabad.
I, respectfully submit, your immediate intervention and protection regarding continuous harassment, physical assault, mental cruelty, and unlawful separation from my wife and minor son. Both my wife, Kandukuri Bhargavi, and I are deaf and Dum. The facts of my complaint are as follows:
- My wife and I were married in April 2018 and lived happily together for nearly seven years.
- In 2024, we were blessed with a baby boy.

తీసుకోలేదని చెబుతున్నారు. మొదట ఈ వ్యవహారం తమ పోలీస్ స్టేషన్ పరిధిలోకి రాదని చెప్పారని, అనంతరం కుటుంబ వివాదమని పేర్కొంటూ కేసు నమోదు చేయకుండా కాలయాపన చేశారని ఆరోపిస్తున్నారు.

### "ఏ కేసు పెట్టాలో మీరే చెప్పండి"... ఎస్ఐ సమాధానంపై విమర్శలు

ఈ ఘటనపై వార్తాసంధ్య ప్రతినిధి సంబంధిత ఎస్ఐని ఫోన్‌లో సంప్రదించి, "చెవిటి, మూగ దివ్యాంగుడు తన కుటుంబ సమస్యపై ఫిర్యాదు చేసేందుకు మీ పోలీస్ స్టేషన్‌కు వచ్చాడని సమాచారం. అయితే ఎందుకు కేసు నమోదు చేయలేదు?" అని ప్రశ్నించారు.దీనికి స్పందించిన ఎస్ఐ, "అతను ఇచ్చిన అప్లికేషన్‌కు ఏ కేసు పెట్టాలో మీరే చెప్పండి... మీరు చెప్పండి ఏ కేసు పెట్టాలో... అదే పెడతాను" అని బదులిచ్చినట్లు వార్తాసంధ్య ప్రతినిధి తెలిపారు. ఒక ఫిర్యాదు చట్టపరంగా ఏ నేర పరిధిలోకి వస్తుందో నిర్ణయించడం దర్యాప్తు అధికారుల బాధ్యత. అలాంటి అంశంపై పాత్రికేయుడినే "ఏ కేసు పెట్టాలి?" అని ఎదురు ప్రశ్నించడం పోలీసు అధికారుల బాధ్యతాయుత వ్యవహారశైలిపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. అంతేకాకుండా, "మా దగ్గర ట్రాన్స్‌లేటర్లు లేరు... ఈ కేసు మేము తీసుకోము... మీ కుటుంబ సభ్యులే మాట్లాడుకుని పరిష్కరించుకోండి" అని సూచించినట్లు బాధిత కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు.

### సాయంత్రం వచ్చిన సీఐ... "ఉమెన్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లండి"

సాయంత్రం 4 గంటల ప్రాంతంలో చర్లపల్లి సీఐ పోలీస్ స్టేషన్‌కు వచ్చిన తర్వాత బాధితుడి సమస్యను వివరించగా, "మీరు ఉమెన్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లి అక్కడ ఫిర్యాదు చేయండి" అని సూచించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు పోలీస్ స్టేషన్‌లో వేచి ఉన్న దివ్యాంగుడికి చివరకు కేసు నమోదు చేయకుండా మరో పోలీస్ స్టేషన్‌కు వెళ్లాలని సూచించడం పట్ల బాధిత కుటుంబ సభ్యులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.

### జీరో ఎఫ్ఐఆర్ అమలు కాలేదా..?

భారత చట్టాల ప్రకారం ఏ పోలీస్ స్టేషన్‌లోనైనా ఫిర్యాదు స్వీకరించి, అవసరమైతే సంబంధిత పోలీస్ స్టేషన్‌కు బదిలీ చేసే 'జీరో ఎఫ్ఐఆర్' విధానం అమల్లో ఉంది. అయితే ఈ కేసులో ఆ విధానాన్ని ఎందుకు అమలు చేయలేదనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఫిర్యాదు స్వీకరించి, అవసరమైతే సంబంధిత మహిళా పోలీస్ స్టేషన్‌కు బదిలీ చేసే అవకాశం ఉన్నప్పటికీ అలా ఎందుకు చేయలేదనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

### దివ్యాంగుడికి ప్రత్యేక సహకారం ఎక్కడ..?

దివ్యాంగుల హక్కుల పరిరక్షణ చట్టం ప్రకారం ప్రభుత్వ శాఖలు, ప్రజా సేవా సంస్థలు దివ్యాంగులకు అవసరమైన సహాయం, సౌకర్యాలు కల్పించాల్సిన బాధ్యత ఉంది. చెవిటి, మూగ వ్యక్తి తన సమస్యను స్వయంగా వివరించలేని పరిస్థితిలో సైన్ లాంగ్వేజ్ తెలిసిన వ్యక్తి లేదా కుటుంబ సభ్యుల సహాయంతో ఫిర్యాదు స్వీకరించి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాల్సిందని న్యాయవర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

### ఫ్రెండ్లీ పోలీసింగ్ నినాదమేనా..?

సోషల్ మీడియా పోస్టులు, ప్రచార కార్యక్రమాల్లో "ప్రజల కోసం పోలీసులు", "ఫ్రెండ్లీ పోలీసింగ్" అనే నినాదాలు వినిపిస్తున్నా... న్యాయం కోసం వచ్చిన ఒక దివ్యాంగుడు గంటల తరబడి పోలీస్ స్టేషన్‌లో నిరీక్షించి, నాలుగు సార్లు ఫిర్యాదు రాసి, చివరకు కేసు నమోదు కాకుండా వెనుదిరగాల్సి వస్తే సామాన్య ప్రజల్లో పోలీసు వ్యవస్థపై నమ్మకం ఎలా పెరుగుతుందనే ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి.

### ఉన్నతాధికారులు విచారణ జరిపిస్తారా..?

ఈ ఘటనలో బాధిత కుటుంబం చేసిన ఆరోపణలు వాస్తవమైతే, ఇది కేవలం ఒక కుటుంబ వివాదం మాత్రమే కాదు... దివ్యాంగుల పట్ల ప్రభుత్వ వ్యవస్థ వ్యవహరించే తీరుకు సంబంధించిన అంశంగా మారుతోంది.

### దివ్యాంగుడి ఫిర్యాదు ఎందుకు స్వీకరించలేదు?

### నాలుగు సార్లు ఫిర్యాదు ఎందుకు రాయించారు?

### జీరో ఎఫ్ఐఆర్ ఎందుకు నమోదు చేయలేదు?

"ట్రాన్స్‌లేటర్లు లేరు" అనడం పోలీసుల బాధ్యత నుంచి తప్పించుకోవడమేనా?

ఉదయం నుంచి సాయంత్రం వరకు నిరీక్షించిన బాధితుడికి చివరకు మరో స్టేషన్‌కు వెళ్లాలని చెప్పడం సరైన విధానమేనా? అనే అంశాలపై రాచకొండ పోలీస్ కమిషనర్, డీసీపీ, ఏసీపీ స్థాయి అధికారులు విచారణ జరిపి వాస్తవాలను వెలికితీయాలని ప్రజా సంఘాలు, స్థానికులు కోరుతున్నారు.

# లైట్ తీసుకున్నారో ప్రాణాలే పోతాయ్ 5 ప్రమాదకరమైన కాలేయ వ్యాధులు ఇవే



కాలేయం శరీరంలోని అతి ముఖ్యమైన అవయవాలలో ఒకటి.. ఇది అనేక ముఖ్యమైన విధులను నిర్వహిస్తుంది. శరీరంలోని విషాలను తొలగిస్తుంది.. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది.. రక్తం గడ్డకట్టడాన్ని నియంత్రిస్తుంది.. ప్రోటీన్లను సంశ్లేషణ చేస్తుంది.. ఆహారాన్ని జీర్ణం చేయడంలో సహాయపడే రసాయనాలను ఉత్పత్తి చేస్తుంది. కాలేయం శరీరంలోని అతి ముఖ్యమైన అవయవాలలో ఒకటి.. ఇది అనేక ముఖ్యమైన విధులను నిర్వహిస్తుంది. శరీరంలోని విషాలను తొలగిస్తుంది.. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది.. రక్తం గడ్డకట్టడాన్ని నియంత్రిస్తుంది.. ప్రోటీన్లను సంశ్లేషణ చేస్తుంది.. ఆహారాన్ని జీర్ణం చేయడంలో సహాయపడే రసాయనాలను ఉత్పత్తి చేస్తుంది. జీర్ణక్రియ, నిర్విషీకరణ, జీవక్రియలో ప్రధానమైన కాలేయం అనారోగ్యానికి గురైనప్పుడు లేదా దెబ్బతిన్నప్పుడు, ఆరోగ్యం క్షీణించడం ప్రారంభమవుతుంది.. అనేక కొత్త వ్యాధులు అభివృద్ధి చెందడం ప్రారంభమవుతుంది.. ఇది జీవితానికి ముప్పు కలిగిస్తుంది. సకాలంలో చికిత్స చేయకపోతే ప్రాణాంతకం కూడా కావొచ్చు.. మనం మన ఆరోగ్యాన్ని కాపాడుకోవాలనుకుంటే, మనం కాలేయ ఆరోగ్యాన్ని అన్ని విధాలుగా జాగ్రత్తగా చూసుకోవాలి. అయితే.. ప్రమాదకరమైన 5 కాలేయ వ్యాధులు ఏమిటి..? ఆరోగ్య నిపుణులు ఏం చెబుతున్నారు.. ఈ వివరాలను తెలుసుకోండి..

### అత్యంత ప్రమాదకరమైన కాలేయ (లివర్) వ్యాధులు ఇవే..

**లివర్ సిర్రోసిస్:**

సిర్రోసిస్ అంటే కాలేయ కణజాలంపై విస్తృతమైన మచ్చలు ఏర్పడటం.. దీర్ఘకాలిక మద్యపానం లేదా హెపటైటిస్ వంటి పరిస్థితుల వల్ల కలిగే దీర్ఘకాలిక నష్టం దీనికి కారణం.. ఆరోగ్యకరమైన కణాల స్థానంలో మచ్చ కణజాలం రావడంతో, కాలేయ పనితీరు తగ్గుతుంది.. దీని వలన అలసట, వాపు, కామెర్లు.. అంతర్గత రక్తస్రావం వంటి లక్షణాలు కనిపిస్తాయి. దాని అధునాతన దశలలో.. సిర్రోసిస్ కాలేయ వైఫల్యం లేదా కాలేయ క్యాన్సర్‌కు దారితీస్తుంది.

**హెపటైటిస్ బి, సి:**

హెపటైటిస్ బి, సి ఈ వైరల్ ఇన్ఫెక్షన్లు కాలేయం వాపునకు కారణమవుతాయి.. వెంటనే చికిత్స చేయకపోతే దీర్ఘకాలిక రూపంలోకి వెళ్ళవచ్చు. దీర్ఘకాలిక హెపటైటిస్ బి లేదా సి కాలేయాన్ని సంవత్సరాల తరబడి నిశ్శబ్దంగా దెబ్బతీస్తుంది.. ఇది సిరోసిస్ లేదా కాలేయ క్యాన్సర్‌కు దారితీస్తుంది. ఈ రెండు వైరస్‌లు తల్లి నుండి బిడ్డకు సోకిన రక్తం ద్వారా, అసురక్షిత లైంగిక సంబంధం ద్వారా లేదా ప్రసవ సమయంలో వ్యాపిస్తాయి.

**నాన్-ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ డిసీజ్ :**

నాన్-ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ డిసీజ్.. క్లుప్తంగా చెప్పాలంటే ఆల్కహాల్ తీసుకోకుండా కాలేయంలో అదనపు కొవ్వు పేరుకుపోయినప్పుడు సంభవిస్తుంది. దీనికి కారణాలు ఊబకాయం, మధుమేహం, సరైన ఆహారం లేకపోవడం. నాన్-ఆల్కహాలిక్ స్టీటోహెపటైటిస్ (%చీూూ౧%) అని పిలువబడే దాని తీవ్రమైన రూపంలో.. ఇది సిరోసిస్, కాలేయ వైఫల్యానికి దారితీస్తుంది.

**లివర్ క్యాన్సర్:**

ఈ వ్యాధిని హెపాటోసెల్యులర్ కార్సినోమా అని కూడా అంటారు. హెపటైటిస్ లేదా సిర్రోసిస్ వంటి దీర్ఘకాలిక కాలేయ వ్యాధి ఉన్నవారిలో ఇది తరచుగా అభివృద్ధి చెందుతుంది. కాలేయ క్యాన్సర్ దూకుడుగా ఉంటుంది.. ఆలస్యంగా నిర్ధారణ అయితే, ఆ వ్యక్తి జీవించడం కష్టమవుతుంది. దీని లక్షణాలలో కడుపు నొప్పి, బరువు తగ్గడం, కామెర్లు ఉండవచ్చు.

**తీవ్రమైన కాలేయ వైఫల్యం:**


తీవ్రమైన కాలేయ వైఫల్యం.. ఈ పరిస్థితి చాలా అరుదు.. కానీ ఇది ఎవరికైనా జరిగితే, పరిస్థితి తీవ్రంగా మారుతుంది. దీని ఫలితంగా కాలేయ పనితీరు వేగంగా కోల్పోతుంది. ఇది తరచుగా కొన్ని రోజుల్లోనే కనిపిస్తుంది. ఇది మందుల అధిక మోతాదు (పారాసెటమాల్ వంటివి), వైరల్ ఇన్ఫెక్షన్లు లేదా ఆటో ఇమ్యూన్ వ్యాధుల వల్ల కావచ్చు. మీరు మీ ప్రాణాలను కాపాడుకోవాలనుకుంటే, వెంటనే చికిత్స చేయించుకోవాలి. కాలేయానికి సంబంధించి మీరు ఏదైనా సమస్యతో బాధపడుతుంటే.. వెంటనే వైద్యులను సంప్రదించాలి.. వారు పరీక్షలను సిఫారసు చేసి.. దానికి తగినట్లు వైద్యం అందిస్తారు.

# ఏపీలో సర్ ఎఫెక్ట్ , తొలగించాల్సిన జాబితాలో 44.89 లక్షల ఓట్లు

**రాష్ట్రంలో మృతులు 15.22 లక్షల మంది**

**14.43 లక్షల మంది శాశ్వతంగా తరలి వెళ్లిపోయారు**

**7.37 లక్షల మందికి రెండేసిచోట్ల ఓట్లు**




సర్ గణాంకాలు వెల్లడించిన ఎన్నికల సంఘంఏపీలోని 4,16,27,694 మంది ఓటర్లలో 15.22 లక్షల మంది మృతులు ఉన్నారని ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో (సర్) వెల్లడైంది. మరో 14.43 లక్షల మంది ఇతర నియోజకవర్గాలకు శాశ్వతంగా తరలివెళ్లిపోయారని తేలింది. ఇంకో 7.37 లక్షలమంది రెండేసిచోట్ల పేరు నమోదు చేయించుకున్నారని వెలుగులోకి వచ్చింది. 7.77 లక్షల మంది ఆచూకీ లభ్యం కావట్లేదని ఎన్నికల సంఘం గుర్తించింది. ఇలా మొత్తం 44.89 లక్షల (10.78%) ఓట్లను తొలగించాల్సిన జాబితాలో చేర్చింది.ఈ నెల 31న విడుదల చేసే ముసాయిదా జాబితాలో ఈ పేర్లు ఉండవు. జూన్ 15 నుంచి జులై 24 వరకు ఎన్యూమరేషన్ పత్రాల పంపిణీ, వివరాలు నింపిన పత్రాల సేకరణ, వాటి డిజిటైజేషన్ చేపట్టారు. శుక్రవారం రాత్రి 12 గంటలకు ఈ ప్రక్రియ ముగిసింది. ఆ గణాంకాలు, వివరాలను రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వివేక్ యాదవ్ శనివారం వెల్లడించారు. ప్రధానాంశాలివి.89.22 శాతం పత్రాలే వెనక్కి : ఆంధ్రప్రదేశ్?లో మొత్తం 4,16,27,694 ఓటర్లకు గాను 3,71,38,206 మంది మాత్రమే తమ ఎన్యూమరేషన్ పత్రాలను పూర్తి చేసి బూత్ స్థాయి అధికారులకు (బీఎల్వో) అందజేశారు. ఇది మొత్తం ఓటర్లలో 89.22 శాతం. మిగిలిన 44,89,488 మంది నుంచి పత్రాలు తిరిగి రాలేదు. వీరిలో అధిక శాతం మంది మృతులు, శాశ్వతంగా వలస వెళ్లినవారు, డబుల్ ఎంట్రీలు కలిగినవారు లేదా ఆయా చిరునామాల్లో నివసించని వారేనని ఎన్నికల సంఘం పేర్కొంది.అదే సమయంలో పత్రాలు సమర్పించిన వారిలో 36,68,979 మంది వివరాల్లో లోపాలు ఉన్నట్లు గుర్తించారు. వీరిలో 7,56,695 మంది 2002 నాటి ఓటర్ల జాబితాలోని కుటుంబ సభ్యుల వివరాలతో మ్యాపింగ్ చేయించుకోకపోవడంతో వారిని 'నో మ్యాపింగ్' కేటగిరీలో చేర్చారు. వీరి పేర్లు మాత్రం ముసాయిదా జాబితాలో కొనసాగుతాయి. అనంతరం వారికి నోటీసులు జారీ చేసి, ఎన్నికల సంఘం నిర్దేశించిన 11 రకాల ధ్రువీకరణ పత్రాల్లో ఏదో ఒకటి సమర్పించి మ్యాపింగ్ పూర్తి చేయాల్సి ఉంటుంది. లేకపోతే వారి ఓటు కూడా తొలగించే అవకాశం ఉంది.జులై 31 నుంచి అభ్యంతరాలకు అవకాశం : ఎన్యూమరేషన్ పత్రాలు సమర్పించని వారి వివరాలను రాజకీయ పార్టీల బూత్ లెవల్ ఏజెంట్లకు అందజేయడంతో పాటు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయ వెబ్‌సైట్‌లో కూడా అందుబాటులో ఉంచనున్నారు. ఈ జాబితాపై ఎవరైనా అభ్యంతరాలు లేదా ఆధారాలు సమర్పించాలనుకుంటే జులై 31 నుంచి ఆగస్ట్ 30 వరకు అవకాశం కల్పించారు. విచారణ అనంతరం అర్హత ఉన్నవారి ఓటు హక్కును పునరుద్ధరిస్తామని, అర్హత లేనివారి పేర్లను తుది జాబితా నుంచి తొలగిస్తామని ఎన్నికల సంఘం స్పష్టం చేసింది.జిల్లాల వారీగా పరిశీలిస్తే అల్లూరి సీతారామరాజు జిల్లాలో అత్యధికంగా 6.96 శాతం మృతుల పేర్లు గుర్తించగా, కడప జిల్లాలో 4.19 శాతం ఆచూకీ లభ్యం కాని లేదా చిరునామాల్లో నివసించని ఓటర్లు ఉన్నట్లు తేలింది. తిరుపతి జిల్లాలో 7.05 శాతం మంది శాశ్వతంగా వలస వెళ్లినవారిగా గుర్తించగా, నెల్లూరు జిల్లాలో 2.91 శాతం డబుల్ ఎంట్రీలు నమోదయ్యాయి. ఈ ప్రత్యేక సమగ్ర సవరణతో రాష్ట్ర ఓటర్ల జాబితాను మరింత పారదర్శకంగా, ఖచ్చితంగా రూపొందించడమే ఎన్నికల సంఘం లక్ష్యంగా పేర్కొంది.

# రాష్ట్రంలో రైల్వే కీలక సంస్థల కార్యాలయాలేవి

**ఏపీలో ప్రాంతీయ, ఏరియా, ప్రాజెక్ట్**

**ఆఫీసుల ఏర్పాటు అవసరం**

**ముఖ్యమైన ప్రాజెక్టుల**

**వేగవంతానికి ఇవి అత్యావశ్యకం**

**ఇప్పటికే ఈ అంశంపై రైల్వే బోర్డు**

**ఛైర్మన్‌కు సీఎం చంద్రబాబు లేఖ**




ఏపీలో అమలవుతున్న భారీ రైల్వే ప్రాజెక్టులు మరింత వేగంగా పూర్తయ్యేలా, వాటి పర్యవేక్షణ సమర్థవంతంగా సాగేందుకు రైల్వేశాఖకు చెందిన వివిధ ప్రభుత్వ రంగ సంస్థల ప్రాంతీయ, ఏరియా, ప్రాజెక్టు అమలు కార్యాలయాలను రాష్ట్రంలో ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని కోరుతోంది. ఈ మేరకు సీఎం చంద్రబాబు ఇటీవల రైల్వే బోర్డు ఛైర్మన్‌కు లేఖ రాసి, రాష్ట్రంలో రైల్వే సంస్థల కార్యాలయాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు.రైల్వేశాఖ పరిధిలో రైట్స్, కాంకర్, ఆర్ఎల్‌డీఏ, రైల్‌టెల్, ఐఆర్‌సీటీసీ తదితర ప్రభుత్వ రంగ సంస్థలు ఉన్నాయి. రైల్వే ప్రాజెక్టుల నిర్మాణం, నిర్వహణ, కొత్తవాటికి డిజైనింగ్, డీపీఆర్‌ల తయారీ, ప్రయాణికులకు మరిన్ని వసతుల కల్పన తదితరాలను ఇవి చూస్తాయి. ప్రస్తుతం వీటి కార్యాలయాలు ఏవీ ఏపీలో లేవు. మొన్నటి వరకు ఆంధ్రప్రదేశ్?లోని గుంటూరు, విజయవాడ, గుంతకల్లు డివిజన్లు దక్షిణ మధ్య రైల్వే జోన్(సికింద్రాబాద్) పరిధిలో, వాల్తేరు డివిజన్ తూర్పు కోస్తా రైల్వే జోన్(భువనేశ్వర్) పరిధిలో ఉండటం వల్ల పలు కార్యాలయాలు భువనేశ్వర్?, సికింద్రాబాద్?లలోనే ఉన్నాయి.కొత్త జోన్‌తో భారీ అవకాశాలు : ఈ ఏడాది జూన్ 1 నుంచి విశాఖ కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే జోన్ అధికారికంగా అమల్లోకి వచ్చింది. విశాఖపట్నంతో పాటు విజయవాడ, గుంటూరు, గుంతకల్లు డివిజన్లు ఈ జోన్‌లో భాగమయ్యాయి. ప్రస్తుతం ఈ జోన్ పరిధిలో సుమారు రూ.58,530 కోట్ల విలువైన రైల్వే ప్రాజెక్టులు నిర్మాణ దశలో ఉన్నాయి. అదనంగా రూ.51,000ల కోట్ల విలువైన ప్రాజెక్టులు డీపీఆర్ దశలో ఉండగా, రూ.20,740 కోట్ల విలువైన ప్రాజెక్టులు సర్వే దశలో ఉన్నాయి.వీటితో పాటు ఏపీ మీదుగా ప్రతిపాదించిన హైస్పీడ్ రైల్ కారిడార్ల అంచనా వ్యయం సుమారు రూ.1.90 లక్షల కోట్లు. ఈ నేపథ్యంలో సంబంధిత రైల్వే సంస్థల కార్యాలయాలు ఏపీలో ఉంటే ప్రాజెక్టుల రూపకల్పన, ఆమోదాలు, పర్యవేక్షణ, అమలు ప్రక్రియలు వేగవంతమవుతాయని ప్రభుత్వం భావిస్తోంది. అలాగే రాష్ట్రానికి పెట్టుబడులు, ఉపాధి అవకాశాలు, సాంకేతిక నైపుణ్యాల విస్తరణకు కూడా ఇది దోహదం చేస్తుందని పేర్కొంటోంది.

**ఏయే సంస్థలు వాటి పాత్ర ఏమిటి**

కంటెయినర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (కాంకర్) దేశంలోనే కీలకమైన మల్టీమోడల్ లాజిస్టిక్స్, కంటెయినర్ సర్వీస్ అందిస్తుంది. ఏపీలోని పోర్టుల ద్వారా కంటెయినర్లతో పెద్దఎత్తున సరకు రవాణా జరుగుతుంది. ఇక్కడ ఈ సంస్థ కార్యాలయం అవసరం.రైల్ వికాస్ నిగం లిమిటెడ్(ఆర్వీఎన్ఎల్) రైల్వేలో ట్రాక్‌లు, వంతెనల నిర్మాణం, పాతవాటి నవీకరణ, విద్యుదీకరణ పనులను చేస్తుంది. ఆంధ్రప్రదేశ్?లో రూ.వేల కోట్ల రైల్వే పనులు జరుగుతుండటంతో ఈ సంస్థ ప్రాంతీయ కార్యాలయం ఇక్కడ ఉండాలి.రైల్ టెల్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్(రైల్ టెల్) రైళ్ల నియంత్రణ, నిర్వహణ, భద్రతాపరమైన పనులు, దేశవ్యాప్తంగా టెలికం నెట్‌వర్క్, రైల్వే స్టేషన్లలో వైఫై నెట్‌వర్క్ కల్పించడం తదితరాలు రైల్ టెల్ కిందకు వస్తాయి.రైల్ ల్యాండ్ డెవలప్‌మెంట్ అథారిటీ(ఆర్ఎల్‌డీఏ) రైల్వేకు చెందిన ఖాళీ స్థలాలు, అదనపు స్థలాలను వాణిజ్యపరంగా అభివృద్ధిచేసి, అదనంగా రాబడి తెచ్చేలా చూస్తుంది.రైల్ ఇండియా టెక్నికల్ అండ్ ఎకనమిక్ సర్వీస్(రైట్స్) రవాణా వసతుల కల్పనకు సంబంధించి డిజైన్, ప్లానింగ్, వాటి నిర్వహణ సర్వీసులను అందిస్తుంది.ఇండియన్ రైల్వే కేటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్(ఐఆర్‌సీటీసీ) ఆన్‌లైన్ టికెట్ బుకింగ్, కేటరింగ్, పర్యాటక ప్యాకేజీలు అందుబాటులోకి తీసుకురావడం వంటివి అందిస్తుంది.డెడికేటెడ్ ఫ్రైట్ కారిడార్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(డీఎఫ్‌సీసీఐఎల్) సరకు రవాణా చేసే రైళ్లకు ప్రత్యేకంగా కారిడార్ల నిర్మాణం, వాటి నిర్వహణ వంటివి చూస్తుంది.ఇండియన్ రైల్వే ఫైనాన్స్ కార్పొరేషన్(ఐఆర్ఎఫ్‌సీ) నిధులు సమీకరిస్తుంది.

# ఆహార, ఔషధ కల్తీ నియంత్రణకు ప్రత్యేక టాస్క్ ఫోర్స్

**1500 మంది సిబ్బంది, ప్రత్యేక ఠాణాకు**

**యోచన!రాష్ట్రంలో ఆహార, ఔషధ కల్తీని**

**నియంత్రించేలా ప్రత్యేక విభాగం కోసం సన్నాహాలు**

**డీసీఏ, ఎఫ్ఎస్ఈడబ్ల్యూలతో కలిపి ఒకే గొడుగు**

**కిందకు తెచ్చే యోచన**

**విభాగంలో పోలీస్ సిబ్బందిని కూడా చేర్చేలా**

**ప్రణాళికలు**

**కల్తీ ఆహార నియంత్రణ కోసం ప్రత్యేక టాస్క్ ఫోర్స్‌ల**



రాష్ట్రంలో ఆహార, ఔషధ కల్తీ నియంత్రణకు ప్రత్యేక టాస్క్ ఫోర్స్ విభాగం ఏర్పాటు కానుంది. క్యాన్సర్ కేసులను నియంత్రించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఇందుకు సంబంధించిన కార్యాచరణ చేపట్టనుంది. నెలకు 4 వేల నమూనాలను విశ్లేషించేలా అధికారులు ప్రణాళికను రూపొందిస్తున్నారు. కేసుల పర్యవేక్షణకు ప్రత్యేక ఠాణా ఏర్పాటు చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది. ప్రస్తుతం మనుగడలో ఉన్న డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ (ఔషధ నియంత్రణ యంత్రాంగం), ఫుడ్ సేఫ్టీ వింగ్ (ఎఫ్ఎస్ఎడబ్ల్యూ)లతో పాటు క్షేత్ర సాయిలో తనిఖీలు నిర్వహించేందుకు ఈ విభాగాన్ని ఏర్పాటు చేయనున్నారు.మూడు విభాగాలను ఒకే గొడుగు కిందకు తెచ్చేలా : క్యాన్సర్ కేసులను నియంత్రించడమే ప్రధాన లక్ష్యంగా ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ అందుబాటులోకి రానుంది. ప్రస్తుతం వేర్వేరుగా ఉన్న డీసీఏ, ఎఫ్ఎస్ఈడబ్ల్యూలతో పాటు ఈ ప్రత్యేక టాస్క్?ఫోర్స్?ను కూడా చేర్చి, ఒకే గొడుకు కిందకు తీసుకు వచ్చేందుకు కసరత్తు జరుగుతోంది. ఈ కొత్త విభాగం పర్యవేక్షణ బాధ్యతల్ని ఐపీఎస్ అవినాశ్ మహంతికి అప్పగించే అవకాశం కనిపిస్తోంది. దీనికి మూడు పేర్లు పరిశీలనలో ఉన్నట్లు తెలుస్తోంది. ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలను అధికారులు ఇప్పటికే ప్రభుత్వామోదానికి పంపారు. ఇందులో భాగంగా మొత్తం దాదాపు 1500 మంది సిబ్బంది అవసరమని ప్రతిపాదించారు.సిబ్బంది లేక క్షేత్రస్థాయి తనిఖీలు కరవు : ప్రస్తుతం ఔషధ కల్తీ నియంత్రణను నారాయణగూడలోని డైరెక్టరేట్ ఆఫ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ప్రివెంటివ్ మెడిసిన్ (ఐపీఎం) పర్యవేక్షిస్తోంది. ఆహార కల్తీ నమూనాలను పరీక్షించేందుకు నాచారంలో స్టేట్ ఫుడ్ లాబోరేటరీ ఉంది. ఈ రెండింటిలో ప్రస్తుతం 300ల లోపు సిబ్బంది మాత్రమే ఉన్నారు. వాటిల్లోనూ దాదాపు సగం వరకు ఖాళీలుండటంతో క్షేత్రసాయిలో పర్యవేక్షణ నామమాత్రంగా మారింది. మరోవైపు ఈ సిబ్బంది తనిఖీలకు వెళ్లినా, హోటళ్ల నిర్వాహకులు పెద్దగా పట్టించుకున్న దాఖలాలు కూడా కనిపించడంలేదు. దీనికితోడు కొన్ని సందర్భాల్లో సిబ్బందితోనే దురుసుగా ప్రవర్తిస్తున్న ఉదంతాలు చోటు చేసుకుంటున్నాయి.టాస్క్‌ఫోర్స్‌లో పోలీస్ సిబ్బందిని చేర్చేలా : ఆహార కల్తీ నియంత్రణకు క్షేత్రసాయిలో తనిఖీలకు ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ అవసరమని అధికారులు భావిస్తున్నారు. ఇందులో పోలీస్ శాఖ నుంచి 150 మంది వరకు సిబ్బందిని కేటాయించాలని ప్రతిపాదించారు. గ్రేహౌండ్స్, ఆక్టోపస్, స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచ్ నుంచి ఇటీవలే ఉపసంహరించిన సిబ్బందిలో నుంచి వీరిని కేటాయించే అవకాశం కనిపిస్తోంది. వీరందరినీ క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించే ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ విభాగంలో కేటాయించనున్నట్లు తెలుస్తోంది. నమూనాల సేకరణ సమయంలో డ్రగ్ ఇన్‌స్పెక్టర్, ఫుడ్ ఇన్?స్పెక్టర్‌తో పాటు పోలీస్ సిబ్బంది ఉండేలా తనిఖీల బృందాలను ఏర్పాటు చేయనున్నారు.అధికారికంగానే 1.25 లక్షల ఆహార శాలలు : హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరి కమిషనరేట్ల పరిధితో కూడిన క్యూర్ ప్రాంతంలో దాదాపు కోటి వరకు జనాభా ఉండటంతో ప్రస్తుతం ఈ ప్రాంతంపైనే కొత్త విభాగం దృష్టి సారించనుంది. ఈ పరిధిలోనే అధికారికంగా 1.25 లక్షల వరకు రిజిస్టర్డ్ ఆహారశాలలున్నాయి. చిన్నా చితక ఫుడ్‌కోర్టుల నుంచి మొదలుకొని పెద్ద హోటళ్ల వరకు ప్రస్తుతమున్న ఆహారశాలల్లో ఇది నాలుగోవంతు మాత్రమే అని అంచనా వేస్తున్నారు. వీటిల్లో పెద్దహోటళ్లలో పరిస్థితి కొంతవరకు బాగానే ఉన్నా, వీధి వ్యాపారులు నిర్వహించే ఆహారశాలలతో పాటు చిన్న హోటళ్లలో పరిస్థితి దయనీయంగా ఉన్నట్లు గుర్తించారు.100 రోజుల్లో 102 టన్నుల కల్తీ ఆహారం సీజ్ : చాలా వరకు వీధి, చిన్న హోటళ్లలో జంతు కళేబరాలతో తయారు చేసిన కొవ్వులు, నూనెలతో పాటు కల్తీ పాలు, పనీర్‌ను విస్తృతంగా వినియోగిస్తున్నట్లు ఇటీవలి కాలంలో హెచ్ ఫాస్ట్ బృందాల తనిఖీల్లో తరచూ బయటపడుతోంది. ఈ బృందాలు కేవలం 100 రోజుల వ్యవధిలోనే ఏకంగా 122 టన్నుల కల్తీ ఆహారపదార్థాల్ని జప్తు చేసి, 185 మంది నిర్వాహకులపై కేసులు నమోదు చేశారు. కేసుల వరకైతే నమోదు చేయగలుగుతున్నారు గానీ నమూనా విశ్లేషణ ఫలితాల కోసం మాత్రం వేచిచూడాల్సిన పరిస్థితి నెలకొంది.నెలకు 4 వేల శాంపిల్స్ పరీక్షించేలా : పూర్వ జీహెచ్ఎంసీతోపాటు రాష్ట్రంలోని 33 జిల్లాల పరిధిలో సేకరించే ఆహారనమూనాల్ని నాచారం ల్యాబ్‌లోనే విశ్లేషించాల్సి వస్తుండటంతో అక్కడ తీవ్ర ఒత్తిడి ఉంటోంది. ఈ ల్యాబ్లో ప్రస్తుతం నెలకు వెయ్యి వరకు నమూనాలను విశ్లేషించే సామర్థ్యం మాత్రమే ఉంది. దీన్ని 4వేలకు పెంచాలని తాజాగా ప్రతిపాదించారు. మరోవైపు ఔషధ, ఆహార నమూనాల్ని సేకరించడం నుంచి మొదలుకొని విశ్లేషణ వరకు పూర్తి స్థాయిలో పర్యవేక్షణకు నిపుణులైన సిబ్బందితో పాటు వాహనాలు, తనిఖీ పరికరాలు, రసాయనాలు భారీగా అవసరమవుతాయని ప్రతిపాదించారు.కల్తీ కేసుల పూర్తి బాధ్యత వహించేలా : హైదరాబాద్‌తో పోల్చితే కర్ణాటక రాజధాని బెంగళూరు నగరంలోని ఈ విభాగాలు అధునాతన సామర్థ్యాన్ని కలిగి ఉండటం గమనార్హం. ఆ స్థాయిలో కాకపోయినా ప్రస్తుత అవసరాలకు తగ్గట్టుగా 1500 మంది సిబ్బంది అవసరమని తాజా ప్రతిపాదనల్లో పేర్కొన్నారు. మరోవైపు ఆహార, ఔషధ కల్తీకి సంబంధించిన కేసులను నమోదు చేయడం నుంచి మొదలుకొని న్యాయస్థానాల్లో అభియోగపత్రాల సమర్పణ, తీర్పువరకు వరకు అంతా ఈ విభాగమే పర్యవేక్షించాలని, ఇందుకోసం ప్రత్యేక పోలీస్‌స్టేషన్ ఏర్పాటుతో పాటు ఆరుగురు ఏసీపీలను కేటాయించాలని ప్రతిపాదించారు.

# హైదరాబాద్‌లో పావురాల బెడద


**సేఫ్టీ నెట్లకు భారీ డిమాండ్**

**హైదరాబాద్‌లో పావురాల బెడదతో సేఫ్టీ నెట్లు, బర్డ్ స్పైక్‌లకు గిరాకీ**

**పావురాల రెట్టల వల్ల శ్వాసకోశ సమస్యలు వస్తున్నాయని వైద్యుల హెచ్చరిక**

**ఆస్తులకు నష్టం, పరిశుభ్రత లోపం కూడా ప్రధాన కారణాలు**

**పావురాలకు మేత వేయడంపై హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం**



హైదరాబాద్‌లో పావురాల సంఖ్య అసాధారణంగా పెరుగుతుండటంతో, వాటి వల్ల ఉత్పన్నమవుతున్న సమస్యల నివారణకు నగరవాసులు తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నారు. నివాస గృహాలు, వాణిజ్య సముదాయాల యజమానులు తమ బాల్కనీలు, కిటికీలకు పక్షుల నుంచి రక్షణ కల్పించే సేఫ్టీ నెట్లు, బర్డ్ స్పైక్‌లను ఏర్పాటు చేసుకుంటున్నారు. దీనివల్ల మార్కెట్లో వీటికి ఒక్కసారిగా గిరాకీ పెరిగింది.గత ఏడాదితో పోలిస్తే ఈసారి సేఫ్టీ నెట్ల విక్రయాలు దాదాపు 40 నుంచి 50 శాతం వరకు పెరిగాయని సికింద్రాబాద్‌కు చెందిన ఒక డీలర్ పేర్కొన్నారు. కేవలం అపార్ట్‌మెంట్ల వాసులే కాకుండా కార్యాలయాలు, ఆసుపత్రులు, పాఠశాలలు, రెస్టారెంట్ల యజమానులు కూడా వీటిని కొనుగోలు చేస్తున్నారని ఆయన వివరించారు. ముఖ్యంగా బాల్కనీలు, టెర్రస్‌ల వంటి విశాలమైన ప్రదేశాల కోసం 'హెచ్‌డీపీఈ' నెట్లను, ఏసీ యూనిట్లు, కిటికీ అంచుల వంటి పరిమిత ప్రదేశాల కోసం బర్డ్ స్పైక్‌లను వినియోగదారులు అధికంగా ఎంచుకుంటున్నారు.పావురాల వ్యర్థాల (రెట్టల) వల్ల తీవ్రమైన ఆరోగ్య ముప్పు పొంచి ఉందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఎండిన వ్యర్థాల నుంచి వెలువడే ఫంగల్ ఇన్ఫెక్షన్ల కారణంగా శ్వాసకోశ అలర్జీలు, హైపర్‌సెన్సిటివిటీ న్యూమోనైటిస్ వంటి వ్యాధులు సంభవించే ప్రమాదం ఉందని తెలిపారు. ముఖ్యంగా వృద్ధులు, చిన్నపిల్లలు, ఊపిరితిత్తుల వ్యాధులతో బాధపడేవారు అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వీటితో పాటు పావురాల వ్యర్థాల్లో ఉండే ఆమ్ల గుణాలు భవనాల పెయింట్, లోహపు భాగాలను దెబ్బతీస్తుండగా, పక్షుల గూళ్ల వల్ల డ్రైనేజీ పైపులు అడ్డుపడుతున్నాయి.ఈ సమస్య ఇటీవల తెలంగాణ హైకోర్టు దృష్టికి కూడా చేరింది. బహిరంగ ప్రదేశాల్లో పావురాలకు మేత వేయడాన్ని నియంత్రించాలని కోరుతూ ముషీరాబాద్‌కు చెందిన డాక్టర్ రాధేశ్యామ్ తపాడియా ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు. దీనిపై విచారణ జరిపిన ధర్మాసనం, పావురాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలపై మూడు వారాల్లోగా నివేదిక సమర్పించాలని రాష్ట్ర ప్రభుత్వం, జీహెచ్ఎంసీని ఆదేశించింది. పెరుగుతున్న పట్టణీకరణ నేపథ్యంలో ఈ సమస్య భవిష్యత్తులో మరింత తీవ్రమయ్యే అవకాశం ఉందని, తద్వారా రక్షణ నెట్లకు గిరాకీ స్థిరంగా కొనసాగుతుందని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

# ఒక రాజీనామా.. ఆరు రాజకీయ పాఠాలు

**ప్రభుత్వాన్ని కదిలించిన యువత ఉద్యమం**

**యువతరం నిరసనల ఫలితంగా కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా**

**సోషల్ మీడియా వేదికగా నాయకుడు లేకుండా సాగిన అపూర్వ ఉద్యమం**

**దేశ రాజకీయాల్లో ప్రధానాంశంగా మారిన విద్యా వ్యవస్థ సంక్షోభం**

**ప్రభుత్వాల నిర్లక్ష్య ధోరణి పనిచేయదని నిరూపించిన యువత**

**ప్రధాన మీడియాను దాటి డిజిటల్ మాధ్యమాల్లో వ్యాపించిన నిరసన గళం**




కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా... ఇది కేవలం ఒక మంత్రి పదవి నుంచి వైదొలగడం కాదు. అజేయమని భావించే ప్రభుత్వానికి, రాజకీయాలపై ఆసక్తి లేదనుకునే యువతరం రుచి చూపించిన ఓ రాజకీయ గుణపాఠం. నాయకుడు లేని ఈ నిరసన, డిజిటల్ యుగపు రాజకీయాలకు సరికొత్త భాష్యం చెప్పింది. దేశవ్యాప్తంగా లక్షలమంది విద్యార్థుల భవిష్యత్తును ప్రశ్నార్థకం చేసిన 'నీట్' సంక్షోభం చివరకు కేంద్రంలో తొలి వికెట్‌ను పడగొట్టింది. ఈ పరిణామం నుంచి పాలకులు, రాజకీయ పార్టీలు నేర్చుకోవాల్సిన కీలక పాఠాలు ఇవి.యువశక్తిని తక్కువ అంచనా వేయొద్దురాజకీయాలపై ఆసక్తి లేని 'జెన్-జీ' తరం అని ముద్ర వేయబడిన యువత, తమ భవిష్యత్తుకు సంబంధించిన అంశంపై ఎంత తీవ్రంగా స్పందిస్తారో ఈ ఉద్యమం కళ్లకు కట్టింది. వారు రోడ్లపైకి రాలేదు, ధర్నాలు చేయలేదు. కానీ తమ చేతిలోని స్మార్ట్‌ఫోన్‌నే ఆయుధంగా చేసుకొని ప్రభుత్వాన్ని గడగడలాడించారు. యువత ఆకాంక్షలను విస్మరిస్తే, వారి ఆగ్రహం పెను తుఫానుగా మారుతుందని ఇది నిరూపించింది.డిజిటల్ యుగపు ఆయుధం - సోషల్ మీడియాఈ ఉద్యమానికి ఒక నిర్దిష్టమైన నాయకుడు లేడు, పార్టీ లేదు. ఇన్‌స్టాగ్రామ్ రీల్స్, యూట్యూబ్ షార్ట్స్, ట్విట్టర్ హ్యాష్‌ట్యాగ్‌లు, వాట్సాప్ గ్రూపులే ఈ ఉద్యమానికి వేదికలయ్యాయి. మీమ్స్ చురకత్తుల్లా, వీడియోలు నిప్పుకణాల్లా వ్యాపించి, దేశవ్యాప్తంగా విద్యార్థులను, తల్లిదండ్రులను ఏకతాటిపైకి తెచ్చాయి. ప్రభుత్వాలు నియంత్రించలేని ఈ డిజిటల్ శక్తిని తట్టుకోవడం ఎంత కష్టమో ఈ ఘటన రుజువు చేసింది.నాయకుడు లేని ఉద్యమం - కొత్త వ్యూహంఒక నాయకుడు ఉంటే, అతడిని లక్ష్యంగా చేసుకొని ఉద్యమాన్ని నీరుగార్చడం పాలకులకు తెలిసిన విద్య. కానీ, ఈ ఉద్యమంలో ప్రతి విద్యార్థీ నాయకుడే. లక్షలాది గొంతుకలు ఒకేసారి మాట్లాడాయి. దీనివల్ల ప్రభు వర్గాలు ఎవరితో చర్చించాలో, ఎవరిని బుజ్జగించాలో తెలియక అయోమయానికి గురయ్యాయి. నాయకుడు లేకపోవడమే ఈ ఉద్యమానికి అతిపెద్ద బలమైంది.విద్యా సంక్షోభం - బలమైన రాజకీయ అస్త్రంమతం, కులం వంటి భావోద్వేగ అంశాలు రాజకీయాలను శాసిస్తున్న తరుణంలో, విద్య, ఉపాధి వంటి మౌలిక సమస్యలు ఎంతటి శక్తివంతమైన రాజకీయ అస్త్రాలుగా మారగలవో ఈ ఉద్యమం చూపించింది. తమ పిల్లల భవిష్యత్తు కోసం ప్రతి కుటుంబం పడుతున్న ఆవేదన, ఈ నిరసనకు నైతిక బలాన్ని ఇచ్చింది. ఈ అంశం ఓటు బ్యాంకు రాజకీయాలను సైతం ప్రభావితం చేయగలదని తేలిపోయింది.జవాబుదారీతనం"పరీక్షల్లో అవకతవకలు సహజం, ఒకటి రెండు సంఘటనలకే రాద్ధాంతం ఎందుకు?" అనే ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణి ఈసారి పనిచేయలేదు. సమస్యను అంగీకరించి, బాధ్యులపై చర్యలు తీసుకునే వరకు వెనక్కి తగ్గేది లేదని యువతరం స్పష్టం చేసింది. మంత్రి రాజీనామా, ప్రభుత్వంలో జవాబుదారీతనం సాధ్యమేనన్న నమ్మకాన్ని యువతలో నింపింది. ఇది ప్రజాస్వామ్యానికి గొప్ప విజయం.ప్రత్యామ్నాయ మీడియా ప్రభంజనంప్రధాన స్రవంతి మీడియా తొలుత ఈ అంశానికి ఇవ్వాల్సినంత ప్రాధాన్యత ఇవ్వకపోయినా, సోషల్ మీడియా, యూట్యూబ్ ఛానెళ్లు, డిజిటల్ న్యూస్ ప్లాట్‌ఫామ్‌లు ఈ ఉద్యమాన్ని భుజానకెత్తుకున్నాయి. వాస్తవాలను, విద్యార్థుల ఆవేదనను నేరుగా ప్రజల్లోకి తీసుకెళ్లాయి. ప్రభుత్వాలు ఇకపై మీడియాను మేనేజ్ చేసి తమకు అనుకూలంగా వార్తలు రాయించుకునే రోజులు పోయాయని ఈ పరిణామం హెచ్చరించింది.ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాతో విద్యా వ్యవస్థలోని సమస్యలన్నీ పరిష్కారమైపోవు. కానీ, ఇది ఒక కీలకమైన కనువిప్పు. యువతరం గళం విప్పితే, ప్రభుత్వాలు తలొగ్గక తప్పదని చెప్పడానికి ఇదొక నిదర్శనం. ఈ ఆరు పాఠాలు రాబోయే రోజుల్లో భారత రాజకీయాలపై తప్పకుండా ప్రభావం చూపుతాయి.

## తినే ఆహారమే కాదు ఈ అలవాట్లు కూడా పురుషుల్లో స్పెర్మ్ కౌంట్ తగ్గించేస్తాయట.. తస్మాత్ జాగ్రత్త సుమా..



తినే ఆహారానికి, స్పెర్మ్ కౌంట్ కి మధ్య సంబంధం ఉందా? అంటే అవును అని చెప్పాలి. ఈ రెండిటికి మధ్య సంబంధం తప్పకుండా ఉంది. సరైన ఆహారం తినకపోయినా, తప్పుడు ఆహారాలు తినడం వల్ల స్పెర్మ్ కౌంట్ తగ్గుతుందని వైద్యులు చెబుతున్నారు. కనుక పురుషులు లైంగిక ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి సరైన సమయంలో సరైన ఆహారం తీసుకోవడం చాలా ముఖ్యం. ఆరోగ్యకరమైన స్పెర్మ్ కౌంట్‌ను నిర్వహించడానికి ఏమి తినాలో? ఏమి తినకూడదో డాక్టర్ సుదీప్ సమంత్ చెప్పిన విషయాలను గురించి ఈ రోజు తెలుసుకుందాం.. స్పెర్మ్ కౌంట్‌ను నిర్వహించడానికి లేదా పెంచడానికి మొదటి నియమం సరైన జీవనశైలి. అంటే ఏడు నుంచి ఎనిమిది గంటలు గాఢంగా నిద్రపోవడం, ఒత్తిడి లేకుండా ఉండటం. క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం. పురుషుడు ఎంత చురుగ్గా ఉంటే.. అతని స్పెర్మ్ కౌంట్ అంత ఎక్కువగా ఉంటుంది. వైద్యుల అభిప్రాయం ప్రకారం మద్యం స్పెర్మ్ కౌంట్ కి అతి పెద్ద విలన్. అధికంగా మద్యం సేవించడం వల్ల స్పెర్మ్ కౌంట్ ఎక్కువగా దెబ్బతింటుంది. అయితే మద్యం తాగడం మాత్రమే కాదు అతిగా ధూమపానం చేయడం వల్ల కూడా స్పెర్మ్ కౌంట్ తగ్గుతుంది. చిప్స్ వంటి ఫాస్ట్ ఫుడ్ ను క్రమం తప్పకుండా తినేవారిలో వీర్యకణాల సంఖ్య వేగంగా తగ్గుతుందని వైద్యులు చెబుతున్నారు.

**లక్ష్మీదేవి అనుగ్రహం కావాలంటే వెంటనే ఈ అలవాట్లకు స్వస్తి చెప్పండి**

స్పెర్మ్ కౌంట్‌ను ఎలా నిర్వహించాలంటేఙ ఎ

ఉదయాన్నే నిద్ర లేచి తేలికపాటి వ్యాయామం చేయండి. రోజూ జిమ్‌కి వెళ్తే చాలా మంచిది. రోజంతా చురుకుగా, ప్రశాంతంగా గడపండి.

తినే ఆహారంలో పుష్కలంగా కూరగాయలు చేర్చుకోండి. రోజుకు కనీసం ఒక పండు తినండి. మీరు పుచ్చకాయ, ఆపిల్, జామ తినవచ్చు.

ఒత్తిడిని తగ్గించుకోండి. మొబైల్ వాడకాన్ని తగ్గించండి.

మానసికంగా ప్రశాంతంగా ఉండేలా పుస్తకాలు చదవండి . సినిమాలు చూడండి.


మరిన్ని లైఫ్ స్టైల్ న్యూస్ కోసం క్లిక్ చేయండి..

## రాగిజావ రోజూ తాగుతున్నారా లాభాలు సరే నష్టాలు తెలిస్తే..




ప్రతిరోజూ రాగిజావను తీసుకోవచ్చు. అయితే దీనికంటూ ఓ టైమ్ ఫిక్స్ చేసుకోవాలి. ఎప్పుడుపడితే అప్పుడు తాగటం మంచిది కాదని నిపుణులు చెబుతున్నారు. రాగి జావను ఉదయం తీసుకుంటే చాలా మంచిది. కానీ రాత్రిపూట తీసుకోవడం మంచిది కాదని సూచిస్తున్నారు. అలాగే, మూత్రపిండాల్లో రాళ్లు లేదా మూత్ర విసర్జన సమస్యలు ఉన్నవారు కూడా దీనికి దూరంగా ఉంటే మంచిదని అంటున్నారు. రోజూ రాగిజావ తీసుకుంటే ఆరోగ్యానికి చాలా మంచిది. మంచి పోషకాలను కలిగి ఉంటుంది. విటమిన్లు, మినరల్స్, కార్బోహైడ్రేట్‌లు, ఫైబర్‌లు, కొవ్వులు, ప్రొటీన్‌ల వంటి అన్ని అవసరమైన స్థూలపోషకాలను కలిగి ఉంటుంది. ప్రతిరోజూ రాగిజావను తీసుకోవచ్చు. అయితే దీనికంటూ ఓ టైమ్ ఫిక్స్ చేసుకోవాలి. ఎప్పుడుపడితే అప్పుడు తాగటం మంచిది కాదని నిపుణులు చెబుతున్నారు. రాగి జావను ఉదయం తీసుకుంటే చాలా మంచిది. కానీ రాత్రిపూట తీసుకోవడం మంచిది కాదని సూచిస్తున్నారు. ఇక మూత్రపిండాల్లో రాళ్లు లేదా మూత్ర విసర్జన సమస్యలు ఉన్నవారు రాగిజావకు దూరంగా ఉంటేనే మంచిది. బరువు పెరగాలనుకునేవారు రాగి జావను ఎక్కువగా తీసుకోవద్దు. కొంచెంగా తీసుకోవచ్చు. ఎందుకంటే రాగజావ వినియోగంతో బరువు తగ్గే అవకాశం ఉంటుంది. రాగి జావ అధిక వినియోగం వల్ల కడుపు ఉబ్బరం, గ్యాస్, డయేరియా వచ్చే అవకాశముంది. కొందరికి దీని వల్ల కొందరిలో అలర్జీ వంటివి కూడా రావొచ్చు. థైరాయిడ్ సమస్యలు ఉన్నవారు రాగులు తినకపోవటం మంచిది. రాగిలో థైరాయిడ్ గ్రంథి సాధారణ పనితీరుకు ఆటంకం కలిగించే గోయిట్రోజెన్‌లతో నిండి ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. అలాగే, రాగి జావ ఎక్కువగా తీసుకోవటం వల్ల కడుపు ఉబ్బరం, గ్యాస్, డయేరియా వంటి సమస్యలు వచ్చే అవకాశముందని చెబుతున్నారు. అలాగే, మూత్రపిండాల్లో రాళ్లు లేదా మూత్ర విసర్జన సమస్యలు ఉన్నవారు కూడా దీనికి దూరంగా ఉంటే మంచిదని అంటున్నారు. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. నిపుణులు అందించిన సమాచారం ప్రకారం ఇక్కడ తెలియజేయడమైనది. ఆరోగ్యరీత్యా ఎలాంటి సమస్యలు ఉన్నానేరుగా వైద్య నిపుణులను సంప్రదించడం మంచిది)

## సమ్మర్ స్పెషల్.. మామిడి పళ్లతో అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు తెలిస్తే..



మామిడి పండ్లలో యాంటీ ఆక్సిడెంట్ గుణాలున్నాయి. ఇది ఫ్రీ రాడికల్స్ ప్రభావాల నుండి చర్మాన్ని రక్షిస్తుంది. చర్మ కణాలు దెబ్బతినకుండా నివారిస్తుంది. మామిడి పండ్లలో ఉండే ఫైబర్ కంటెంట్ మిమ్మల్ని ఎక్కువ సేపు కడుపు నిండుగా ఉంచడంలో సహాయ పడుతుంది. అయితే, మామిడి పండ్లను ఎల్లప్పుడూ మితంగా తినాలి. పండ్లలో రారాజు మామిడి.. వేసవి కోసం అందరూ ఎదురు చూసేది మామిడి పండ్ల కోసమే అంటే ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదు. సమ్మర్ స్పెషల్ మామిడి పండ్లు కేవలం రుచికరంగా ఉండటమే కాకుండా శరీరానికి కూడా అనేక ముఖ్యమైన పోషకాలను అందిస్తాయి. మామిడి పండ్ల వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు అన్నీ ఇన్నీ కావు. మామిడి పండ్లతో జీర్ణ వ్యవస్థను మెరుగుపరుస్తుంది. మామిడి పండ్లలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది ఉబ్బరం, మలబద్ధకం, అజీర్ణం వంటి జీర్ణ రుగ్మతల నుండి ఉపశమనం కలిగిస్తుంది. మామిడి పండ్లు తినటం వల్ల రోగనిరోధక శక్తిని పెంచుతుంది. సీజన్ వ్యాధులు దరిచేరకుండా శరీరానికి మంచి ఇమ్యూనిటి పవర్‌లా పనిచేస్తుంది. మామిడి పండ్లలో ఉండే విటమిన్లు, యాంటీ ఆక్సిడెంట్లు రోగనిరోధక శక్తిని పెంచి ఇన్ఫెక్షన్లను నివారిస్తాయి. గుండె ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుంది. మామిడి పండ్లలో ఉండే పొటాషియం, మెగ్నీషియం రక్తపోటును నియంత్రించడానికి మరియు ఆరోగ్యకరమైన హృదయనాళ వ్యవస్థకు తోడ్పడతాయి. అంతేకాదు.. మామిడి పండ్లలో విటమిన్ ఎ ఉంటుంది. ఇది కంటి చూపుకు మేలు చేస్తుంది. మంచి దృష్టికి విటమిన్ ఎ అవసరం. వయస్సు సంబంధిత కంటి వ్యాధులను నివారించడంలో ఇది ఎంతగానో సహాయపడుతుంది. మామిడి పండ్లలో యాంటీ ఆక్సిడెంట్ గుణాలున్నాయి. ఇది ఫ్రీ రాడికల్స్ ప్రభావాల నుండి చర్మాన్ని రక్షిస్తుంది. చర్మ కణాలు దెబ్బతినకుండా నివారిస్తుంది. మామిడి పండ్లలో ఉండే ఫైబర్ కంటెంట్ మిమ్మల్ని ఎక్కువ సేపు కడుపు నిండుగా ఉంచడంలో సహాయ పడుతుంది. అయితే, మామిడి పండ్లను ఎల్లప్పుడూ మితంగా తినాలి. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. నిపుణులు అందించిన సమాచారం ప్రకారం ఇక్కడ తెలియజేయడమైనది. ఆరోగ్యరీత్యా ఎలాంటి సమస్యలు ఉన్నానేరుగా వైద్య నిపుణులను సంప్రదించడం మంచిది)

## దీనిని ఎడారి రాజు అని అంటారు.. ఎక్కడ దొరికినా వదిలిపెట్టకండి.. ఎన్ని ఆరోగ్య ప్రయోజనాలో తెలుసా..



వేసవి కాలం వచ్చిందంటే చాలు దాహార్తిని తీర్చుకోవడానికి ఎక్కువగా పుచ్చకాయని తినడానికి ఇష్టపడతారు. ఈ పండు శరీరాన్ని చల్లబరుస్తుంది. శరీరంలోని నీటి లోపాన్ని నివారిస్తుంది. అయితే ఇప్పుడు పసుపు పుచ్చకాయ కూడా మార్కెట్లోకి వచ్చింది. దీనిని ప్రజలు చాలా ఇష్టపడుతున్నారు. ఈ పసుపు పుచ్చకాయ భారతదేశంలో ఎక్కడి నుంచి వచ్చింది? ఇది శరీరానికి ఎలాంటి ప్రయోజనాలను అందిస్తుందో తెలుసుకుందాం. వేసవి కాలం రాగానే మార్కెట్లో వివిధ రకాల జ్యుసి పండ్లు సందడి చేస్తాయి. అటువంటి పండ్లలో పుచ్చకాయ ఒకటి. ఇది అద్భుతమైనది రుచిని కలిగి ఉండడమే కాదు శరీరాన్ని చల్లబరచడానికి కూడా చాలా ప్రయోజనకరంగా పరిగణించబడుతుంది. 'పుచ్చకాయ' అనే పదం వినగానే మనకు ఎరుపు రంగు పండు గుర్తుకు వస్తుంది. అయితే అతి తక్కువ మందికి మాత్రమే ఎరుపు రంగు పుచ్చకాయ మాత్రమే కాదు పుచ్చకాయకు మరో రూపం కూడా ఉందని తెలుసు. అదే పసుపు పుచ్చకాయ.. ఇప్పుడిప్పుడే భారతదేశంలో క్రమంగా ప్రాచుర్యం పొందుతోంది. ఈ పుచ్చకాయ బయట నుంచి చూస్తే ఎర్రటి పుచ్చకాయలా కనిపిస్తుంది, కానీ లోపల దీని గుజ్జు పసుపు రంగులో ఉంటుంది. ఇది రుచిలో కూడా చాలా బాగుంటుంది.ట వేసవి కాలం రాగానే మార్కెట్లో వివిధ రకాల జ్యుసి పండ్లు సందడి చేస్తాయి. అటువంటి పండ్లలో పుచ్చకాయ ఒకటి. ఇది అద్భుతమైనది రుచిని కలిగి ఉండడమే కాదు శరీరాన్ని చల్లబరచడానికి కూడా చాలా ప్రయోజనకరంగా పరిగణించబడుతుంది. 'పుచ్చకాయ' అనే పదం వినగానే మనకు ఎరుపు రంగు పండు గుర్తుకు వస్తుంది. అయితే అతి తక్కువ మందికి మాత్రమే ఎరుపు రంగు పుచ్చకాయ మాత్రమే కాదు పుచ్చకాయకు మరో రూపం కూడా ఉందని తెలుసు. అదే పసుపు పుచ్చకాయ.. ఇప్పుడిప్పుడే భారతదేశంలో క్రమంగా ప్రాచుర్యం పొందుతోంది. ఈ పుచ్చకాయ బయట నుంచి చూస్తే ఎర్రటి పుచ్చకాయలా కనిపిస్తుంది, కానీ లోపల దీని గుజ్జు పసుపు రంగులో ఉంటుంది. ఇది రుచిలో కూడా చాలా బాగుంటుంది.

1 / 9

గత కొన్ని సంవత్సరాలుగా భారతదేశంలోని చాలా మంది రైతులు పసుపు పుచ్చకాయ సాగు వైపు మొగ్గు చూపుతున్నారు, ఎందుకంటే భారతీయులు దీనిని చాలా ఇష్టపడుతున్నారు. దీనితో పాటు, దీని ఆరోగ్య ప్రయోజనాలు కూడా అద్భుతమైనవి. ఇది శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచడమే కాదు అనేక పోషకాలతో సమృద్ధిగా ఉంటుంది. పసుపు పుచ్చకాయ భారతదేశానికి ఎక్కడి నుంచి వచ్చింది, దానిని ఎలా పండిస్తారు. దీనిని తినడం వలన కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి తెలుసుకుందాం.. గత కొన్ని సంవత్సరాలుగా భారతదేశంలోని చాలా మంది రైతులు పసుపు పుచ్చకాయ సాగు వైపు మొగ్గు చూపుతున్నారు, ఎందుకంటే భారతీయులు దీనిని చాలా ఇష్టపడుతున్నారు. దీనితో పాటు, దీని ఆరోగ్య ప్రయోజనాలు కూడా అద్భుతమైనవి. ఇది శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచడమే కాదు అనేక పోషకాలతో సమృద్ధిగా ఉంటుంది. పసుపు పుచ్చకాయ భారతదేశానికి ఎక్కడి నుంచి వచ్చింది, దానిని ఎలా పండిస్తారు. దీనిని తినడం వలన కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి తెలుసుకుందాం..

2 / 9

భారతదేశంలో పసుపు పుచ్చకాయ ఎక్కడి నుంచి వచ్చిందంటే.. పసుపు పుచ్చకాయ జన్మ స్థలం ఆఫ్రికా. అక్కడ ఎరుపు రంగు పుచ్చకాయ ఎంత సహజంగా ఉంటుందో.. పసుపు రంగు పుచ్చకాయ కూడా అంతే సహజంగా ఉంటుంది. ఈ పుచ్చకాయను కొన్ని సంవత్సరాల క్రితం భారతదేశానికి దిగుమతి చేసుకుంది. ఇప్పుడు దేశంలోని కొన్ని ప్రాంతాలలో పండిస్తున్నారు. మహారాష్ట్ర, కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో కొంతమంది రైతులు దీనిని పండించి మార్కెట్‌కు తీసుకువస్తున్నారు. ఇది ఎక్కువగా ఎడారి ప్రాంతాలలో సాగు చేయబడుతుంది. అందుకే దీనిని ఎడారి రాజు అని కూడా పిలుస్తారు. భారతదేశంలో పసుపు పుచ్చకాయ ఎక్కడి నుంచి వచ్చిందంటే.. పసుపు పుచ్చకాయ జన్మ స్థలం ఆఫ్రికా. అక్కడ ఎరుపు రంగు పుచ్చకాయ ఎంత సహజంగా ఉంటుందో.. పసుపు రంగు పుచ్చకాయ కూడా అంతే సహజంగా ఉంటుంది. ఈ పుచ్చకాయను కొన్ని సంవత్సరాల క్రితం భారతదేశానికి దిగుమతి చేసుకుంది. ఇప్పుడు దేశంలోని కొన్ని ప్రాంతాలలో పండిస్తున్నారు. మహారాష్ట్ర, కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో కొంతమంది రైతులు దీనిని పండించి మార్కెట్‌కు తీసుకువస్తున్నారు. ఇది ఎక్కువగా ఎడారి ప్రాంతాలలో సాగు చేయబడుతుంది. అందుకే దీనిని ఎడారి రాజు అని కూడా పిలుస్తారు.

3 / 9

సమృద్ధిగా యాంటీఆక్సిడెంట్లు: పసుపు పుచ్చకాయలో బీటా-కెరోటిన్ అనే యాంటీఆక్సిడెంట్ ఉంటుంది. ఇది శరీరంలో విటమిన్ ఎగా మారుతుంది. ఈ మూలకం కంటి చూపును మెరుగుపరచడంలో సహాయపడుతుంది. వయస్సు పెరిగే కొద్దీ కళ్ళు బలహీనపడకుండా నిరోధిస్తుంది. ఇది చర్మ కణాలను మరమ్మతు చేయడం, ముడతలను తగ్గించడం ద్వారా చర్మాన్ని ప్రకాశవంతంగా, యవ్వనంగా ఉంచడంలో సహాయపడుతుంది. సమృద్ధిగా యాంటీఆక్సిడెంట్లు: పసుపు పుచ్చకాయలో బీటా-కెరోటిన్ అనే యాంటీఆక్సిడెంట్ ఉంటుంది. ఇది శరీరంలో విటమిన్ ఎగా మారుతుంది. ఈ మూలకం కంటి చూపును మెరుగుపరచడంలో సహాయపడుతుంది. వయస్సు పెరిగే కొద్దీ కళ్ళు బలహీనపడకుండా నిరోధిస్తుంది. ఇది చర్మ కణాలను మరమ్మతు చేయడం, ముడతలను తగ్గించడం ద్వారా చర్మాన్ని ప్రకాశవంతంగా, యవ్వనంగా ఉంచడంలో సహాయపడుతుంది.

4 / 9

శరీరానికి చల్లదనం, హైడ్రేషన్ అందిస్తుంది: వేసవిలో శరీర ఉష్ణోగ్రత పెరగడం ప్రారంభమవుతుంది. చెమట రూపంలో శరీరం నీరు కోల్పోతుంది. పసుపు పుచ్చకాయలో 90-92% నీరు ఉంటుంది. దీని కారణంగా ఇది శరీరాన్ని చల్లగా ఉంచుతుంది. నిర్జలీకరణాన్ని నివారిస్తుంది. ఎండలో బయట పనిచేసే వారికి లేదా విపరీతమైన వేడితో ఇబ్బంది పడే వారికి ఇది చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. శరీరానికి చల్లదనం, హైడ్రేషన్ అందిస్తుంది: వేసవిలో శరీర ఉష్ణోగ్రత పెరగడం ప్రారంభమవుతుంది. చెమట రూపంలో శరీరం నీరు కోల్పోతుంది. పసుపు పుచ్చకాయలో 90-92% నీరు ఉంటుంది. దీని కారణంగా ఇది శరీరాన్ని చల్లగా ఉంచుతుంది. నిర్జలీకరణాన్ని నివారిస్తుంది. ఎండలో బయట పనిచేసే వారికి లేదా విపరీతమైన వేడితో ఇబ్బంది పడే వారికి ఇది చాలా ప్రయోజనకరంగా ఉంటుంది.

5 / 9

జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తుంది: పసుపు పుచ్చకాయలో మంచి మొత్తంలో ఫైబర్ ఉంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. ఇది మలబద్ధకం సమస్యను తొలగిస్తుంది. కడుపును శుభ్రంగా ఉంచడంలో సహాయపడుతుంది. అదనంగా ఇది తేలికగా, సులభంగా జీర్ణమవుతుంది. ఇది కడుపు నిండుగా ఉంచుతుంది. గ్యాస్ లేదా అజీర్ణం సమస్య ఉండదు. జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తుంది: పసుపు పుచ్చకాయలో మంచి మొత్తంలో ఫైబర్ ఉంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. ఇది మలబద్ధకం సమస్యను తొలగిస్తుంది. కడుపును శుభ్రంగా ఉంచడంలో సహాయపడుతుంది. అదనంగా ఇది తేలికగా, సులభంగా జీర్ణమవుతుంది. ఇది కడుపు నిండుగా ఉంచుతుంది. గ్యాస్ లేదా అజీర్ణం సమస్య ఉండదు.

6 / 9

బరువు తగ్గడంలో సహాయం: బరువు తగ్గడానికి ప్రయత్నిస్తున్న వారికి పసుపు పుచ్చకాయ మంచి ఎంపిక. ఇందులో కేలరీలు చాలా తక్కువగా ఉంటాయి. అందుకే కడుపు త్వరగా నిండిపోతుంది. దీన్ని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల ఆకలి తగ్గుతుంది. తద్వారా తరచుగా తినే కోరికను నియంత్రించుకోవచ్చు. అంతే కాదు ఇది శరీరానికి అవసరమైన పోషణను కూడా అందిస్తుంది. బరువు తగ్గడంలో సహాయం: బరువు తగ్గడానికి ప్రయత్నిస్తున్న వారికి పసుపు పుచ్చకాయ మంచి ఎంపిక. ఇందులో కేలరీలు చాలా తక్కువగా ఉంటాయి. అందుకే కడుపు త్వరగా నిండిపోతుంది. దీన్ని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల ఆకలి తగ్గుతుంది. తద్వారా తరచుగా తినే కోరికను నియంత్రించుకోవచ్చు. అంతే కాదు ఇది శరీరానికి అవసరమైన పోషణను కూడా అందిస్తుంది.

7 / 9

రోగనిరోధక శక్తిని ఇస్తుంది: పసుపు పుచ్చకాయలో విటమిన్ సి, విటమిన్ ఎ మంచి మొత్తంలో ఉంటాయి, ఇవి రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తాయి. ఇది జలుబు, దగ్గు వంటి సాధారణ వ్యాధులతో పోరాడటానికి సహాయపడుతుంది. శరీరాన్ని ఇన్ఫెక్షన్ల నుంచి రక్షిస్తుంది. రోగనిరోధక శక్తిని ఇస్తుంది: పసుపు పుచ్చకాయలో విటమిన్ సి, విటమిన్ ఎ మంచి మొత్తంలో ఉంటాయి, ఇవి రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తాయి. ఇది జలుబు, దగ్గు వంటి సాధారణ వ్యాధులతో పోరాడటానికి సహాయపడుతుంది. శరీరాన్ని ఇన్ఫెక్షన్ల నుంచి రక్షిస్తుంది.

8 / 9

గుండెకు ప్రయోజనం, రక్తపోటు నియంత్రణ: ఈ పసుపు రంగు పుచ్చకాయలో సిట్రుల్లైన్ అనే అమైనో ఆమ్లం ఉంటుంది. ఇది రక్త నాళాల పని తీరుని మెరుగు పరిచి రక్తపోటును నియంత్రిస్తుంది. అలాగే ఇందులో ఉండే యాంటీఆక్సిడెంట్లు కొలెస్ట్రాల్‌ను నియంత్రిస్తాయి. తద్వారా గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. గుండెకు ప్రయోజనం, రక్తపోటు నియంత్రణ: ఈ పసుపు రంగు పుచ్చకాయలో సిట్రుల్లైన్ అనే అమైనో ఆమ్లం ఉంటుంది. ఇది రక్త నాళాల పని తీరుని మెరుగు పరిచి రక్తపోటును నియంత్రిస్తుంది. అలాగే ఇందులో ఉండే యాంటీఆక్సిడెంట్లు కొలెస్ట్రాల్‌ను నియంత్రిస్తాయి. తద్వారా గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది.



## ముఖానికి బాదం నూనె రాసుకుంటున్నారా..? అయితే, ఈ విషయాలు తెలుసుకోండి




బాదం నూనె స్నానం చేయడానికి ముందు శరీరానికి రాసుకొని బాగా మర్దన చేసుకోవటం వల్ల చర్మానికి మంచి నిగారింపు వస్తుందని చెబుతున్నారు. అయితే, ఇన్ని లాభాలున్న బాదం ఆయిల్ ముఖానికి అప్లై చేయటం వల్ల కొందరిలో కొన్ని సైడ్ ఎఫెక్ట్స్ ఉన్నాయని నిపుణులు సూచిస్తున్నారు. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం... బాదం పప్పు ఆరోగ్యానికి ఎంత మేలు చేస్తుందో అందరికి తెలుసు. అలాగే, బాదం నూనెలో కూడా అందం, ఆరోగ్యానికి మేలు చేసే గుణాలెన్నో ఉన్నాయంటున్నారు నిపుణులు. బాదంలో విటమిన్లు, పోషకాలు చర్మ సమస్యల్ని దూరం చేయడంలో సమర్థంగా పనిచేస్తాయని చెబుతున్నారు. బాదం నూనెతో జుట్టు చివర్లు చిట్లడం, పొడిబారడం వంటి సమస్యలు దరి చేరకుండా ఉంటాయి. బాదం నూనె స్నానం చేయడానికి ముందు శరీరానికి రాసుకొని బాగా మర్దన చేసుకోవటం వల్ల చర్మానికి మంచి నిగారింపు వస్తుందని చెబుతున్నారు. అయితే, ఇన్ని లాభాలున్న బాదం ఆయిల్ ముఖానికి అప్లై చేయటం వల్ల కొందరిలో కొన్ని సైడ్ ఎఫెక్ట్స్ ఉన్నాయని నిపుణులు సూచిస్తున్నారు. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం బాదం నూనె ముఖానికి రాస్తే స్కిన్ డ్యామేజ్ అయ్యే అవకాశం ఉందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. బాదం నూనెలోని కొన్ని అంశాలు చర్మంలో దురద, మంటను కలిగిస్తాయని చెబుతున్నారు. ఆయిలీ స్కిన్ ఉన్నవారు బాదం నూనె ముఖానికి రాస్తే మొటిమలు ఎక్కువగా వచ్చే అవకాశం ఉందని చెబుతున్నారు. కొంతమందికి బాదం అలెర్జీని కలిగిస్తుంది. నూనె రాస్తే చర్మం ఎర్రబడుతుంది, దురద, వాపు వస్తుంది. బాదం నూనె ముఖానికి రాయటం వల్ల ముఖం జిడ్డుగా అనిపిస్తుంది. దీనివల్ల ముఖం అందంగా కనిపించదు. ఆయిలీగా ఉంటుంది. అలాగే బాదం నూనె ముఖానికి రాసి ఎండలోకి వెళితే చర్మం రంగు మారుతుంది. చర్మం రంగు సరిగ్గా ఉండదు. అలోవెరా ఇలా రాస్తే, ముఖం మెరుస్తూ కనపడుతుంది. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. నిపుణులు అందించిన సమాచారం ప్రకారం ఇక్కడ తెలియజేయడమైనది. ఆరోగ్యరీత్యా ఎలాంటి సమస్యలు ఉన్నానేరుగా వైద్య నిపుణులను సంప్రదించడం మంచిది)

## పరగడుపున మునగాకు నీటిని తాగితే ఊహించని ప్రయోజనాలు మీ సొంతం



మునగాకు లో విటమిన్లు ఎ, సి, ఇ, కాల్షియం, పొటాషియం, మెగ్నీషియం వంటి పోషకాలు అధికంగా ఉంటాయి. మునగాకు నీళ్ళు రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడతాయి. విటమిన్ సి సమృద్ధిగా ఉండే మునగాకు నీళ్ళు జలుబు, దగ్గు, జ్వరం నుండి ఉపశమనం కలిగిస్తుంది. మునగాకు నీళ్ళు తాగడం వల్ల జీవక్రియ పెరిగి, ఆకలి తగ్గి, బరువు తగ్గడానికి సహాయపడుతుంది. మునగ చెట్టులో ఎవరూ ఊహించని ఎన్నో ఔషధ గుణాలు ఉన్నాయని ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అందుకే ఆయుర్వేదంలో మునగాను అనేక చికిత్సలకు ఔషధంగా ఉపయోగిస్తుంటారు. ఒక్కమాటలో చెప్పాలంటే.. మునగను పోషకాహార శక్తి కేంద్రంగా చెబుతారు.మునగాకు, కాయల వాడకంతో రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తుంది. గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. బరువును నియంత్రిస్తుంది. పోషకాలతో నిండిన మునగాకు నీళ్ళు రోజు తాగడం వల్ల ఎలాంటి ప్రయోజనాలు ఉన్నాయో ఇక్కడ తెలుసుకుందాం.. మునగాకు లో విటమిన్లు ఎ, సి, ఇ, కాల్షియం, పొటాషియం, మెగ్నీషియం వంటి పోషకాలు అధికంగా ఉంటాయి. మునగాకు నీళ్ళు రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడతాయి. విటమిన్ సి సమృద్ధిగా ఉండే మునగాకు నీళ్ళు జలుబు, దగ్గు, జ్వరం నుండి ఉపశమనం కలిగిస్తుంది. మునగాకు నీళ్ళు తాగడం వల్ల జీవక్రియ పెరిగి, ఆకలి తగ్గి, బరువు తగ్గడానికి సహాయపడుతుంది. మలబద్ధకం, విరేచనాలు, గ్యాస్ వంటి జీర్ణ సమస్యలను తగ్గించడంలో మునగాకు నీళ్ళు సహాయపడుతాయి. మునగాకు నీళ్ళలో ఐసోథియోసైనేట్లు ఉంటాయి. ఇవి రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడతాయి. పాలీఫెనాల్, టానిన్లు, సాపోనిన్లు వంటివి మునగాకులో ఉంటాయి. రక్తపోటును తగ్గించడంలో సహాయపడే సమ్మేళనాలు మునగాకులో ఉంటాయి.

## ఎప్పుడు పడితే అప్పుడు పెరుగు తింటే ఏం జరుగుతుంది ఈ విషయం తెలియకపోతే ప్రమాదమే



వ్యాయామం వల్ల అధికంగా చెమట పడుతుంది. ఇలాంటి పరిస్థితుల్లో వెంటనే పెరుగు తింటే జలుబు, దగ్గు వంటి సమస్యలు వస్తాయి. ఉదయాన్నే ఓ కప్పు పెరుగు తింటే మెటబాలిజం పెరుగుతుంది. ఎనర్జీగా ఉంటారు. పెరుగులోని ప్రోబయోటిక్స్ జీర్ణశక్తిని పెంచి గట్ హెల్త్‌ని కాపాడుతుంది. ఇందుకోసం హోల్ గ్రెయిన్స్, సెరల్స్‌తో కలిపి తీసుకోవచ్చు. అయితే, పెరుగును ఎప్పుడు పడితే అప్పుడు తింటే జలుబు, ఇతర అనారోగ్య సమస్యలు వస్తాయి. పెరుగు చల్లని గుణం కలిగి ఉండటం వల్ల, దానిని ఉదయం లేదా మధ్యాహ్నం భోజనంలో తీసుకోవడం మంచిదని నిపుణులు చెబుతున్నారు. ఉదయం భోజనంలో పెరుగు తీసుకుంటే జీర్ణవ్యవస్థ మెరుగుపడుతుది. ముఖ్యంగా శరీరంలో వేడి ప్రభావం తగ్గుతుంది. మధ్యాహ్నం పెరుగు తీసుకుంటే శరీరం చల్లగా ఉంటుంది. ముఖ్యంగా వేసవి వేడి నుండి శరీరాన్ని రక్షిస్తుంది. ఆహారం సులభంగా జీర్ణం కావడానికి సహాయపడుతుంది. రాత్రి పెరుగు తింటే దగ్గు, జలుబు వంటి సమస్యలు వస్తాయి. జీర్ణక్రియ నెమ్మదిస్తుంది. దీనివల్ల పెరుగు జీర్ణం కావడం కష్టం అవుతుంది. ఉదయం ఖాళీ కడుపుతో పెరుగు తింటే జీర్ణ సమస్యలు వస్తాయి. దీనివల్ల గ్యాస్, ఆమ్లత వంటి సమస్యలు వస్తాయి. వ్యాయామం వల్ల అధికంగా చెమట పడుతుంది. ఇలాంటి పరిస్థితుల్లో వెంటనే పెరుగు తింటే జలుబు, దగ్గు వంటి సమస్యలు వస్తాయి. ఉదయాన్నే ఓ కప్పు పెరుగు తింటే మెటబాలిజం పెరుగుతుంది. ఎనర్జీగా ఉంటారు. పెరుగులోని ప్రోబయోటిక్స్ జీర్ణశక్తిని పెంచి గట్ హెల్త్‌ని కాపాడుతుంది. ఇందుకోసం హోల్ గ్రెయిన్స్, సెరల్స్‌తో కలిపి తీసుకోవచ్చు. అయితే, లాక్టోస్ అసహనం ఉన్న వారు నైట్ టైం పెరుగును అస్సలు తినకపోవడమే మంచిది. ఒక వేల ఇలాంటి వారు రాత్రిపూట పెరుగును తింటే కడుపు ఉబ్బరం, గ్యాస్, విరేచనాలు వంటి జీర్ణ సమస్యలను ఎదుర్కొవాల్సి వస్తుంది. లాక్టోస్ అసహనం ఉన్నవారు రాత్రిపూట పెరుగు తినకపోవడమే మంచిదని వైద్యులు సూచిస్తున్నారు. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. నిపుణులు అందించిన సమాచారం ప్రకారం ఇక్కడ తెలియజేయడమైనది. ఆరోగ్యరీత్యా ఎలాంటి సమస్యలు ఉన్నానేరుగా వైద్య నిపుణులను సంప్రదించడం మంచిది)

RNI TGTEL/25/A5065
vaartha sandhya వార్త సంధ్య
తెలుగు దిన పత్రిక
నిజం నిర్భయంగా మీ ముందుకు


# ఫుడ్ డెలివరీ బిజినెస్‌లోకి ఫ్లిప్ కార్ట్ స్విగ్గీ, జొమాటోకు దబిడ దిబిడే

ఈ కామర్స్ దిగ్గజం ఫ్లిప్‌కార్ట్‌లో త్వరలోనే ఫుడ్ డెలివరీ బిజినెస్ లోకి అడుగు పెట్టే అవకాశం ఉందని వార్తలు వస్తున్నాయి. వాల్‌మార్ట్ యాజమాన్యంలోని ఫ్లిప్ కార్ట్ జొమాటో, స్విగ్గీ సంస్థలకు పోటీ ఇచ్చేందుకు రాబోయే రోజుల్లో ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీ మార్కెట్‌లోకి ప్రవేశించడానికి సిద్ధమవుతోంది. మొదటగా కొన్ని నగరాల్లో స్టార్ట్ చేసి క్రమంగా విస్తరించేందుకు కంపెనీ భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఫ్లిప్‌కార్ట్ గ్రూప్ సీఈఓ కళ్యాణ్ కృష్ణమూర్తి, రాబోయే కొద్ది వారాల్లో కంపెనీ తన ఫుడ్ డెలివరీ సేవను ప్రారంభిస్తుందని ధృవీకరించినట్లు ఓ బిజినెస్ వెబ్ సైట్ పేర్కొంది. ఫ్లిప్‌కార్ట్ మొదట ఈ సేవను పరిమిత సంఖ్యలో వినియోగదారులకు పరిచయం చేస్తుందని, ఆ తర్వాత వినియోగదారుల స్పందనను అర్థం చేసుకుని క్రమంగా విస్తరిస్తుందని ఆయన తెలిపారు. "తమ ఇతర వ్యాపారాల మాదిరిగానే కంపెనీ మొదట ఈ సేవను పరిమిత స్థాయిలో పరిచయం చేస్తుంది, వినియోగదారులతో దాని విలువ ప్రతిపాదనను పరీక్షిస్తుంది, అభిప్రాయాన్ని సేకరిస్తుంది వినియోగదారుల అంచనాలను అందుకునే వరకు సేవను మెరుగుపరుస్తూనే ఉంటుంది. ఆ తర్వాత మాత్రమే ఫ్లిప్‌కార్ట్ ఈ సేవను ఎక్కువ మందికి విస్తరించడం ప్రారంభిస్తుంది" అని ఆయన వివరించారు. వినియోగదారులు ఈ ఫుడ్ డెలివరీ సేవను ఒక ప్రత్యేక యాప్ ద్వారా, అలాగే ప్రధాన ఫ్లిప్‌కార్ట్ యాప్ నుంచీ పొందగలరని కృష్ణమూర్తి తెలిపారు. అయితే ఈ సేవకు ఏ పేరు పెడతారో లేదా




ఏ నగరంలో దీనిని మొదట ప్రారంభిస్తారో ఆయన వెల్లడించలేదు. ఫ్లిప్‌కార్ట్ ప్రభుత్వ ఓపెన్ నెట్‌వర్క్ ఫర్ డిజిటల్ కామర్స్ తో అనుసంధానం కావడం ద్వారా ఈ సేవను ప్రారంభించనుంది. ఇప్పటికే ఉన్న ఫుడ్ డెలివరీ ప్లాట్‌ఫామ్‌లతో ఫ్లిప్‌కార్ట్ ఎలా పోటీ పడబోతోందనే దానిపై చర్చించకుండా, వినియోగదారులకు కొత్తదనాన్ని అందించగలమని విశ్వసించినప్పుడే కంపెనీ ఒక వ్యాపారంలోకి ప్రవేశిస్తుందని కృష్ణమూర్తి అన్నారు. వినియోగదారులు తక్కువ ధరలు మాత్రమే చూడరని.. వినియోగదారులు విస్తృత శ్రేణి రెస్టారెంట్లు, నమ్మకమైన సేవ, వేగవంతమైన డెలివరీలు, సులభమైన మొత్తం అనుభవాన్ని కూడా ఆశిస్తారని ఆయన తెలిపారు. ఈ సర్వీసును దేశవ్యాప్తంగా విస్తరించే ముందు ఫ్లిప్‌కార్ట్ ఈ అన్ని రంగాలను మెరుగుపరచడంపై దృష్టి పెడుతుందన్నారు. ఫ్లిప్‌కార్ట్ యాప్‌లో ఫుడ్ డెలివరీ కూడా భాగమైతే, ఇతర ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా ఇప్పటికే అందుబాటులో ఉన్న చాలా రెస్టారెంట్లు అందులో కూడా కనిపిస్తాయని వినియోగదారులు సహజంగానే ఆశిస్తారని ఆయన పేర్కొన్నారు. వ్యాపారాన్ని విస్తరిస్తున్న కొద్దీ, కంపెనీ ఒక సమగ్రమైన రెస్టారెంట్ కేటలాగ్‌ను రూపొందించడానికి కృషి చేస్తుందని ఆయన అన్నారు. డిస్క్లైమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి. ఈ కథనాన్ని కేవలం సమాచారంగా మాత్రమే పరిగణించండి.

# 14 అంకెల సీకేవైసీ నంబర్ అంటే ఏమిటీ దీని వల్ల ఉపయోగం

మీకు సీకేవైసీ అంటే ఏమిటో తెలుసా. సీకేవైసీ అంటే సెంట్రల్ నో యువర్ కస్టమర్. ఇది 14 అంకెల ప్రత్యేక గుర్తింపు సంఖ్య. ఇది బ్యాంక్, ఇతర ఆర్థిక ఖాతాలను సులభంగా, పారదర్శకంగా ఉండడానికి ఉపయోగపడుతుంది. పదే పదే బ్యాంకుల్లో కేవైసీ లేకుండా సీకేవైసీని తీసుకొచ్చారు. ఈ 14 అంకెల ప్రతేక గుర్తింపు సంఖ్య వివిధ బ్యాంకులలో ఖాతా తెరిచే ప్రక్రియను సరళతరం చేస్తుంది. ఆర్థిక లావాదేవీలను సులభతరం చేస్తుంది. ఇతర ఆర్థిక సంస్థలలో ఖాతాలను తెరవడంలో సహాయపడుతుంది.నంబర్ అనేది 'సెంట్రల్ ఖీజ రికార్డ్స్ రిజిస్ట్రీ'లో భద్రపరిచి ఉంటుంది. మీ ఖీజ వివరాలు ఒకసారి నమోదైన తర్వాత, ఆర్థిక సంస్థలు మీ అనుమతితో అవసరమైనప్పుడు ఆ వివరాలను పొందవచ్చు. దీనివల్ల ప్రతిసారీ కేవైసీ ప్రక్రియను పూర్తి చేయాల్సిన అవసరం ఉండదు. మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడి పెట్టాలన్నా, ఇన్సూరెన్స్ పాలసీ తీసుకోవాలన్నా కేవైసీ అడుగుతారు. ఇందుకు కోసం ఆధార్, పాన్ కార్డులు పట్టుకుని డాక్యుమెంట్ల జిరాక్స్‌లు సమర్పించాల్సి ఉంటుంది. ఇలా ప్రతిసారి చేయాలన్న ఇబ్బంది. అందుకే రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 14 అంకెలతో కూడిన 'సెంట్రల్ కేవైసీ' నంబర్ తీసుకొచ్చింది. దీనివల్ల కాగితపు పని తగ్గుతుంది. సమయం వృథా కాదు. సీకేవైసీ నంబర్‌ను పొందడానికి అనేక మార్గాలు ఉన్నాయి. సీకేవైసీ నంబర్ సమాచారం కోసం మీ బ్యాంక్ లేదా ఆర్థిక సంస్థను సంప్రదించవచ్చు. లేదా 7799022129 నంబర్‌కు మిస్డ్ కాల్ ఇవ్వొచ్చు. దీని ద్వారా మీరు మీ జఖీజ నంబర్‌ను తెలుసుకోవచ్చు. మీరు లింక్ ద్వారా అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చు. జఖీజ స్థితి గురించి ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని, అప్రమత్తంగా ఉండాలని ఆర్బీఐ సూచిస్తోంది. సీకేవైసీ వల్ల అనేక ఉపయోగాలు ఉన్నాయి. మీరు మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడి పెట్టడానికి డీ మ్యాట్ ఖాతా ఓపెన్ చేయాలంటే.. కేవైసీ చేసుకోవాలి. ఆ తర్వాత మీరు బ్యాంకు అకౌంట్ ఓపెన్ చేయాలంటే.. ఇక్కడ కేవైసీ చేయాలి. అయితే సీకేవైసీ నంబర్ ఉంటే.. ఎక్కడ కేవైసీ అవసరం లేకుండా సీకేవైసీ నంబర్ చెబితే సరిపోతుంది. సీకేవైసీలో మీ వివరాలు అన్ని సెంట్రల్ కేవైసీ రికార్డ్స్ రిజిస్ట్రీ సేవ్ ఉంటుంది. సి-కేవైసీ అనేది భారతీయ ఆర్థిక వ్యవస్థలో కస్టమర్ ఆన్‌బోర్డింగ్ ప్రక్రియను వేగవంతం చేయడానికి ఉపయోగపడనుంది. డిస్క్లైమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు




లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి. ఈ కథనాన్ని కేవలం సమాచారంగా మాత్రమే పరిగణించండి.

# ప్లాస్టిక్ రూపాయి నోట్లకు ఆర్బీఐ గ్రీన్ సిగ్నల్

### పాలిమర్ నోట్లను ఎందుకు తీసుకురావాలనుకుంటోంది

భారత బ్యాంకింగ్ రంగంలో ఒక చారిత్రాత్మక మార్పుకు నాంది పలుకుతూ.. దేశంలోనే మొట్టమొదటిసారిగా పాలిమర్ (ప్లాస్టిక్) కరెన్సీ నోట్లను ప్రవేశపెట్టే దిశగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కీలక అడుగులు వేస్తోంది. దాదాపు శతాబ్ద కాలంగా డబ్బు ముద్రణ కోసం కేవలం ప్రత్యేక కాగితంపైనే ఆధారపడిన ఆర్బీఐ. ఇప్పుడు అధునాతన భద్రతా ఫీచర్లతో కూడిన పాలిమర్ సబ్‌స్ట్రేట్ షీట్ల సరఫరా కోసం అంతర్జాతీయంగా టెండర్లను ఆహ్వానించింది. ఆర్బీఐకి చెందిన కరెన్సీ ముద్రణ విభాగమైన భారతీయ రిజర్వ్ బ్యాంక్ నోట్ ముద్రన్ ఈ టెండర్లను జారీ చేస్తూ.. అర్హులైన దేశీయ, అంతర్జాతీయ తయారీదారులను ఆగస్టు 18 లోగా బిడ్లు సమర్పించాల్సిందిగా కోరింది. అయితే ఈ నోట్లను ఏ ఏ ముఖ విలువలలో ప్రవేశపెడతారు.. వీటికి సంబంధించిన కాలపరిమితి ఏమిటనేది ప్రస్తుతానికి రహస్యంగా ఉంచారు. దేశ రక్షణను దృష్టిలో ఉంచుకుని ఈ టెండర్‌లో కేంద్ర ప్రభుత్వం అత్యంత కఠినమైన జాతీయ భద్రతా నిబంధనలను విధించింది. బిడ్లు దాఖలు చేసే సంస్థలు తప్పనిసరిగా భారత ప్రభుత్వం నుండి భద్రతా అనుమతి పొందాల్సి ఉంటుంది. అంతేకాకుండా చైనా లేదా పాకిస్తాన్ దేశాలలో సదరు కంపెనీలకు ఉన్న వ్యాపారాలు లేదా కార్యకలాపాలను ఈ భారతీయ ఒప్పందం నుండి పూర్తిగా వేరుగా ఉంచాలి.రూ.100, రూ.200 నోట్లను ఇళ్లలో దాచుకుంటున్న ప్రజలు.. అసలు కారణం ఏమిటి భారతదేశానికి సరఫరా చేసే ప్రత్యేక కరెన్సీ సబ్‌స్ట్రేట్ తయారీ కోసం ఈ రెండు దేశాల నుండి ఎలాంటి ముడి పదార్థాలను సేకరించకూడదని.. అలాగే భారతదేశం కోసం రూపొందించిన ఈ ప్రత్యేక సబ్‌స్ట్రేట్‌ను మరే ఇతర మూడవ దేశానికి సరఫరా చేయబోమని కంపెనీలు గ్యారంటీ ఇవ్వవలసి ఉంటుంది. ఈ టెండర్‌లో పాల్గొనడానికి అంతర్జాతీయ కంపెనీలకు కనీసం గత మూడు సంవత్సరాలుగా వివిధ దేశాల కేంద్ర బ్యాంకులకు పాలిమర్ సబ్‌స్ట్రేట్‌ను సరఫరా చేసిన అనుభవం ఉండాలి. ప్రారంభంలో ప్రయోగాత్మక పరిశీలనల కోసం రెండు డినామినేషన్‌లకు ఒక్కొక్కదానికి 34 వేల చొప్పున మొత్తం 68 వేల రీముల షీట్లను సేకరించనున్నారు. ఈ క్షేత్రస్థాయి పరీక్షలు విజయవంతమైతే భవిష్యత్తులో పెద్ద ఎత్తున పాలిమర్ నోట్ల కొనుగోళ్లు జరుపుతారు. మన్నికైన ప్లాస్టిక్ ఫిల్మ్‌లతో తయారయ్యే ఈ పాలిమర్ నోట్లు సాధారణ కాగితపు నోట్ల కంటే ఎక్కువ కాలం మన్నుతాయి.అంత సులభంగా చిరిగిపోవు. అందువల్ల మార్కెట్లో పాడైపోయిన నోట్లను పదే పదే మార్చాల్సిన అవసరం ప్రభుత్వానికి తప్పుతుంది. డిజిటల్ చెల్లింపులు వేగంగా విస్తరిస్తున్నప్పటికీ దేశంలో నగదుకు డిమాండ్ మాత్రం తగ్గలేదు. మార్చి 2026 చివరి నాటికి




చలామణిలో ఉన్న మొత్తం కరెన్సీ విలువ 12 శాతం పెరిగి రూ. 41.23 లక్షల కోట్లకు చేరింది. ఇందులో రూ. 500 నోట్లు అత్యధికంగా 86 శాతం వాటాను కలిగి ఉన్నాయి. కరెన్సీ జీడీపీ నిష్పత్తి కూడా గత ఏడాది 11.7 శాతం నుండి 12.1 శాతానికి పెరిగింది. అయినప్పటికీ ముద్రణ అవసరాలు తగ్గడం వల్ల 2025-26 ఆర్థిక సంవత్సరంలో నోట్ల ముద్రణ ఖర్చులు పావు వంతు తగ్గి రూ. 4,875 కోట్లకు చేరినట్లు ఆర్బీఐ వార్షిక నివేదిక పేర్కొంది. రాబోయే రోజుల్లో పాలిమర్ నోట్లు పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే ఆర్బీఐకి కరెన్సీ నిర్వహణ ఖర్చులు మరింతగా తగ్గే అవకాశం ఉంది.

# పశ్చిమాసియా ఉద్రిక్తతలు ఉన్నా రికార్డు స్థాయిలో భారత్ చమురు దిగుమతులు

### జూన్ నెలలో రికార్డు స్థాయిలో ముడిచమురు దిగుమతులు చేసుకున్న భారత్ , ఎలా సాధ్యమైందంటే

పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు కొనసాగుతున్నప్పటికీ, భారత్ జూన్ నెలలో రికార్డు స్థాయిలో ముడిచమురు దిగుమతులు చేసుకుంది. కేవలం ఆ ఒక్క నెలలోనే భారత్ రోజుకు 4.93 మిలియన్ బ్యారెళ్ల ముడిచమురును దిగుమతి చేసుకుందని ఎనర్జీ ఇంటెలిజెన్ సంస్థ 'కెప్లర్ పేర్కొంది. భారత్ ఈ స్థాయిలో చమురు దిగుమతి చేసుకోవడం ఇదే తొలిసారి కావడం గమనార్హం.రష్యా నుంచే సగానికి పైగా దిగుమతులు కెప్లర్ సంస్థకు చెందిన విశ్లేషకుడు సుమిత్ రిటోలియా తెలిపిన వివరాల ప్రకారం, ఈ జూన్ నెలలో రష్యా నుంచి భారత్ చేసుకునే ముడిచమురు దిగుమతులు రోజుకు 2.6 మిలియన్ బ్యారెళ్లకు పెరిగాయి. దీనితో భారత్‌కు అత్యంత పెద్ద చమురు సరఫరాదారుగా రష్యా తన స్థానాన్ని మరింత పటిష్టం చేసుకుంది. జూన్ నెలలో భారత్ దిగుమతి చేసుకున్న మొత్తం చమురులో రష్యా వాటా సగానికిపైగా ఉండడం గమనార్హం. వాస్తవానికి మే నెలలో రష్యా నుంచి భారత్ రోజుకు 2.13 మిలియన్ బ్యారళ్లు దిగుమతి చేసుకుంది. ఆ నెలలో భారత్ చేసుకున్న మొత్తం దిగుమతుల్లో రష్యా వాటా 36.5 శాతంగా ఉంది.ఉక్రెయిన్ యుద్ధం మొదలైన తర్వాత ఉక్రెయిన్‌పై రష్యా దాడి చేసిన తర్వాత యూరోపియన్ దేశాలు రష్యా చమురుపై ఆంక్షలు విధించాయి. దీనితో రష్యా తన ముడిచమురును భారీ రాయితీతో విక్రయించేందుకు సిద్ధమైంది. దీనిని అవకాశంగా చేసుకొని, రష్యా నుంచి భారత్ ముడిచమురు కొనుగోళ్లను భారీగా పెంచింది. దీనితో 2022-23 ఆర్థిక సంవత్సరం నుంచి రష్యానే భారత్‌కు అతిపెద్ద చమురు సరఫరాదారుగా కొనసాగుతోంది.భారత్ వ్యూహాత్మక విజయం పశ్చిమాసియా ఘర్షణల కారణంగా, హర్మూజ్ జలసంధిలో చమురు నౌకల రవాణాలకు ఇబ్బందులు ఏర్పడ్డాయి. దీనితో చమురు ధరలు అమాంతం పెరిగిపోయాయి. అయినప్పటికీ భారత్ వివిధ దేశాల నుంచి చమురును సేకరిస్తూ, దేశీయ అవసరాలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిరంతర సరఫరా ఉండేలా చూసుకుంది. "గడచిన 100 రోజులుగా భారత ముడిచమురు దిగుమతులు ఎలాంటి అంతరాయం లేకుండా స్థిరంగా కొనసాగుతున్నాయి. ప్రపంచంలోని ప్రధాన చమురు దిగుమతి దేశాల్లో భారత్ ప్రస్తుతం అత్యంత సురక్షితమైన స్థితిలో ఉంది. ముందస్తు ప్రణాళికలతో, వైవిధ్యమైన కొనుగోలు వ్యూహాలతో చమురు సరఫరా తగ్గకుండా భారత్ చూసుకోగలిగింది" అని కెప్లెర్ అనలిస్టు సుమిత్ రిటోలియా పేర్కొన్నారు.ముడిచమురు బుకింగ్ ఎలా చేస్తారు "సాధారణంగా ముడిచమురు కార్గోలను ఒకటి నుంచి రెండు నెలల ముందే బుక్ చేసుకుంటారు. ఈ పద్ధతిలోనే భారత్‌కు చెందిన చమురు శుద్ధి కర్మాగారాలు (రిఫైనరీలు) ఆగస్టు మొదటి వారం వరకు కావాల్సిన చమురును దిగుమతి చేసుకున్నాయి. అందువల్ల భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు కొనసాగినప్పటికీ, ప్రస్తుతానికి అదనపు కొనుగోళ్లు జరపాల్సిన అవసరం



లేకుండా పోయింది. వైవిధ్యమైన వనరుల నుంచి చమురును సేకరించడం, రిఫైనరీ ఆర్థక వ్యవస్థను సమర్థవంతంగా నిర్వహించడంలో భారత చమురు సంస్థలు సాధించిన విజయానికి ఈ రికార్డు స్థాయి దిగుమతులే నిదర్శనం" అని సుమిత్ రిటోలియా పేర్కొన్నారు.భవిష్యత్తు అంచనాలు రానున్న రోజుల్లో ప్రపంచ ముడిచమురు సరఫరా తగినంతగా అందుబాటులో ఉంటుందని అంచనా వేస్తున్నారు. ఆఫ్రికా, రష్యా, వెనెజువెలా దేశాల నుంచి దిగుమతులు పెరగడం, ఒపెక్ ప్లస్ దేశాల ఉత్పత్తి పెరగడం, హర్మూజ్ జలసంధి ద్వారా చమురు రవాణా నిరంతరాయంగా కొనసాగుతుండడమే ఇందుకు కారణం. అమెరికా-ఇరాన్ మధ్య తాత్కాలిక శాంతి ఒప్పందం కుదిరిన తర్వాత ముడిచమురు ధరలు తగ్గాయి. కనుక సమీప భవిష్యత్తులో ఈ చమురు సరఫరాకు ఎలాంటి ముప్పు ఉండకపోవచ్చని భావిస్తున్నారు.ఇక సమీప భవిష్యత్తులో ఇరాన్ నుంచి భారతదేశానికి ముడిచమురు దిగుమతులు చెప్పుకోదగ్గ స్థాయిలో పునఃప్రారంభం అయ్యే అవకాశం ఉందని సుమిత్ రిటోలియా తెలిపారు. జులై లేదా ఆగస్టు నెలల్లో ఒకటి లేదా రెండు కార్గోలు వచ్చే అవకాశం ఉన్నప్పటికీ, ఆగస్టు ప్రారంభం వరకు ఇండియన్ రిఫైనరీలకు కావాల్సిన ముడిచమురు ఇప్పటికే సిద్ధంగా ఉందని ఆయన అన్నారు. అయితే ఇరాన్ నుంచి చమురు దిగుమతి అనేది, ఆగస్టు 21 తర్వాత ఆంక్షల కొనసాగింపు లేదా సడలింపుపై ఆధారపడి ఉంటుంది. ప్రపంచంలో మూడో అతిపెద్ద ముడిచమురు దిగుమతిదారు, వినియోగదారు అయిన భారత్, తన చమురు అవసరాల్లో 88 శాతం కంటే ఎక్కువ ఇంపోర్ట్స్ ద్వారానే తీర్చుకుంటోంది. ముఖ్యంగా 2022 నుంచి రాయితీ ధరకు లభిస్తున్న రష్యా చమురును భారత్ భారీగా కొనుగోలు చేస్తోంది.

# అమరావతిలో ఎకరా భూమి కొనాలంటే రూ.8.20 కోట్లు పెట్టాల్సిందే

### అమాంతం రేట్లు పెంచేసిన కారణం ఏంటంటే



ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి సంస్థ అమరావతిని అంతర్జాతీయ ప్రమాణాలతో తీర్చిదిద్దే లక్ష్యంలో భాగంగా కీలకమైన నిర్ణయం తీసుకుంది. రాజధాని ప్రాంతంలో ప్రపంచ స్థాయి ఆతిథ్య, విద్యా మౌలిక సదుపాయాలను బలోపేతం చేసేందుకు గాను. స్టార్ కేటగిరీ హోటళ్లు, ప్రైవేట్ పాఠశాలల స్థాపనకు ప్రతిపాదనలను ఆహ్వానిస్తూ టెండర్లను జారీ చేసింది. ఈ కేటాయింపుల్లో భాగంగా అమరావతి చరిత్రలోనే ప్రభుత్వ భూములకు సరికొత్త రికార్డు ధరలను నిర్ణయించడం విశేషంగా చెప్పుకోవచ్చు. రాజధాని నగరానికి వస్తున్న దేశీయ, అంతర్జాతీయ పెట్టుబడిదారులు, ప్రజాప్రతినిధులు, విదేశీ కన్సల్టెంట్ల అవసరాల కోసం మూడు త్రీ స్టార్, రెండు ఫోర్ స్టార్ హోటళ్ల ఏర్పాటుకు సీఆర్డీఏ శ్రీకారం చుట్టింది. తుళ్ళూరు, రాయపూడి, వెంకటపాలెం ప్రాంతాలలో మొత్తం 9.19 ఎకరాల భూమిని ఇందుకోసం కేటాయించారు. అమరావతిలో ఇప్పటివరకు ప్రభుత్వ భూములకు లేనంతగా ఎకరానికి రూ. 8.20 కోట్ల రికార్డు ధరను నిర్ణయించి.. ఫ్రీహోల్డ్ ప్రాతిపదికన ఈ భూములను కేటాయించనున్నారు. ఈ హోటళ్ల ఏర్పాటుకు డెవలపర్లు కనీసం రూ. 75 కోట్ల పెట్టుబడి పెట్టడం తప్పనిసరి. ప్రతి హోటల్‌లో కనీసం 125 నుండి 175 గదులు ఉండాలని, అవి 5-స్టార్ ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలని స్పష్టం చేసింది. అంతేకాకుండా భవనంపై తప్పనిసరిగా హెలిప్యాడ్ ఏర్పాటు చేయాలని.. కన్వెన్షన్ హాళ్ల ద్వారా ఏడాదికి కనీసం 2,500 మందికి ఉపాధి కల్పించేలా ప్రణాళిక ఉండాలని నిబంధనలు విధించింది. అలాగే ప్రతి ఏడాది 15 రోజుల పాటు హోటల్ గదులను, ప్రభుత్వ సమావేశాల కొరకు బ్యాంకెట్ హాళ్లను కూడా సీఆర్డీఏ వినియోగానికి ఉచితంగా అందుబాటులో ఉంచాల్సి ఉంటుంది. నిబంధనలు ఉల్లంఘిస్తే జరిమానాలు.. బ్యాంకు గ్యారంటీ జప్తు వంటి చర్యలు ఉంటాయని టెండర్లలో స్పష్టం చేసింది. అమరావతి మావిగన్. ఏపీ ఎకానమీకి ఏది లాభం. రియల్ ఎస్టేట్ నుంచి ఐటీ పెట్టుబడుల వరకు ప్రభావమెంత.. మరోవైపు రాజధాని ప్రాంతంలో నాణ్యమైన అంతర్జాతీయ స్థాయి విద్యను అందుబాటులోకి తెచ్చేందుకు లోయర్ కిండర్ గార్టెన్ నుండి 12వ తరగతి వరకు విద్యనందించే ఐదు ప్రైవేట్ పాఠశాలల స్థాపనకు సీఆర్డీఏ ప్రతిపాదించింది. తుళ్లూరు, నవులూరు, పెనుమాక, కృష్ణాయపాలెం, దొండపాడు ప్రాంతాలలో మొత్తం 15.80 ఎకరాల భూమిని ఇందుకోసం కేటాయించారు. ఈ పాఠశాలల కోసం ఎకరానికి రూ. 4.10 కోట్ల ధరను నిర్ణయించి.. 33 సంవత్సరాల కాలానికి లీజు ప్రాతిపదికన భూములను కేటాయించనున్నారు. ఈ రెండు ప్రతిష్టాత్మక ప్రాజెక్టులకు సంబంధించిన టెండర్ పత్రాలు ఇప్పటికే అందుబాటులోకి వచ్చాయి. హోటల్ డెవలపర్‌ల కోసం జూలై 22న ప్రీ ప్రపోజల్ సమావేశాన్ని నిర్వహించనుండగా, బిడ్‌లను సమర్పించడానికి జూలై 30ని ఆఖరి గడువుగా నిర్ణయించారు. అమరావతిలో రాజధాని నిర్మాణ పనులు వేగవంతం అవుతున్న తరుణంలో.. సీఆర్డీఏ తీసుకున్న ఈ నిర్ణయం నగరాభివృద్ధిలో మరో మైలురాయిగా నిలవనుంది.

# రెండు వారాల్లో భారీగా పెరిగిన బ్యాంకు డిపాజిట్లు





బ్యాంకుల్లో డిపాజిట్లు భారీగా పెరిగాయి. జూన్ 30, 2026 నాటికి బ్యాంకుల వద్ద ఉన్న మొత్తం డిపాజిట్లు రూ. 265.4 లక్షల కోట్లకు పెరిగాయి. డిమాండ్, టైమ్ డిపాజిట్లు రెండింటిలోనూ పెరుగుదల నమోదు చేసింది. గత రెండు వారాల వ్యవధిలోనే వ్యవస్థలో సుమారు రూ. 7 లక్షల కోట్లు మేర పెరుగుదల నమోదైంది. ఈ తాజా పెరుగుదలతో 2026-27 ఆర్థిక సంవత్సరంలో మొదటి త్రైమాసికానికి డిపాజిట్ల వృద్ధి రేటు 13.3%కి పెరిగింది. 29 ఏళ్లలో ఇది మూడో అత్యధిక వృద్ధి. ఇది ఏడాది క్రితం 10.1 శాతంగా ఉంది. రెండు వారాల వ్యవధిలో ఈ పెరుగుదల ఉన్నప్పటికీ.. డిపాజిట్ల వృద్ధి రేటు రుణాల (క్రెడిట్) వృద్ధి రేటు కంటే తక్కువగా ఉంది. జూన్ 30, 2026 నాటికి బ్యాంక్ రుణాలు రూ. 219.3 లక్షల కోట్లుగా ఉన్నాయి.ఈ రెండు వారాల కాలంలో రుణాలు రూ. 3.8 లక్షల కోట్లకు పెరిగాయి. వార్షికంగా రుణాల వృద్ధి రేటు 18.6 శాతంగా నమోదు అయింది. మొదటి మూడు నెలల్లో నమోదైన వృద్ధి ఆ రెండు వారాల వృద్ధి కంటే తక్కువగా ఉంది. విదేశీ నిధుల రాబట్టడానికి, రూపాయి విలువను బలోపేతం చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంది. దీంతో భారత్ కు 7 బిలియన్ డాలర్ల విదేశీ సంస్థాగత పెట్టుబడులు వచ్చాయిని ఎస్బీఐ చీఫ్ ఎకనామిస్ట్ సౌమ్య కాంతి ఘోష్ తెలిపారు. ఆ సంఖ్య 15 బిలియన్ డాలర్లుగా ఉండవచ్చని తెలుస్తోంది. డిపాజిట్ల వృద్ధి కంటే రుణాల వృద్ధి ఎక్కువగా కొనసాగుతుండటంతో ప్రధానంగా ప్రభుత్వ సెక్యూరిటీలలో ఉండే తమ పెట్టుబడుల విషయంలో బ్యాంకులు నెమ్మదిగా వ్యవహరిస్తున్నాయి. మొదటి త్రైమాసికం ముగిసే సమయానికి బ్యాంకుల పెట్టుబడులు రూ. 70.9 లక్షల కోట్లుగా నమోదయ్యాయి. ఇక డెట్ ఎఫ్ఏఆర్ ఇన్ ఫ్లోస్ విలువ 2.7 బిలియన్ డాలర్లకు పెరిగింది. గత ఏడాది రూ.2.4 లక్షల కోట్లుగా ఉన్న బ్యాంక్ క్రెడిట్ ఈ ఏడాది రూ.5.6 లక్షల కోట్లకు పెరిగింది. ఈ భారీ డిపాజిట్ల వల్ల బ్యాంకుల్లో లిక్విడిటీ మరింత మెరుగయ్యే అవకాశం ఉంది. భవిష్యత్ లో బ్యాంకులు రుణాలు ఎక్కువగా ఇచ్చే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. బ్యాంకులు ఎక్కువగా హోం లోన్, బంగారంపై లోన్లు ఇస్తున్నాయి. అయితే ఇందులో ఇల్లు, బంగారం తాకట్టు పెట్టుకుని రుణాలు ఇవ్వడం వల్ల బ్యాంకులకు రుణాలు డిఫాల్ట్ అయ్యే అవకాశం తక్కువగా ఉంటుంది. దేశంలో బంగారంపై రుణాలు క్రమంగా పెరుగుతున్నాయి. బంగారం ధర పెరగడం కూడా ఇందుకు కారణంగా చెబుతున్నారు. 2026 ఆర్థిక సంవత్సరంలో బంగారం రుణాలు దాదాపు 84 శాతం పెరిగాయి. బంగారం ధర పెరగడం వల్ల రుణం కూడా ఎక్కువ వస్తున్న తరుణంలో చాలా మంది బంగారం తాకట్టు పెట్టి లోన్లు తీసుకుంటున్నారు. అంతే కాకుండా బ్యాంకులు బంగారం తనఖా పెట్టుకుని తక్కువ వడ్డీకే రుణాలు ఇవ్వడం కూడా బంగారం రుణాలు పెరగడానికి కారణమైందని ఓ నివేదిక పేర్కొంది.

# డిఫెన్స్ మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడి పెట్టాలనుకుంటున్నారా




మ్యూచువల్ ఫండ్లలో ఎక్కువ లార్జ్ క్యాప్, మిడ్ క్యాప్, స్మాల్ క్యాప్, ఫ్లెక్సీ క్యాప్, ఇండెక్స్ ఫండ్ల గురించి మాట్లాడుకుంటాం. అయితే థీమేటిక్ ఫండ్ల గురించి ఎక్కువగా మాట్లాడుకోరు. అయితే సైకిళ్లను బట్టి థీమేటిక్ ఫండ్స్ రాబడి ఇస్తాయని నిపుణులు చెబుతున్నారు. అయితే గత రెండు, మూడు సంవత్సరాలుగా భారత్ డిఫెన్స్ కంపెనీలు ఎగుమతులు పెంచాయి. ప్రభుత్వం కూడా డిఫెన్స్ బడ్జెట్ పెంచింది. ఈ నేపథ్యంలో డిఫెన్స్ స్టాక్ భారీగా ర్యాలీ అయ్యాయి. అందుకే ఏఎంసీ కంపెనీలు డిఫెన్స్ థీమేటిక్ ఫండ్స్ తీసుకొచ్చాయి. హెచ్ డీఎఫ్ సీ ఏఎంసీ మొదటగా ఎణఖీజ డిఫెన్స్ ఫండ్ తీసుకొచ్చింది. ప్రస్తుతం ఈ ఫండ్ రూ. 9,724.3 కోట్లను మెయింటేన్ చేస్తోంది. ఈ ఫండ్ రాబడి కూడా బాగానే ఇచ్చింది. హెచ్ డీఎఫ్సీ డిఫెన్స్ ఫండ్ బెంచ్‌మార్క్ కంటే 18.2 శాతం రిటర్న్ ఇచ్చింది. మూడు సంవత్సరాల్లో 32.7 శాతం రాబడి ఇచ్చింది. ఒక నెలలో ఈ ఫండ్ 5.9 శాతం రాబడిని అందించింది. మూడు నెలలలో రూ. 25.8 శాతం రాబడి ఇచ్చింది. ఈ ఫండ్ తర్వాత డిఫెన్స్ ఇండెక్స్ ఫండ్లు వచ్చాయి. మోతీలాల్ ఓస్వాల్ నిఫ్టీ ఇండియా డిఫెన్స్ ఇండెక్స్ ఫండ్, ఆదిత్య బిర్లా సన్ లైఫ్ నిఫ్టీ ఇండియా డిఫెన్స్ ఇండెక్స్ ఫండ్, యాక్సిస్ నిఫ్టీ ఇండియా డిఫెన్స్ ఇండెక్స్ ఫండ్లు ఉన్నాయి. ఎణఖీజ డిఫెన్స్ ఫండ్ భారత్ ఎలక్ట్రానిక్ లిమిటెడ్, భారత్ ఫోర్జ్, హిందుస్థాన్ ఏరోనాటికల్, సోలార్ ఇండస్ట్రీస్, ఎంటీఆర్ టెక్నాలజీ, అస్ట్రో మైక్రోవేవ్ ప్రొడక్ట్ కంపెనీలో ఎక్కువగా పెట్టుబడి పెట్టింది. కాగా మోతీలాల్ ఓస్వాల్ నిఫ్టీ ఇండియా డిఫెన్స్ ఇండెక్స్ ఫండ్ గత సంవత్సర కాలంగా 20 శాతం రాబడి ఇచ్చింది. ఈ ఫండ్ డిఫెన్స్ ఇండెక్స్ కంపెనీల్లో పెట్టుబడి పెడుతుంది.




# జెట్ స్పీడ్.. నెల రోజుల్లోపే ‘ది ప్యారడైస్’ విలన్ సినిమా కంప్లీట్..!

కిల్ సినిమాతో సూపర్ పాపులారిటీ సంపాదించాడు రాఘవ్ జుయల్. ఈ టాలెంటెడ్ యాక్టర్ న్యాచరల్ స్టార్ నాని నటిస్తోన్న ది ప్యారడైస్‌లో విలన్‌గా కనిపించబోతున్నాడని తెలిసిందే. అయితే ఈ మూవీ కంటే ముందు రాఘవ్ జుయల్ హిందీ ప్రాజెక్ట్ ‘భాయ్ తేరా స్టార్ హై’ సినిమాలో హీరోగా కనిపించబోతున్నాడు. ఈ మూవీలో పాపులర్ డిజిటల్ కంటెంట్ క్రియేటర్ నిహారిక ఎన్‌ఎం ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. కాగా బాలీవుడ్ హంగామాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో డైరెక్టర్ కమ్ ప్రొడ్యూసర్ వివేక్ అగర్వాల్ ఆసక్తికర విషయం ఒకటి షేర్ చేసుకున్నారు. రాఘవ్ జుయల్ హీరోగా నటించిన భాయ్ తేరా స్టార్ హై సినిమాను కేవలం నెలలోపే షూట్ చేశారట. సినిమా మొదలవ్వగానే విస్తృతమైన వర్క్‌షాప్‌లను నిర్వహించామని.. ప్రతీ ఒక్క యాక్టర్ తమ లైన్స్‌ను ముందస్తుగానే నేర్చుకుని ప్రిపేర్ అవడం వల్లే సినిమా షూటింగ్‌ను త్వరగా పూర్తి చేసే అవకాశం దొరికిందని అన్నాడు. తాను ఓ పెద్ద సూపర్‌స్టార్ అవుతానని భ్రమల్లో బతికే ఒక యాక్టర్ చుట్టూ తిరిగే కథాంశంతో తెరకెక్కుతోంది ‘భాయ్ తేరా స్టార్ హై’. కానీ అతడు మాత్రం ఓ బ్యాడ్ నటుడిగా ఉండిపోతాడు. సంజయ్ కపూర్ ఈ చిత్రంలో కీలక పాత్రలో నటిస్తున్నాడు. వచ్చే వారం ఈ మూవీ ప్రేక్షకుల ముందుకు రానుంది. ది ప్యారడైస్ సినిమాతో టాలీవుడ్ ఎంట్రీ ఇస్తుండటం.. అది కూడా నానితో ఫైట్ చేయబోతుండటంతో అంచనాలు అమాంతం పెరిగిపోతున్నాయి.

# ‘ఆదర్శ కుటుంబం’లో పోలీస్‌గా నారా రోహిత్..

**బర్త్‌డే సందర్భంగా పవర్‌ఫుల్ ఫస్ట్ లుక్ విడుదల**




టాలీవుడ్‌లో మోస్ట్ లవబుల్ హీరోగా గుర్తింపు పొందిన విక్టరీ వెంకటేష్ ప్రధాన పాత్రలో, శ్రీనిధి శెట్టి హీరోయిన్‌గా, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ప్రతిష్ఠాత్మక చిత్రం ‘ఆదర్శ కుటుంబం’. పూర్తి స్థాయి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. హారికా అండ్ హాసిని క్రియేషన్స్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో నారా రోహిత్ కీలక పాత్రలో నటిస్తున్న విషయం తెలిసిందే. నేడు (జూలై 25) నారా రోహిత్ పుట్టినరోజు సందర్భంగా చిత్రబృందం ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతూ ప్రత్యేక పోస్టర్‌ను విడుదల చేసింది. ఈ పోస్టర్‌లో రోహిత్ ఎంతో స్టైలిష్, డైనమిక్ లుక్‌లో కనిపిస్తూ అభిమానులను ఆకట్టుకుంటున్నారు. ముఖ్యంగా పోస్టర్ బ్యాక్‌గ్రౌండ్‌లో కనిపించిన తెలంగాణ పోలీస్ బోర్డు ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. ఈ పోస్టర్‌తో నారా రోహిత్ ఈ సినిమాలో పోలీస్ అధికారిగా నటిస్తున్న విషయం దాదాపు ఖరారైంది. ఆయన పాత్ర సాధారణ పోలీస్ పాత్ర కాకుండా, మాస్ అప్పీల్‌తో పాటు కథను కీలక మలుపు తిప్పే శక్తివంతమైన అధికారిగా ఉండబోతుందని సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. చాలా కాలం తర్వాత రోహిత్ మరోసారి యూనిఫామ్‌లో కనిపించబోతుండటంతో అభిమానుల్లో ఆసక్తి మరింత పెరిగింది.ఇప్పటికే వెంకటేష్, త్రివిక్రమ్ కాంబినేషన్‌పై భారీ అంచనాలు ఉన్నాయి. కుటుంబ భావోద్వేగాలు, వినోదం, యాక్షన్ అంశాలను సమపాళ్లలో మేళవిస్తూ త్రివిక్రమ్ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నట్లు తెలుస్తోంది. వెంకటేష్ తనదైన కామెడీ టైమింగ్, ఎమోషనల్ పెర్ఫార్మెన్స్‌తో ప్రేక్షకులను అలరించనున్నారని సమాచారం. ఈ చిత్రానికి స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ ఎస్. థమన్ సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే ఆయన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, పాటలపై భారీ అంచనాలు ఉన్నాయి. అత్యున్నత నిర్మాణ విలువలతో హారికా అండ్ హాసిని క్రియేషన్స్ ఈ సినిమాను నిర్మిస్తోంది. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసి ‘ఆదర్శ కుటుంబం’ చిత్రాన్ని ఈ ఏడాది అక్టోబర్ 2న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయడానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. వెంకటేష్, త్రివిక్రమ్ కాంబినేషన్‌తో పాటు నారా రోహిత్ పవర్‌ఫుల్ పోలీస్ పాత్ర కూడా ఈ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలవనుందని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# కొత్త కాంబినేషన్?



ఓ వైపు కమర్షియల్ సినిమాల్లో హీరోయిన్‌గా, మరోవైపు లేడీ ఓరియంటెడ్ చిత్రాల్లో నటిస్తూ బిజీగా ఉన్నారు రష్మిక మందన్నా. మరోవైపు ఇటు సినిమాలు అటు ఓటీటీ ప్రాజెక్ట్స్‌తో తమకంటూ ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్నారు దర్శకులు రాజ్ నిడిమోరు (రాజ్), కృష్ణ దాసరి (డీకే). వీరిద్దరూ తాజాగా రష్మిక కోసం ఓ పవర్‌ఫుల్ కథని సిద్ధం చేస్తున్నారట. కాగా ఇటీవలే రాజ్ నిడిమోరు అందించిన కథతో సమంత లీడ్ రోల్‌లో రూపొందిన ‘మా ఇంటి బంగారం’ సినిమా సూపర్ హిట్ కావడంతో పాటు రూ. 100 కోట్లు వసూళ్లు సాధించిన సంగతి తెలిసిందే. అందం, అభినయంతో పాన్ ఇండియా స్థాయిలో తనకంటూ అభిమానులను సం పాదించుకున్న రష్మికతో ఇప్పుడు ఓ సినిమా ప్లాన్ చేస్తున్నారట రాజ్ అండ్ డీకే. ఈ ప్రాజెక్ట్‌కి సంబంధించిన కథా చర్చలు ఆరంభంలో ఉన్నాయని సమాచారం. రష్మిక ఇమేజ్‌ని దృష్టిలో పెట్టుకుని పూర్తి స్క్రిప్ట్ రెడీ చేసిన తర్వాత ఆమెను కలిసి వినిపించనున్నారట రాజ్--డీకే. మరి... వార్తల్లో ఉన్నట్లు ఈ కొత్త కాంబినేషన్ కుదురుతుందా? అనేది వేచి చూడాల్సిందే.

# ‘రామాయణ’కు రికార్డు స్థాయి ప్రమోషన్స్? ప్రచారానికే రూ.375 కోట్ల ఖర్చు చేస్తున్నారా..!



భారతీయ సినీ చరిత్రలో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కుతున్న మైథలాజికల్ చిత్రం రామాయణ’పై రోజురోజుకూ అంచనాలు పెరుగుతున్నాయి. బాలీవుడ్ దర్శకుడు నితీష్ తివారీ రూపొందిస్తున్న ఈ భారీ ప్రాజెక్ట్ రెండు భాగాలుగా ప్రేక్షకుల ముందుకు రానుంది. దాదాపు రూ. 4,000 కోట్ల వ్యయంతో రూపొందుతున్న ఈ చిత్రంలో రణ్‌బీర్ కపూర్ శ్రీరాముడిగా, సాయి పల్లవి సీతాదేవిగా, యష్ రావణుడి పాత్రలో నటిస్తున్నారు. మొదటి భాగాన్ని ఈ ఏడాది దీపావళి సందర్భంగా విడుదల చేయాలని, రెండో భాగాన్ని వచ్చే ఏడాది దీపావళికి ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని చిత్ర బృందం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఈ నేపథ్యంలో సినిమా ప్రమోషన్స్‌కు సంబంధించిన ఓ వార్త ఇప్పుడు సినీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న అధికారిక ట్రైలర్ జూలై 24న విడుదల కావాల్సి ఉన్నప్పటికీ, అది అనూహ్యంగా వాయిదా పడింది. ఈ నిర్ణయం వెనుక హాలీవుడ్ దిగ్గజ సంస్థ సోనీ పిక్చర్స్ ప్రపంచవ్యాప్త పంపిణీ హక్కులను దక్కించుకోవడమే ప్రధాన కారణమని సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది.అంతర్జాతీయ మార్కెట్‌ను దృష్టిలో పెట్టుకుని హాలీవుడ్ స్థాయిలో గ్రాండ్ మార్కెటింగ్ క్యాంపెయిన్ రూపొందిస్తున్న నేపథ్యంలో, కొత్త ప్రమోషనల్ ప్లాన్‌కు అనుగుణంగా ట్రైలర్ విడుదల తేదీని మార్చినట్లు తెలుస్తోంది. అయితే దీనిపై చిత్ర బృందం నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న సమాచారం ప్రకారం, విదేశీ మార్కెటింగ్ కోసం సోనీ పిక్చర్స్ దాదాపు రూ. 235 కోట్లు, భారతీయ నిర్మాతలు మరో రూ. 140 కోట్లు ఖర్చు చేయనున్నట్లు ప్రచారం జరుగుతోంది. మొత్తంగా ప్రచారం, గ్లోబల్ మార్కెటింగ్ కోసం సుమారు రూ. 375 కోట్ల బడ్జెట్ కేటాయించినట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఈ సమాచారం అధికారికంగా ధృవీకరించబడనప్పటికీ, ఒకవేళ ఇదే నిజమైతే భారతీయ సినిమా చరిత్రలో ప్రమోషన్స్ కోసం ఇంత భారీ మొత్తం కేటాయించిన తొలి చిత్రంగా ‘రామాయణ’ రికార్డు సృష్టించే అవకాశం ఉంది. ఈ చిత్రానికి ఆస్కార్ విజేతలు హాన్స్ జిమ్మర్, ఏ.ఆర్. రెహమాన్ కలిసి సంగీతం అందిస్తుండటం ప్రత్యేక ఆకర్షణగా మారింది. అత్యాధునిక ఐమాక్స్ ఫార్మాట్, ప్రపంచ స్థాయి విజువల్ ఎఫెక్ట్స్, భారీ ప్రొడక్షన్ డిజైన్‌తో ఈ చిత్రాన్ని అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా రూపొందిస్తున్నారు..



# నాపై ఒత్తిడి ఉండటం మంచిదే!: జై కృష్ణ

“నేను ఫ్యాన్స్‌కి ఇంకా ఏమీ ఇవ్వలేదు. అయినప్పటికీ వాళ్లు నాపై ఎంతో ప్రేమ చూపిస్తున్నారు. నేనీ సినిమా చేస్తున్నానని తెలియక ముందు నుంచే ఘట్టమనేని అభిమానులు నన్ను స పోర్ట్ చేశారు. అందుకే నటుడిగా వాళ్ల నమ్మకాన్ని నిలబెట్టాలి... నటుడిగా నన్ను నేను నిరూపించుకోవాలి. మంచి కథలు, మంచి పాత్రలు చేయాలనే ఆలోచన నాకు మొదట్నుంచే ఉంది. ఈ విషయంలో నాపై ఒత్తిడి ఉండటం మంచిదే. అది నన్ను మంచి కథల వైపు తీసుకువెళ్తుంది” అని జై కృష్ణ అన్నారు. సూపర్‌స్టార్ కృష్ణ మనవడు, మహేశ్‌బాబు సోదరుడు రమేష్‌బాబు కుమారుడు జై కృష్ణ ఘట్టమనేని హీరోగా పరిచయం అవుతున్న సినిమా ‘శ్రీనివాస మంగాపురం’. రవీనా టాండన్ కుమార్తె రాషా తడాని హీరోయిన్‌గా పరిచయం అవుతున్న ఈ సినిమాకు అజయ్ భూపతి దర్శకత్వం వహిం చారు. అశ్వినీదత్ సమర్పణలో పి. కిరణ్ నిర్మించిన ఈ సినిమా ఈ నెల 30న రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా శనివారం విలేకరులతో జై కృష్ణ చెప్పిన సంగతులు...

**నా 16 ఏళ్ల వయసులో యాక్టర్ కావాలని నిర్ణయించుకున్నాను.**

ఆ తర్వాత శిక్షణ తీసుకోవడం ప్రారంభించాను. రెండేళ్లు ముంబై, తర్వాత పాండిచ్చేరి, నెక్స్ న్యూయార్క్ వెళ్లి యాక్టింగ్‌లో శిక్షణ తీసుకున్నాను. ఆ తర్వాత ఇండియా వచ్చి కథలు వినడం ప్రారంభించాను. కొన్ని కథలు విన్న తర్వాత, నిర్మాత పి. కిరణ్‌గారి ద్వారా దర్శకుడు అజయ్ భూపతిగారిని కలిశాను. అజయ్‌గారు చెప్పి కథ నచ్చడంతో, ‘శ్రీనివాస మంగాపురం’ సినిమా చేశాను. మంచి క్యారెక్టరైజేషన్, మంచి ఎమోషన్‌తో కూడిన కథతో ప్రేక్షకుల ముందుకు రావాలనుకున్నాను. నేను అనుకున్న అంశాలు ఈ కథలో కుదిరాయి. ఈ చిత్రం కోసం అజయ్‌గారు 3 నెలలు వర్క్‌షాప్ చేయించారు. లుక్ టెస్ట్, స్క్రీన్ టెస్ట్, డైలాగ్స్... ఇవన్నీ ముందుగానే ప్రిపేర్ అయ్యాం.

ఇందులో నేను శ్రీను అనే రోల్ చేశాను. శ్రీనుకి కాస్త అల్లరితనం ఉంటుంది. కానీ తనకేం కావాలో తనకి స్పష్టంగా తెలుసు. తను మంగను (రాషా తడానీ) ప్రేమిస్తాడు. ఆ తర్వాత కథ ఎలా సాగుతుంది? అన్నదే మిగిలిన సినిమా కథాంశం. ఇది రెగ్యులర్ లవ్‌స్టోరీ సినిమా కాదు. ఈ చిత్రంలో బలమైన భావోద్వేగాలు ఉన్నాయి. ట్విస్ట్‌లు కొత్తగా ఉంటాయి. అజయ్‌గారు క్లారిటీ ఉన్న దర్శకుడు. అశ్వినీదత్‌గారితో నాకు మంచి అనుబంధం ఉంది. వైజయంతి మూవీస్‌లాంటి ప్రతిష్ఠాత్మక సంస్థలో లాంచ్ కావడం హ్యాపీగా ఉంది. బాబాయ్ (మహేశ్‌బాబు) తొలి సినిమా కూడా ఈ బ్యానర్‌లోనే రూపొందింది. నాకు ఫ్యామిలీ స పోర్ట్ ఉంది. నా ప్రతి అడుగులో బంగారు తాతయ్య (కృష్ణ సోదరుడు--నిర్మాత ఆదిశేషగిరి రావు) ?ర పోత్సాహం ఉంది. నేను సినిమాల్లోకి రావాలని, మంచి నటుడిగా ఎదగాలని మా తాతయ్య (కృష్ణ)గారు కోరుకున్నారు. మా నాన్నగారు ఉన్నప్పుడు సినిమాల గురించి చర్చించుకునేవాళ్లం. నేను యాక్టర్ కావాలనుకున్న తర్వాత బాబాయ్ సలహాలు, సూచనలు ఇచ్చారు. దర్శకుడు విజన్‌కు తగ్గట్లు యాక్ట్ చేయాలని చె??పారు. అలాగే ‘శ్రీనివాస మంగాపురం’ చూసి, హ్యాపీ ఫీలయ్యారు. ఈ సినిమా ఆయనకు నచ్చింది. యాక్షన్ సీక్వెన్స్‌లు, సాంగ్స్ చాలా నచ్చాయని చె??పారు. స్క్రీన్‌పై డిఫరెంట్‌గా కనిపిస్తున్నావని, క్యారెక్టర్‌లోకి పూర్తిగా వెళ్లి పోయావని చెపారు. నా చిన్నతనంలో నేను సినిమా వాతావరణానికి దూరంగా ఉండి చదువుకునేవాడిని. మొదటిసారి ‘నిజం’ సినిమా షూటింగ్‌కు వెళ్లాను. ఇందులో చైల్డ్ క్యారెక్టర్ చేశాను. ఆ తర్వాత ‘అర్జున్’ షూటింగ్‌కు వెళ్లాను. ఈ చిత్రానికి మా నాన్నగారు నిర్మాత. ‘గుంటూరు కారం’ షూటింగ్‌కు వెళ్లాను. ఒక యాక్టర్‌గా నాకు విభిన్న జానర్స్‌లో సినిమాలు చేయాలని ఉంది. కానీ యాక్షన్ సినిమాలు చేయడం ఎక్కువ ఇష్టం. నేను యాక్టర్‌ని కావాలనుకున్నప్పుడే మార్షల్ ఆర్ట్స్‌లో శిక్షణ తీసుకున్నాను.

The Publisher, Editor seggem kiran kumar 8-6-128/m,TKR collage road , Nandanavanam colony, kharmanghat,Rangareddy, Telangana - 500079.
mail : vaarthasandhya@gmail.com, www.vaarthasandhya.com epaper.vaarthasandhya.com. Cell : 73961 22101 , 99517 51662.